# అభివృద్ధిలో ఆలస్యం జరిగే శిశువులకు ముందుగా చేయదగిన పనుల కరదీపిక - వరుస క్రమం - 3

## మాటలు, భాష, భావమార్పిడి మరియు సాంఘిక అంశాలు


రచయితలు

డాక్టర్ అమర్ జ్యోతి పెర్షా

ఎన్. సి. శ్రీనివాస్

ఆర్. సి. నిత్నవారె



ISO 9001 Registered

జాతీయ మానసిక వికలాంగుల సంస్థ

(వికలాంగజనుల కార్యవిభాగము, సామాజిక న్యాయ మరియు అధికారిత మంత్రాలయము, భారత ప్రభుత్వము)

(ఐ యస్ ఒ 9001 : 2008 సంస్థ)



మనోవికాస్‌నగర్, సికింద్రాబాద్-500 009. ఆంధ్రప్రదేశ్, ఇండియా

దూరవాణి : 040-27751741 ఫ్యాక్స్ : 040-27750198

ఇ-మేల్ : library@nimhindia.org

వెబ్‌సైట్ : www.nimhindia.org, www.nimhindia.gov.in

## అభివృద్ధిలో ఆలస్యం జరిగే శిశువులకు ముందుగా చేయదగిన పనుల కరదీపిక

**వరుస క్రమం 3 - మాటలు, భాష, భావ మార్పిడి మరియు సాంఘిక అంశాలు**

రచయితలు
డాక్టర్ అమర్ జ్యోతి పెర్షా
ఎన్.సి.శ్రీనివాస్
ఆర్.సి.నిత్యవారె

కాపీరైట్ © 2012
జాతీయ మానసిక వికలాంగుల సంస్థ
సికిందారాబాదు - 500 009

పున:ముద్రణ 2013

**IMPORTANT**

© All rights including copyrights reserved with National Institute for the Mentally Handicapped, the publishers. No part of this book shall be reproduced or copied in any form or by any means (graphic, electronic or mechanical) or reproduced on any information storage device, without the written permission of the publishers.

**అభివృద్ధిలో ఆలస్యం జరిగే శిశువులకు ముందుగా చేయదగిన పనుల కరదీపిక**

క్రమం 1. జ్ఞానం, శ్రవణం, దృష్టి

క్రమం 2. కఠినమైన చలనం, సున్నితమైన చలనం

క్రమం 3. మాటలు, భాష, భావమార్పిడి, సాంఘిక అంశాలు

ISBN 81 89001 99 X

# విషయసూచిక

ముందుమాట

ఉపోద్ఘాతము

పరిచయము

అభివృద్ధిలో రంగాలు

| | |
|---|---|
| 1. మాటలు, భాష, భావమార్పిడి రంగాలు | 13 to 64 |
| 2. సాంఘిక రంగాలు | 65 to 128 |
| అనుబంధం | 129 to 134 |
| పరిశీలన గ్రంథాలు | 135 to 144 |

टी.सी. शिवकुमार
निदेशक
T.C. SIVAKUMAR
Director

राष्ट्रीय मानसिक विकलांग संस्थान
(सामाजिक न्याय और अधिकारिता मंत्रालय, भारत सरकार)
NATIONAL INSTITUTE FOR THE MENTALLY HANDICAPPED
(Ministry of Social Justice and Empowerment, Government of India)
(An ISO 9001 : 2008 Institution)

# ముందుమాట

వైకల్య పునరావాస రంగంలో పనిచేసే నిపుణుల కార్యాచరణలో మొట్టమొదటి అంశం వైకల్యాన్ని ఆపటమే అవుతుంది. కొన్ని సందర్భాల్లో ఈ విషయం వారి దృష్టినుండి దూరమవుతాయి. అలాంటి సందర్భాల్లో ముందుగా చేయదగిన పనులు మొట్టమొదటి ముఖ్యమైన మెట్లు అవుతాయి. అపుడే వైకల్యానికి గురికాగల పిల్లలు, గురిఐనవారి తీవ్రతను తగ్గించటానికి వీలవుతుంది. స్థాపించినప్పటి నుండి, జాతీయ మానసిక వికలాంగుల సంస్థ 0–3 సంవత్సరాల వయసున్న పిల్లల (ఎవరికైతే ముందుగా చేయదగిన పనులు అవసరమవుతాయో) పై దృష్టిసారిస్తూనే ఉంది. సేవలందించిన తర్వాత పొందిన అనుభవాలు అనుసరించి రెండు విద్యాకార్యక్రమాలు రూపొందించాము P.G.Diploma in Early Intervention and M.Sc. in Disability Studies (Early Intervention). ఈ కార్యక్రమాల్లో శిక్షణ పొందినవారు సరైన సేవలందిస్తూ, క్షేత్రస్థాయిలో మానవ వనరుల్ని ఏర్పరచగలుగుతారు.

పై పనులుకాక, జాతీయ మానసిక వికలాంగుల సంస్థ కొన్ని జిల్లాల్లో ముందుగా చేయదగిన పనుల కేంద్రాలను స్థాపించింది. వాటి ద్వారా క్షేత్రస్థాయిలో ఎంతవరకు సేవలు అవసరమో లెక్కించటానికి వీలుకలుగుతుంది. ఇదేకాక స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాల్ని సేవలందించేవారికోసం ఏర్పాటు చేస్తున్నాము. ఈ కార్యక్రమాలన్నిటిని సజావుగా నడపటానికి జా.మా.వి.సం శిక్షణ సామగ్రిని తయారుచేసి శిక్షణార్థుల నైపుణ్యాలు పెంచటానికి ప్రయత్నించింది. కానీ విశాలంగా వ్యాపించి ఉన్న జనాభా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారి పరిస్థితి ఒక గొప్ప సవాలుగా నిలిచి ఉంది. ఇందుకోసం సరైన పాఠ్య ప్రణాళిక, దాంట్లో వేర్వేరు విషయాల సంయమనం కల్పించటం ద్వారా ఆరోగ్య, స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి మరియు వైకల్యపునరావాస రంగాల్లోని నిపుణులు, వైద్యులు మొ॥ వారి నైపుణ్యాలు పెంచటానికి ప్రయత్నించటం జరిగింది. జా.మా.వి. సం॥లోని ఈ విభాగం సభ్యులు ఈ ప్రయత్నంలో కావలసిన శిక్షణ కరదీపికలు తయారుచేసి ఇంతవరకు చేరని వారిని చేరటానికి నడుంకట్టారు. వారి ప్రయత్నంగానే ఇపుడు మూడు వేర్వేరు శిక్షణ కరదీపికలు తయారు చెయ్యటం జరిగింది. అభివృద్ధిలో ఆలస్యం జరిగే శిశువులకు ముందుగా చేయదగిన పనుల కరదీపిక.

క్రమం 1. జ్ఞానం, శ్రవణం, దృష్టి
క్రమం 2. కఠినమైన చలనం, సున్నితమైన చలనం
క్రమం 3. మాటలు, భాష, భావమార్పిడి, సాంఘిక అంశాలు

ఈ కరదీపిక ఈ క్షేత్రంలో ఉండే నిపుణులకు పరిశీలన గ్రంథంగా ఉపయోగపడుతుంది. దీనితో సరైన శిక్షణ కార్యక్రమాల ద్వారా ఇప్పుడు ఉన్న వారికంటే ఎక్కువ మంది సేవలందించి మానవవనరుల్ని పెంచవచ్చు.

డాక్టర్ అమర్‌జ్యోతి పెర్షా నేతృత్వంలోని బృందం ఈ 'సేవా కరదీపిక'ను రూపొందించటంలో తీసుకున్న శ్రమను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ కరదీపిక ఈ రంగంలో ఒక విశిష్టమైన గ్రంథం అవుతుంది.

జా.మా.వి.సం ఈ విషయంపై ఇప్పటికే ప్రచురించిన గ్రంథాలు, పోస్టరులు, బ్రోషరులు, కరపత్రాలతో ఈ మూడు వరుస ప్రచురణలు కలిసి ఒక సమగ్ర పేకేజిగా తయారవుతుందని విశ్వసిస్తున్నాను.

ఈ భాగంతో జా.మా.వి.సం. ముందుగా చేయదగిన పనుల సేవల్ని దేశంలోని అన్ని మూలలకు తీసుకువెళ్తుందని గట్టిగా నమ్ముతున్నాను.

తేది : 1 మార్చ్ 2011
స్థలం : సికిందరాబాద్.

(టి.సి. శివకుమార్)

मनोविकास नगर, सिकंदराबाद - 500 009 तार : मनोविकास दूरभाष : (का) 27759267 (नि) 27992617 फेक्स : 040-27758817
Manovikasnagar, Secunderabad - 500 009. Grams : MANOVIKAS Phones : 27759267 Fax : 040-27758817
E-mail : director@nimhindia.org, nimh.director@gmail.com Website : www.nimhindia.org

# ఉపోద్ఘాతము

వివిధ అభివృద్ధి రంగాల్లో పనిచేసే నిపుణులు మొ॥ వారిని దృష్టిలో ఉంచుకుని ఈ కరదీపిక తయారుచేయడమైనది. ముందుగా చేయదగిన కార్య సేవలందించే నిపుణులకు అర్థమయ్యే విధంగా ప్రాథమిక విషయాలు, సాంకేతిక పూర్వరంగం రెంటిని కలిపి రచించడం జరిగింది. పాఠకులు గమనించాల్సిందేమంటే ప్రతి భాగం సమగ్రంగా ఉండి సేవలందించే సామర్థ్యం కల్గిస్తాయి, కానీ ఈ రంగాల్లో నిష్ణాతుల్ని చేయలేవు. కాబట్టి నిపుణుడ్ని కలిసి సలహా పొందటం అనివార్యం.

ఈ కరదీపిక శిశువులు, చిన్నపిల్లలు ఎవరైతే అభివృద్ధిలో ఆలస్యమయ్యేవారో లేక ఇప్పటికే ఆ లక్షణాలు కలిగిఉన్నారో లేక లోపాలు కలిగి ఉన్నారో వారికోసరం. ఈ పుస్తకాలు నిపుణులు, డాక్టర్ల కోసం రాసినందువల్ల, విషయము, వాడిన సాంకేతిక పదాలు వీలైనంత సులభంగా అర్థమయ్యేటట్లు రాయబడినది. వీలైనన్ని చిత్రపటాలు ఉపయోగించటం జరిగింది. శిశువుల సమస్యలు, లోపాలు ఒక ఎర్రని జెండాతో సూచించబడినాయి. వేర్వేరు లోపాలు వేర్వేరు గుర్తులతో సూచించబడినాయి.

ఈ పుస్తకంలో రెండు అభివృద్ధి రంగాల గురించి వ్రాయడమైంది – మాటలు, భాష, భావమార్పిడి మరియు సాంఘిక అభివృద్ధి.

ప్రతి అంశంలో రెండు భాగాలుంటాయి. మొదటి భాగంలో చిన్న ఉపోద్ఘాతం, అభివృద్ధి దశలు, మైలురాళ్ళు, ఆ దశల ప్రాముఖ్యత, లోపాల లక్షణాలు, ఆలస్యాలు, అసాధారణ పరిస్థితులు, శిశువుల అభివృద్ధిపై వాటి ప్రభావాలు ఉంటాయి. రెండో భాగంలో శిశువు నేర్చుకోవాల్సిన నైపుణ్యాలు, అందుకు చేయదగిన కార్యాలు ఇవ్వటమైనది. ఆ పద్ధతులను చిత్రపటాలతో అర్థమయ్యేలా వివరించాము. ప్రత్యేక శిశువులకోసం చెయ్యాల్సిన మార్పుల్ని కూడా సూచించాము.

**మాటలు, భాష, భావమార్పిడి :** ఈ అంశంలో ఈ విషయాల యొక్క ప్రాముఖ్యాన్ని ప్రముఖంగా చెప్పి, మాటలను నిర్వచించి, మాటలు భాషాభివృద్ధికి ఏవేవి కావాలో విశదపరచటం జరిగింది. మానవ భాషణ అవయవాలు ఎలా పనిచేస్తాయో పటాలతో చూపడమైనది. భాషను నిర్వచించి, భాషాబాగాల్ని వివరించి భాషాభివృద్ధికి సంబంధించిన వివరాలు ఇవ్వటం జరిగింది. దీని తర్వాత సంభాషణ నిర్వచనం, విధులు, అభివృద్ధి గురించి ఇచ్చాము. తర్వాత మాటలు నేర్చుకోవటం, భాష ఉపయోగించటం, వాటి క్రమం, భాషా నైపుణ్యాలు, మాటల గుర్తులు, భాషా సమస్యలు పొందుపరిచాము.

పుస్తకంలో ఈ భాగంలో 25 అంశాలున్నాయి. సాధారణంగా ఒకో అంశంలో జరిగే అభివృద్ధి, దాని ప్రాముఖ్యత, చేయదగిన పనులు, మార్పులు మొ॥ వాటి గురించి క్లుప్తంగా వ్రాయటం జరిగింది.

**సాంఘిక అంశాలు :** నవజాత శిశువు, ఇతర శిశువుల స్పందనలు తాము సహజంగా సంఘంలో పాల్గొనే వ్యక్తులు లాగానే ఉంటాయి. సాంఘికీకరణ, సాంఘిక సామర్థ్యాలు సామాజిక వృద్ధిలో మైలురాళ్ళు మొ॥ నిర్వచనాలు శిశువుల సాధన వయోక్రమంలో పట్టికలో ఇచ్చాము.

తర్వాత సాంఘిక అభివృద్ధి క్రమం వివరించటం జరిగింది. సాన్నిహితత్వం సాంఘిక అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. సాన్నిహితత్వ అభివృద్ధి దశలు రకరకాల సాన్నిహితత్వం, భద్రంగా సాన్నిహిత్యాన్ని పొందిన శిశువు లక్షణాలు వివరించాము.

అలాగే సాంఘికంగా సామర్థ్యంగల వ్యక్తిగా అభివృద్ధి చెందటానికి శిశువుకి ఉండాల్సిన సామర్థ్యాలు, అందుకు చేయాల్సిన కృత్యాలు పట్టిక రూపంలో ఇవ్వటం జరిగింది.

ఈ భాగంలో 38 అంశాలు ఉన్నాయి. ప్రతి అంశంలో సాన్నిహితత్వం, సాంఘిక క్రీడ, వ్యక్తిగత గుర్తింపు, సహకారం, స్వాతంత్ర్యం, స్వంతస్థాయి మొ॥, ప్రతి అంశంలో సాధారణ అభివృద్ధి, దాని ప్రాముఖ్యత, చేపట్టదగిన పనులు, అంగవైకల్యం గల పిల్లలకు చేయాల్సిన మార్పులు ఇచ్చాము. ప్రతి అంశాన్ని తగిన పటాలతో వివరించటం జరిగింది.

ఈ కరదీపికలో 12 అంశాలతో సాధారణ అభివృద్ధి, దాని ప్రాముఖ్యత వివరించాము. అభివృద్ధిని పెంచటానికి, ప్రస్తుతం ఉన్న సమస్యల్ని అధిగమించటానికి చేయదగిన పనులను సూచించాము.

ఈ మూడు పుస్తకాలను అనువాదం చేసిన శ్రీ కే.వేణుగోపాల్ రావు గారికి (A.P.E.S. (Retd.), S.C.E.R.T., Hyderabad) కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

– డాక్టర్ అమర్ జ్యోతి పెర్షా
– ఎన్.సి.శ్రీనివాస్
– ఆర్.సి.నిత్నవారె

# పరిచయము

ముందుగా చేయదగిన పనులంటే అంగవైకల్య క్షేత్రంలో అభివృద్ధిలో ఆలస్యం జరగగల శిశువులు లేక ఇప్పటికే అభివృద్ధి ఆలస్యమయిన శిశువులకు మార్గదర్శనం, సహాయం, వాటి అమలు. మనదేశంలో ఇప్పటికే ఈ సేవలు సేవాతత్పరత గల వ్యక్తులచే అందించబడుతుంది. కానీ విస్తృతమైన, నాణ్యతగల సేవలు చాలా తక్కువగా అందుబాటులో వున్నాయి. శిక్షణ పొందిన వారు చాలా తక్కువగా ఉన్నారు. వారుకూడా వారి క్షేత్రాల్లో మాత్రమే నైపుణ్యం కలిగి ఉన్నారు.

మానసిక వైకల్యం, జ్ఞానరంగ తరుగుదల క్షేత్రంలో ముందుగా చేపట్టదగిన పనులు చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఎందుకంటే జ్ఞానరంగ అభివృద్ధి, ప్రజ్ఞ సాధించటానికి చలనం, మాటలు, భాష, సంభాషణ, దృష్టి, శ్రవణ జ్ఞానాలు, సాంఘికీకరణ మొదలుగునవి కారకాలుగా ఉంటాయి. కుటుంబం, ఇంటి వాతావరణం, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు, సంస్కృతి, నమ్మకాలు మొ॥ కూడా పిల్లల అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఈ కార్యక్రమంలో డాక్టర్లు., ఫిజియోనిపుణులు, వృత్తి నిపుణులు, భాషణ నిపుణులు, శ్రవణ నిపుణులు, శిశు అభివృద్ధి నిపుణులు, మనోవిజ్ఞాన నిపుణులు, సంఘసేవకులు, నర్సులు, ఇతరుల నుండి వృత్తిసంబంధిత మరియు సాంకేతిక విషయాలు అవసరమవుతాయి.

**నిర్దేశించిన జనాభా :** అభివృద్ధిలో వెనకపడబోవు శిశువులు, అభివృద్ధిలో ఇప్పటికే వెనకపడిపోయి వైకల్యం చెందిన చిన్న పిల్లలు మనం నిర్దేశించిన జనాభా. ఈ జనాభా చాలా వైవిధ్యమైన జట్టు. వారిలో రకరకాల రోగలక్షణాలు, రోగ నిర్ధారణలు, లోపాలు, సామర్థ్యస్థాయిలు, పరిస్థితులు, చిక్కులు మొ॥ కలిగివుంటారు. దానికి అనుగుణంగా వారికి ఇవ్వాల్సిన కృత్యాలు వేర్వేరుగా ఉంటాయి. అవి సంపూర్ణంగా, సమగ్రంగా ఉండాలంటే నిపుణులు పాలుపంచుకోవాల్సి ఉంటుంది.

ఈ రంగంలో నిపుణులతో విశిష్ట సేవలు అత్యున్నత సంస్థల్లోనూ, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే లభిస్తుంది. సుమారు 70% భారతీయులు పల్లెల్లో ఉంటారు. అలాటప్పుడు సేవలు అవసరమున్న జనాభాకు ఈ సేవలు అందుబాటులో లేకపోవచ్చు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ముందుగా చేయాల్సిన పనుల పథకంవేసి అమలు చెయ్యటం ఒక పెద్ద సవాలు.

**పాఠ్య ప్రణాళిక :** మనం నిర్దేశించిన విషయాన్ని బట్టి, శిశువు, కుటుంబం, ఇల్లు మొ॥ వేర్వేరు పాఠ్యప్రణాళికలు ఉన్నాయి. అందులో శిశువు కేంద్రబిందువుగా ఉంటుంది. శిశువుకే మనం చేయదగ్గ పనులు చేపడతాము. మనం ఏంచేసినా శిశువు అభివృద్ధిని పెంచటం, కొత్త నైపుణ్యాలు సాధించటం, స్వతంత్రంగా పనులు చెయ్యటం, తర్వాత రాబోయె వైకల్యాన్ని నిరోధించటం మొ॥ కొరకే.

ప్రతిఒక్క పాఠ్య ప్రణాళికలో శిశువు ఏమి నేర్చుకోవాలి? దానికి సరైన పద్ధతి ఏది? అనే విషయాలు ఉంటాయి. పాఠ్య ప్రణాళికను రూపొందించే సమయంలో గుర్తుంచుకోవాల్సిన విషయాలు, ప్రతి శిశువు ప్రత్యేక లక్షణాలు కల్గి ఉంటుంది. అభివృద్ధి, తదితర సంబంధిత సమస్యల్ని కల్గి ఉంటుందనే విషయాలు. అందుకే ఈ కార్యక్రమం ప్రణాళిక వ్యక్తిగతంగా తయారుచేసి అవసరమైన చోట శిశువు అవసరాలకనుగుణంగా మార్పుల్ని సూచించటం జరిగింది.

ఈ పాఠ్య ప్రణాళిక ఉపయోగించే వారిని బట్టి మారుతుంది. వేర్వేరు విభాగాల్లో నిపుణులు, నిపుణులు కానివారు, ఉచ్ఛస్థాయి, మధ్యమ, క్షేత్రస్థాయి ఉద్యోగులు లేక శిశువుల పోషకులు. అలాగే ఈ కార్యక్రమం ఎక్కడ అమలుచేస్తామో ఇల్లు, కేంద్రం, గ్రామీణ, పట్టణ ప్రాంతాలు మొ॥ దాన్ని బట్టి కూడా మారుతుంది. అందుకే పాఠ్య ప్రణాళిక శాసనం లాగా కాకుండా కొంత సడలింపుకి అవకాశం ఉండాలి.

ఈ కార్యక్రమంలో పనిచేసే వ్యక్తులు సాధారణ శిశువు అభివృద్ధి, దానికి విరుద్ధంగా ఉండే సందర్భాల గురించి తెలుసుకోవాలి. అందువల్ల పాఠ్య ప్రణాళిక శిశువుల చలన, జ్ఞాన, భాష, సంభాషణ, జ్ఞానాభివృద్ధి, సాంఘికీకరణం, క్రీడలు గురించిన విషయాలు పొందుపరచబడ్డాయి. ఈ విషయాలన్నిటిని సౌలభ్యం కోసం వేర్వేరుగా వివరించినా, ఆ విషయాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయని తెలుసుకొని పాటించాల్సి ఉంటుంది.

క్షేత్రస్థాయిలో పనిచేసే సేవకులు, సంచార ఉపాధ్యాయులకు ఉపయోగపడే పాఠ్య ప్రణాళికలు చాలా ఉన్నాయి. అవి సూచన గ్రంథాలు. వాటిని అధ్యయనం చేసి, ముందుగా చెయ్యాల్సిన కార్యక్రమాలు చేపట్టటానికి ఉపయోగపడ్తాయి. ఆ గ్రంథాలు అభివృద్ధిలో ఆలస్యం కాగల శిశువులు, ఇప్పటికే అభివృద్ధి కొద్దిగా ఆలస్యమైపోయిన శిశువులకు పనికి వస్తాయి. ఆ గ్రంథాల్లో మార్పుచేసుకునే అవకాశం లేదు. వైద్యపరమైన ప్రాథమిక విషయాలు వాటిలో పొందుపరచలేదు. క్షేత్రస్థాయి సేవకులు ఈ గ్రంథాలలోని విషయాలు పోషకులకు శిక్షణ ఇచ్చి తెలుపుతున్నారు.

**బహుళ శాస్త్రాల ద్వారా చేరుకొనుట :** అందించే సేవల నాణ్యత పెంచటానికి నిపుణుల సేవలు అవసరం. వేర్వేరు రంగాల్లోని నిష్ణాతుల సేవలు, జ్ఞానం ఉపయోగించటం ఈ పద్దతి విశేషం. కానీ ఈ పద్దతి అందరికి అందుబాటులో ఉండకపోవచ్చు, సేవల్ని ఒక కప్పుకింద అందివ్వలేకపోవచ్చు, ఎక్కువ ఖర్చుకావచ్చు. అందుకే బహుళశాస్త్రాల ద్వారా కాకుండా మరోపద్ధతిని అవలంబిస్తున్నాము. ఇందులో ఒక రంగానికి చెందిన నిపుణుడు వేరే రంగాల నిపుణులు అందించే సేవల్ని తానే అందించే విధంగా అతనికి శిక్షణ ఇవ్వబడుతుంది. అందువల్ల తల్లిదండ్రులకు తక్కువ ఖర్చుతో తమ శిశువుకి కావలసిన సేవలు లభిస్తాయి. అలాగే అన్ని రంగాల నిపుణుల మార్గదర్శనం, సహాయం ఒకే రంగానికి చెందిన నిపుణిడి ద్వారా లభిస్తుంది. ఇలా చెయ్యటం వల్ల పిల్లల సమయం వృథాకాదు, అందరు నిపుణులరాకకు ఎదురు చూడాల్సిన అవసరముండదు. అందువల్ల ఈ పద్ధతిలో సేవలు కావలసిన వారికి అందుబాటులో ఉండి. ఆమోదయోగ్యంగా మరియు తక్కువ ఖర్చుతో లభిస్తాయి.

**సేవలు అదించే వ్యక్తులు:** ఈ సేవలు వైద్యశాలలు, పిల్లల ఆసుపత్రులు, శిశు మార్గదర్శన కేంద్రాలు, పునరావాస సంస్థలు, కేంద్రాలలో లభిస్తాయి.

శిశువులు, ముఖ్యంగా గ్రామాల్లోని వారికి, ఈ సేవలు అందివ్వాలంటే ఇప్పటికే పనిచేస్తున్న సంస్థలు, వ్యవస్థలు, అంటే ఆరోగ్యసేవలు, మాతా శిశు సంక్షేమ సేవలు మరియు వికలాంగుల పునరావాస సేవలు మొ॥ వాడుకుంటే చాలా సౌకర్యవంతంగా తక్కువ ఖర్చుతో పొందవచ్చు. తల్లిదండ్రులు సాధారణంగా తమ శిశువుల సమస్యలకు వైద్యుల్ని సంప్రదిస్తారు. వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా వైద్యశాలలు అందుబాటులో ఉంటాయి.

అందుకే ఆ వైద్యులనే ముందుగా చేయదగిన సేవలందించే వారుగా పనిచేయటానికి కావలసిన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించటం జరిగింది. ఇతర రంగాల్లోని నిపుణులకు కూడా ఈ శిక్షణ ఇవ్వాల్సివుంది. వారెవరంటే ఫిజియోథెరపిస్ట్‌లు, వృత్తిసంబంధ థెరపిస్ట్‌లు, భాషా థెరపిస్ట్‌లు, శ్రవణ నిపుణులు, పునరావాస నిపుణులు, శిశు అభివృద్ధి నిపుణులు, శిక్షణ పొందిన నర్సులు కూడా ఈ సేవలందించటానికి అర్హులు. వీరిలో కొందరు జిల్లా వైద్యశాలల్లో ఉంటారు. అలాంటి వారికి శిక్షణ ఇచ్చి వారి వృత్తి జ్ఞానాన్ని ఉపయోగించి శిశువులకు ముందుగా చేయదగిన కార్యక్రమం అమలు చెయ్యవచ్చు.

**శిక్షణ :** పైన చెప్పిన నిపుణుల్ని ఈ కార్యక్రమంలో వాడుకోవాలంటే స్వల్పకాల శిక్షణ ద్వారా వారికి పునశ్చరణ, తగిన పాఠ్య ప్రణాళిక ఇచ్చి సేవలందించే నైపుణ్యాల్ని పెంచవచ్చు. అందుకే వారిని దృష్టిలో పెట్టుకుని వారి శిక్షణ అవసరాలను తీర్చే విధంగా ఈ పాఠ్య ప్రణాళిక రూపొందించటం జరిగింది. అయినా వీరిలో ప్రతి ఒక్కరు అవసరమైనపుడు ఇతర రంగాల నిపుణుల్ని సంప్రదించాల్సి ఉంటుంది. ఈ కరదీపిక ఈ సేవలందించే వారికి ఒక పరిశీలన గ్రంథమంగా పనికి వచ్చి వారు శిశువుకు చేయదగిన పనుల రూపకల్పనలో నైపుణ్యం పొందటానికి సహాయపడగలదు.

-- 0 --

# మాటలు, భాష, భావమార్పిడి

# మాటలు, భాష, భావమార్పిడి

మానవులు మాటల ద్వారా ఒకరితో ఒకరు సంభాషిస్తారు. మానవులకు భాష ప్రాథమికమైన నైపుణ్యం. మన ఆలోచనల్ని ఒకరితో ఒకరు పంచుకోటానికి భాషే తరుచుగా వాడే ముఖ్యమైన పద్దతి. మన శరీరంలోని అవయవాల వ్యవస్థలు పాల్గొనటం వల్ల ఏర్పడే సంక్లిష్ట ప్రక్రియ మాట్లాడటం. ఈ వ్యవస్థల్లో సమన్వయం లోపిస్తే మాటలు సరిగ్గారాకపోవచ్చు.

**నిర్వచనం :** భాష యొక్క వినబడే రూపం మాటలు. మాటలు మాట్లాడటం ఒక సంక్లిష్ట చలనక్రియ. అందులో శబ్దాల్ని ఉత్పత్తి చేసే అవయవాల కదలికలు ఉంటాయి.

## సాధారణంగా మాటలు, భాష అభివృద్ధికి కావలసిన ప్రాథమిక పరిస్థితులు.

సంభాషించటానికి, భావ మార్పిడి, భాషను నేర్చుకుని ఉపయోగించటానికి వ్యక్తిలో క్రింది ప్రాథమిక పరిస్థితులు ఉండాలి.

- **సాధారణ నాడీ-చలన పరిపక్వత :** కేంద్ర నాడీమండల వ్యవస్థ పరిపక్వత చెందితేనే శిశువులు సునిశిత చలన నైపుణ్యాలు, భాషా నైపుణ్యాలు సాధించటం జరుగుతుంది.
- **ఇంద్రియ సామర్థ్యాలు :** భాషణం, లేఖన నైపుణ్యాలు పొందటానికి శ్రవణం, దృష్టి ముఖ్యం. వినటం ద్వారా మాటలు వస్తాయి. కాబట్టి చెవుడు ఉన్న శిశువులకు మాటలు, భాషల అభివృద్ధి ఆలస్యమవుతుంది.
- **చలన సామర్థ్యాలు :** భావ మార్పిడి కొరకు ఉపయోగించే చేతి సైగల నుంచి మాటల వరకు ఉన్న పద్ధతుల కొరకు చలన సామర్థ్యాలు అవసరం. మాట్లాడటం చాలా సంక్లిష్టమైన చలనాల్లో ఒకటి. ఆ చలనంలో శబ్దాన్ని వ్యక్తపరిచే అవయవాల కదలికలు ఉంటాయి.
- **మాటల్ని ఉత్పత్తిచేసే అవయవ వ్యవస్థ :** మాటలు మాట్లాడటానికి మాటల్ని ఉత్పత్తి చేసే అవయవాలు, వాటి పనితీరు చాలాముఖ్యం. ఆ అవయవాలైన పెదాలు, నాలుక, గొంతు మొ॥ వాటికి ఏదైనా లోపం కలిగితే తినటం, త్రాగటంలో సమస్యలు, మాట్లాడలేకపోవటం, చొంగ కార్చటం లాంటి సమస్యలు ఏర్పడతాయి.
- **సాధారణ జ్ఞాన అభివృద్ధి :** భాష నేర్చుకోటానికి, గుర్తులు ఉపయోగించటానికి శిశువుకి సాధారణ జ్ఞానం కావాలి. గుర్తుల్ని సరిగా ఉపయోగించాలంటే విషయాల్ని, అంశాల్ని గుర్తించి, ఆకళింపు చేసుకుని జ్ఞానం స్మృతిలో భద్రపరచగలగాలి. భాషాభివృద్ధికి జ్ఞానరంగ అభివృద్ధికి సమీప సంబంధం ఉంది. రెండవ దాన్ని బట్టి మొదటిది జరుగుతుంది.
- **చైతన్యపరిచే పరిసరాలు :** పరిసరాల ప్రభావంతో భాష నేర్చుకోవటం జరుగుతుంది. భాష, సంభాషణలకు ప్రజలు, పర్యావరణం వనరులుగా ఉంటాయి. భాష నేర్చుకోటానికి మూడు పర్యావరణ అంశాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి.


అ. శిశువు, పోషకుల మధ్య చక్కని భావోద్వేగ సంబంధాలు ఉండి శిశువు మాట్లాడటానికి ప్రయత్నించినపుడు ప్రోత్సహించటం.


ఆ. భాష నమూనాను శిశువుకి సరళంగా అందించే తల్లి లేక తండ్రి లేదా ఇద్దరు ఉండటం.

ఇ. శిశువు సంభాషించటానికి అవకాశాలు కల్పిస్తూ, శిశువు ఏదైనా చెప్పటానికి సహాయం అందించటం.

- **భావ మార్పిడి పద్ధతులు :** శిశువు తన కోరికలు, అవసరాలు, భావాలు ఇతరులకు చెప్పేందుకు కొన్ని పద్ధతులు వాడాల్సి ఉంటుంది. అవి మాటలు, సంజ్ఞలు మొదలైనవి.

### మాట్లాడటానికి ఉపయోగపడే అవయవాలు




### మాట్లాడటానికి ఉపయోగపడే అవయవాలు వాటి నిర్మాణం, విధులు

| అవయవం | రూపం | విధులు |
|---|---|---|
| పెదవులు | సారూప్యత కలిగి ఉంటాయి | ముందుకి, వెనుకకి వెళ్లటం |
| నాలుక | సారూప్యత కలిగి ఉంటుంది | ముందుకి, వెనక్కి, ప్రక్కకి, పైకి కదలటం |
| పళ్లు | సారూప్య అమరిక | కొన్ని రకాలైన శబ్ధాలు ఉత్పత్తి చెయ్యటానికి |
| అంగిలి గట్టి భాగం | చంద్రవంక ఆకారం | కొన్ని ప్రత్యేక శబ్ధాలు చెయ్యటానికి |
| అంగిలి మెత్తని భాగం | చంద్రవంక ఆకారం | నాశిక శబ్ధాల్ని చెయ్యటానికి |
| దౌడ | సారూప్య అమరిక | నోరు తెరవటానికి మూయటానికి |

## భాష

**నిర్వచనం :** భాష అనేది స్వేచ్ఛగా నిర్ధారించిన గుర్తుల సమూహం. అది సంభాషణకు ఉద్దేశించబడినది. సమాచార ప్రసారానికి భాష ఒక ముఖ్యవాహనం.

## భాషలోని ముఖ్య భాగాలు

**రూపం :** భాష నిర్మాణం, పదాలు, వాక్యాలు వ్యాకరణయుక్తంగా ఎలా నిర్మించాలో తెలుపుతుంది.

**విషయం :** భాషలో అర్థం గురించిన భాగం ఇది. మాట్లాడేటప్పుడు ఏమి చెప్పాలో దీనికి సంబంధించిందే.

**ఉపయోగం :** భాష ఉపయోగాల గురించినది. ఎప్పుడు, ఎక్కడ, ఎవరితో ఎందుకోసం భాష ఉపయోగించాలో తెలుపుతుంది.

### సాధారణ మాటలు, భాషాభివృద్ధి

భాషను పొందటం దాదాపు పుట్టినప్పటి నుండి ప్రారంభమై ఏడ్వటం, రకరకాల శబ్దాలు చెయ్యటం, మొదలైన వాటినుండి సంపూర్ణమైన భాషను నేర్చుకోవటం జరుగుతుంది.

**భాషాభివృద్ధి :** భాషలో వివిధ బాగాలుంటాయి. శబ్ద అధ్యయనం, అక్షర అధ్యయనం, వ్యాకరణం, అర్థం, వాక్చాతుర్యం.

**శబ్ద అధ్యయనం :** భాషను ఉపయోగించే సమయంలో శబ్దాలను ఎలా ఉపయోగించాలో తెలుపుతుంది.

**అక్షర అధ్యయనం :** శబ్దాల్ని కలిపి ఎలా అర్థవంతమైన పదాల్ని చెయ్యాలో తెలుపుతుంది.

**వ్యాకరణం :** పదాల వరుసక్రమం, పదాల మార్పులు, పదాల మధ్య సంబంధాలు. మాట్లాడటానికి అర్థం చేసుకోటానికి ఉపయోగించే సూత్రాలు, నిబంధనలు గురించి చెప్తుంది.

**అర్థం :** భాష యొక్క అర్థాన్ని, భాషకు, జ్ఞానానికి గల సంబంధాన్ని తెలిపే అధ్యయనం.

**వాక్చాతుర్యం :** భాష ఉపయోగాన్ని అధ్యయనం చేసేది. ఎవరు, ఏమిటి, ఎవరికి, ఎటువంటి పరిస్థితుల్లో మాట్లాడాలో చెప్పే సూత్రాల్ని తెలుపుతుంది.

**భాషాగ్రహణం :** వినడం ద్వారా, చూడటం ద్వారా, స్పర్శ ద్వారా భాషని అర్థం చేసుకోవటం గురించినది.

**భాషా వ్యక్తీకరణం :** భాషణం ద్వారా, రాయటం ద్వారా, సైగల ద్వారా భావ వ్యక్తీకరణం గురించినది.

**మానవ మెదడులో భాషకు సంబంధించిన స్థానాలు :** మెదడు ఎడమవైపునున్న సగభాగంలో భాషకు సంబంధించిన మూడు స్థానాలు ఉన్నాయి.

- **బ్రోకా స్థానం :** ఇది మెదడు ఎడమ ముందు భాగంలో ఉంటుంది. ఈ భాగం పాడైతే శిశువు మాటల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం ఉంటుంది.
- **వెర్నికే స్థానం :** ఇది ఎడమ మెదడు భాగం టెంపరల్ లోబ్ వద్ద ఉంటుంది. ఈ భాగం పాడైతే శిశువు అర్థంలేని పదాలు మాట్లాడటంకాక, వేరేవాళ్లు చెప్పేది సరిగా అర్థం చేసుకోదు.
- **ఆర్క్యుయేట్ ఫాసికులస్ :** ఇవి దూది పోగులు లాగా ఉండి పై రెండు స్థానాల్ని కలుపుతాయి. వీటికి దెబ్బతగిలితే శిశువు కండక్షన్ అఫేసియా అనే లోపానికి గురౌతుంది.

## భావమార్పిడి

**నిర్వచనం :** సమాచారాన్ని, భావాల్ని ఇచ్చి పుచ్చుకోవటానికి ఉపయోగించే ప్రక్రియే భావమార్పిడి. ఈ క్రియాత్మక ప్రక్రియలో సందేశాల కూర్పు, ప్రసారణ, విశ్లేషణ జరుగుతుంది.

**భావమార్పిడి ప్రక్రియ అభివృద్ధి :** పుట్టినపుడే శిశువుకి భావమార్పిడి చెయ్యటం తెలిసి వుంటుంది. పుట్టిన కొంతసేపటికే మానవ మాటలకు స్పందిస్తూ శరీరాన్ని కదుపుతుంది. ఆ ప్రవర్తనకి అనుగుణంగా తల్లి/తండ్రి స్పందిస్తారు. శిశువులు తమ భావాల్ని, అభిప్రాయాల్ని మనకు తెలుపటాన్ని నేర్చుకుంటారు. అలాగే చూపులు కూడా రకరకాలుగా చూస్తే స్పందించటం నేర్చుకుంటారు. తలను ఊపటం ద్వారా ఎన్నో సంకేతాల్ని ఇవ్వటం నేర్చుకుంటారు. ముఖం, తల ఈ రెండింటి ద్వారా స్పందిస్తారు. ఈ సామర్థ్యాలు మొట్టమొదటి భావమార్పిడికి ఆధారమవుతాయి.

## భావ ప్రసారం - భాష విధులు

| వరుస క్రమం | విధులు | అర్థం | ఉదాహరణ |
|---|---|---|---|
| 1. | అవసర సంబంధమైనవి | అవసరాల్ని తీర్చుకొనటం | నాకు నీళ్లు కావాలి |
| 2. | క్రమబద్ధీకరణమైనవి | ఇతరుల ప్రవర్తన నియంత్రణ, విమర్శ, అడగటం | అబద్ధాలు చెప్పవద్దు |
| 3. | పరస్పర సంబంధమైనవి | శుభాకాంక్షలు చెప్పటం మొ॥ | నమస్కారం, కృతజ్ఞతలు |
| 4. | వ్యక్తిగతమైనవి | తనను తాను తెలుసుకోవటం తన ప్రవర్తన మార్చుకోవటం | నేనా పని చెయ్యకూడదు. |
| 5. | స్వప్రయత్న సంబంధమైనవి | సమాచారం అడిగి తెలుసుకోవటం భావనల్ని అర్థం చేసుకోవటం | మన ప్రధాన మంత్రి ఎవరు? |
| 6. | ఊహాత్మకమైనవి | ఊహించటం, విమర్శించటం, భాషగురించి ఆలోచించటం | నువ్వు పువ్వులాగ నవ్వుతావు |

ప్రసారం / సంభాషణలో రకాలు :

| | | |
|---|---|---|
| **నోటి ద్వారా** | **వ్యాకరణాత్మకమైన** | **వ్యాకరణము లేని** |
| | మాటలు | ఏడుపు<br>మూలుగు మొ॥ |
| **నోటి ప్రమేయం లేకుండా** | రాయటం<br>సైగల భాష | అవయవాల కదలిక,<br>బొమ్మలు |

- **నోటి ద్వారా :** దీంట్లో శబ్ధాల్ని ఉత్పత్తి చేసే అవయవాలు పనిచెయ్యాల్సి ఉంటుంది. ఉదా॥ మాటలు, ఏడుపు మొ॥
- **నోటి ప్రమేయం లేకుండా :** దీంట్లో శబ్ధాల్ని ఉత్పత్తి చేసే అవయవాల ప్రమేయం ఉండదు. ఉదాహరణకు, రాయటం, సైగలు చెయ్యటం ఈ రకానికి చెందినవి.
- **వ్యాకరణాత్మకమైన :** దీంట్లో వ్యాకరణాత్మకమైన భాష ఉంటుంది. ఉదా : మాటలు, రాత
- **వ్యాకరణములేని :** మూలగడం, ఏడుపు ద్వారా కొన్ని విషయాలు ప్రసారం చెయ్యవచ్చు. దీంట్లో వ్యాకరణాత్మకమైన భాష ఉండదు.

భావ ప్రసారం, భాష, మాటలు ఒకదాంతో మరొకటి సంబంధం కలిగి ఉంటాయి. భాష, మాటల కంటె భావమార్పిడి పెద్ద ప్రక్రియ. మాటలకన్నా భాష పెద్ద ప్రక్రియ. భాషలేకుండా మాటలు అర్థవంతంకావు.

- **ప్రతిక్రియాత్మక ప్రకటనలు (0-3 నెలలు) :** నవజాత శిశువు ప్రవర్తన అంతా ప్రతిక్రియాత్మకంగానే ఉంటుంది. అది దాని నియంత్రణకు అతీతంగా ఉంటుంది. మొదటి మూడునెలల్లో శిశువు చాలా తక్కువ వాక్సంబంధమైన ప్రవర్తనతో జీవిస్తుంది. ఆ సమయంలో శిశువు ఏడ్వటం, తృప్తి చెందినపుడు చేసే శబ్దాలే సాధారణంగా కనపడతాయి.

అ) **ఏడుపు శబ్దాలు :** శిశువుకి అసౌకర్యం లేక ఇబ్బంది కలిగినపుడు ఏడుస్తుంది. ఏడుపుకూడా ఒక విధమైన ప్రసార సాధనంగా భావించవచ్చు. నెలరోజులు పూర్తికాగానే శిశువు ఏడుపులో వైవిధ్యం చూడగలము. రెండు నెలలు పూర్తికాగానే తల్లిదండ్రులు శిశువు ఏడుపుని ఎన్నో విధాలుగా అర్థం చేసుకుంటారు. ఉదాహరణకు : శిశువు కోపంతో ఉన్నపుడు, ఆనందిస్తున్నపుడు, నొప్పి అనుభవిస్తున్నపుడు, ఆకలిగా ఉన్నపుడు వేర్వేరుగా ఏడ్వటం వారు గుర్తిస్తారు. శిశువు ఏడ్చేసమయంలో వేర్వేరు అంగాల సమన్వయంతోపాటుగా నోరు, చెవి, గొంతులోని స్వరపేటికల అనుసంధానం జరుగుతుంది. ఏడుపు ద్వారా శిశువు, తల్లిదండ్రుల మధ్య భావమార్పిడి జరుగుతుంది.

ఆ) **శిశువు తృప్తిగా ఉన్నపుడు చేసే శబ్దాలు :** ప్రతిక్రియాత్మక చర్యలుగా శిశువు కొన్ని శబ్దాలు చేస్తుంది. ఉంగా శబ్దం, నిట్టూర్పు శబ్దం, గుర్రుమనే శబ్దాలు చేస్తుంది. పాలుతాగిన తర్వాతనో, తడిచిన బట్టలు తీసి పొడిబట్టలు తొడిగినపుడు శిశువు ఇలాంటి శబ్దాలు చేస్తుంది. తన కండరాలను నియంత్రించటం ప్రారంభిస్తుంది. ఇదే సమయంలో శిశువు సాంఘిక అవగాహన, కళ్లతో వస్తువుల్ని అనుసరించటం, చిరునవ్వు నవ్వటం మొ॥ నైపుణ్యాల్ని పొందుతుంది.

- **అస్పష్టమైన మాటలు/శబ్దాలు (4-6 నెలలు) :** ఇది శిశువులందరూ చేసే పనే. దీంట్లో శిశువు వేర్వేరు శబ్దాలను కలిపి చెప్పటానికి ప్రయత్నిస్తుంది. ఆ శబ్దాల సముదాయానికి అర్థం ఉండకపోవచ్చు. ఇది శిశువు చేసే మాటల క్రీడ. శిశువు తన నాలుక, పెదాలు, స్వరపేటికతో ఆడుకుంటుందని అనుకోవచ్చు. నాడీ-కండరాల నియంత్రణ నోటిలోపలి భాగం నుండి ముందుభాగానికి వస్తుంది.

- **సాంఘికపరమైన శబ్దాలు (6-8 నెలలు) :** ఆరునెలలు దాటగానే శిశువు కొన్ని శబ్దాలు చేస్తూ పెద్దల దృష్టి తనవైపు త్రిప్పుకుంటుంది. తన అవసరాల్ని తెలుపుతుంది. ఆ శబ్దాలు ఒక పద్ధతిప్రకారం పునరుక్తి చేయబడతాయి. డ.ద.డ.ద అనే శబ్దాలు మనకు పరిచయమైనవే కదా?

- **కంఠశ్రుతిలో మార్పులతో శిశువు ఆడే ఆట (8-10 నెలలు) :** ఈ సమయంలో శిశువు కంఠశ్రుతిలో మార్పులు ఉపయోగిస్తూ ప్రశ్నలు, ఆజ్ఞలు లాంటి శబ్ధాలు చేస్తుంది. వ్యక్తిగత మరియు సాంఘిక మాటల క్రీడ కొనసాగిస్తుంది. అర్థవంతమైన మాటలు తన భాషణ అవయవాలతో చెప్పటానికి ప్రయత్నిస్తుంది. తల్లిదండ్రులు చెప్పే మాటలకు ప్రతిస్పందిస్తుంది.

- **మొదటి మాటలు (1-1½ సం॥) :** ఈ సమయంలోనే శిశువు మొదటి పదం/పదాలు పలుకుతుంది. పెద్దవారు మాట్లాడే పదాలకు బదులుగా శిశువు తను స్వంతంగా తయారుచేసిన పదాల్ని ఉపయోగిస్తుంది. ముందుగా చిన్న చిన్న పదాల్ని అర్థవంతంగా ఉపయోగిస్తుంది. ఉదా : 'అన్నం' బదులు 'ఆమ్' అని అనటం.

- **జంట పదాలు (18 నెలలు) :** ఈ వయస్సులో శిశువు రెండు పదాల్ని కలిపి ఉపయోగించటం ప్రారంభిస్తుంది. ముఖ్యంగా వస్తువుల గురించి, పెద్దల గురించి ఈ పదబంధాలను ఉపయోగిస్తుంది. ఉదా॥ వ్యక్తి + పని/క్రియ, అమ్మా, రా, కర్మ+క్రియ, పాలుతాగుతా అనేవి శిశువు వాడే పదబంధాలు.

- **వాక్యాల అభివృద్ధి :** సుమారు రెండు సంవత్సరాల వయస్సులో శిశువులు 3-4 పదాలతో వాక్యాలు పలుకటం ప్రారంభిస్తారు. వాటితోనే ప్రశ్నలు, ఆజ్ఞలు, వాస్తవాల్ని మనకు తెలియచేస్తారు. అలాగే 2½-3 సం॥ వయస్సులో వ్యతిరేక వాక్యాలు ఉపయోగిస్తారు. అదే సమయంలో శిశువు తన అనుభవాల ద్వారా పదసముదాయాన్ని బాగా వృద్ధి చేసుకుంటుంది. సరళమైన వాక్యాల నుండి సంశ్లిష్ట వాక్యాల్ని ఉపయోగించడం దాకా అభివృద్ధి చెందుతుంది.

## మాటలు, భాష నేర్చుకునే క్రమం

### భాష

- ముందు అవగాహన తర్వాత వ్యక్తపరచటం
- ముందు ఎక్కువ తరచుగా వాడే మాటలు, శబ్దాల అవగాహన, వ్యక్తపరచటం, తర్వాత అరుదుగా వాడే శబ్దాలు మాటల అవగాహన, వ్యక్తపరచటం.
- ముందు సరళమైన శబ్దాలు/మాటలు, తర్వాత క్లిష్టమైన శబ్దాలు/మాటలు

### శబ్దాల్ని ఉచ్చరించుట

- శబ్దాల్ని ఒక వరుసక్రమంలో ఉచ్చరించటం
- ముందుగా రెండు పెదాలతో మాట్లాడే శబ్దాలు /ప/బ/మొ॥ తర్వాత /హ/వ/ మొ॥

### ధారాళంగా మాట్లాడగల్గటం

- మొదటి 5 సం॥లో సాధారణ వేగంతో మాట్లాడటం జరుగుతుంది.
- ముందు నిదానంగా మాట్లాడి తర్వాత క్రమంగా జ్ఞానం పెరిగి భాషపై పట్టు సాధించి ధారాళంగా మాట్లాడటం.

### కంఠధ్వని

మొదట్లో శిశువు కీచు కంఠధ్వనితో మాట్లాడుతుంది. వయసు పెరిగేకొద్ది మారుతుంది. పన్నెండేళ్ల వయస్సులో పిల్లలందరి కంఠధ్వనిలో మార్పులు వేగంగా జరగటం గమనిస్తాము.

## మాటలు, భాషల సమస్యలకు చిహ్నాలు

- శిశువు తరచుగా ఏడ్వటం, అవసరాలు ఎదురైనపుడు బిగ్గరగా కేకలు పెట్టడం
- శిశువు మాటల్లో స్పష్టత లేకపోవటం
- ఆరు నెలల వయసులో శిశువు శబ్దాలు చెయ్యకపోవటం
- ఆరు నెలల తర్వాత శ్రవణ లోపం వల్ల శిశువు శబ్దాలు చెయ్యకపోవటం
- శిశువు వేర్వేరు శబ్దాలు సరిగా పలకలేకపోవటం
- శిశువు వయసుకు తగిన భాషను ఉపయోగించలేకపోవటం
- నోటి నిర్మాణంలో లోపాలు
- నాలుక మడత పడటం
- చొంగ కారటం
- పెద్ద/చిన్న నాలుక కలిగిఉండటం
- శబ్దాన్ని ఉత్పత్తి చేసే అవయవాల్లో లోపాలు
- పెదాలతో గాలి ఊదటం, బుగ్గల్ని గాలితో నింపటం, పెదాల్ని ముందుకు తెచ్చి ముద్దు పెట్టుకోవటం లాంటి పనులు చెయ్యలేకపోవటం.
- నాలుక, దవడ, పెదాల కదలికలు సరిగా లేకపోవటం
- కంఠధ్వని సరైన స్వరంలో లేకపోవటం
- మాటల శబ్దాల్ని సరిగా అనుకరించలేకపోవటం
- కళ్లతో సంపర్కం చెయ్యలేకపోవటం
- ఏదైనా పనిలో శ్రద్ధ చూపలేకపోవటం

## మాటలు, భాషా నైపుణ్యాలు

అవగాహన

వ్యక్తపరచటం (మాటల్లో లేక రాతలో)

# చేయదగిన పనుల వివరాలు

## (అనుబంధం - అ లో

ఉన్న విషయాల పట్టికకి అనుగుణంగా రాయబడినది.
(ప్రతి ఒక అంశం గురించి, అందులో శిశువు సాధారణంగా అభివృద్ధి
చెందకపోతే చేయాల్సిన పనుల్ని సూచించటం జరిగింది.)


| | |
|---|---|
| | సమస్య వివరణ |
| చేయదగిన పనులు | చేయదగిన పనులు |
| | శిశువుకి దృష్టిలోపం ఉంటే |
| | శిశువుకి శ్రవణలోపం ఉంటే |

# మాటలు, భాష, భావమార్పిడి

## అంశం 1 శిశువు మాట్లాడే వ్యక్తి ముఖం వైపు చూస్తాడు

వయస్సు 0-3 నెలలు

### సాధారణంగా



- సాధారణంగా పిల్లలు ఎవరైనా మాట్లాడితే వారి గొంతు విని వారి ముఖాన్ని చూస్తారు.
- వారు మాట్లాడే వ్యక్తి ముఖం రంగు, వారి ముఖ కవళికలు పట్ల ఆకర్షితులౌతారు.
- మాట్లాడే వ్యక్తి ముఖాన్ని చూస్తూ అతనిపై శ్రద్ధ చూపిస్తారు.
- ఇవన్నీ చెయ్యటానికి పిల్లల్లో సాధారణ దృష్టి, వినికిడి శక్తి తప్పక ఉండాలి.

### ప్రాముఖ్యత

- పిల్లల ధ్యాన అభివృద్ధిని ఇది సూచిస్తుంది. సాధారణ మాటలు, భాషా అభివృద్ధికి ఇది అత్యవసరమైన వాటిలో ఒకటి.
- భావమార్పిడి ప్రక్రియకి
- భావావేశ, సాంఘిక అభివృద్ధికి భావమార్పిడి మూలమైనది.
- ఇది శిశువు ప్రక్కనే ఉండే పర్యావరణంలోని ఎన్నోరకాల ఉద్దీపనల అవగాహనను పెంచుతుంది.

### చేయదగిన పని

- ఇది ఒక సహజంగా సంభవించే ప్రవర్తన.
- నవజాత శిశువులు సుమారు ఒక అడుగు దూరంలో ఉన్న దాన్ని స్పష్టంగా చూడగలరు.

- ఈ దూరంలో ఉండే ముఖాలు, వస్తువుల్ని చూడటానికి శ్రద్ధ చూపటానికి ప్రయత్నిస్తారు.
- అందుకే శిశువు ముఖానికి ఒక అడుగు దూరంలో మీ ముఖాన్ని ఉంచండి.
- శిశువు కళ్లల్లోకి చూస్తూ నవ్వు ముఖంతో మాట్లాడండి.
- శిశువు మిమ్మల్ని ఎక్కువ సేపు చూడాలంటే మాటల్ని ఎక్కువ స్వరంతో, తక్కువ వేగంతో మాట్లాడండి.
- ఈ కృత్యం ఆసక్తికరంగా చెయ్యటానికి మీ ముఖ కవళికల్లో రకరకాల భావాల్ని ఎక్కువగా చూపుతూ మీ గొంతు స్వరాన్ని మార్చటం చెయ్యాలి.
- మీ ముఖానికి మారుముఖం పెట్టుకొని లేక కంటికి కాటుక, పెదాలకు రంగు, నుదుట ముదురు రంగు బొట్టు బిళ్ల పెట్టుకుని శిశువు ముందు కనబడితే మీ ముఖాన్ని ఎక్కువ సమయం చూస్తూ మిమ్మల్ని గమనిస్తుంది.
- శిశువుకి మీ ముఖం చక్కగా కనిపించేందుకు వీలుగా మీ ముఖంపై కావలసినంత వెలుతురు పడేటట్లు చూడండి.

## దృష్టి లోపం లేక దృష్టి వైకల్యం

- ఈ లోపం ఉన్న పిల్లలకి శ్రవణ, స్పర్శ సంకేతాలు అవసరమౌతాయి. అంటే పెదాల కదలికను తెలుసుకోటానికి, గొంతులో జరిగే ప్రకంపనలను తెలుసుకోటానికి పెదాల్ని, గొంతు బయటి భాగాల్ని తాకనివ్వాలి.
- శిశువు మాట్లాడే వ్యక్తిని శ్రద్ధతో గమనించాలంటే, కంఠధ్వని, శృతిలో మార్పులు చేస్తూ నిదానంగా పదాలు చెప్పటం తప్పనిసరి.
- శిశువుకు సేవలు చేసే వ్యక్తి ముఖం ప్రకాశవంతంగా చెయ్యండి. ఇందుకు కంటికి కాటుక, పెదాలకు రంగు, నుదుటిపై ముదురు రంగు బొట్టుబిళ్ళ వాడాలి.
- శిశువు యొక్క ధ్యానాన్ని ఆకర్షించటానికి మాట్లాడే వ్యక్తి ముఖంపై వెలుతురు బాగాపడేటట్లు చెయ్యండి.


## శ్రవణ లోపం లేక శ్రవణ వైకల్యం.

- ఈ లోపం ఉన్న పిల్లలకి ముఖకవళికలు, భావాలు ఎక్కువగా చూపండి. అలాగే మీ పెదవు కదలికల్ని ఎక్కువగా చేసి చూపండి.

# అంశం 2 శిశువు మనిషి గొంతు వినగానే ఏడ్వడం ఆపుతాడు

## వయస్సు 0-3 నెలలు

### సాధారణంగా




- నవజాత శిశువులు ఏడుస్తారు. ఎందుకంటే ఆకలి, కొల్లాయి బట్ట మార్చటం, ఏదైనా అసౌకర్యం లాంటి అవసరాలను ఇతరుల దృష్టికి తీసుకువెళ్లటానికి.
- తమ అవసరాలను ఇతరులకు ఏడ్వటం ద్వారా తెలుపుతారు.
- ఆ సూచనను సంరక్షకుడు లేక తల్లి లేక తండ్రి గ్రహించి శిశువుతో మాట్లాడిగానీ దాని అవసరాన్ని తీర్చటం ద్వారా ప్రతిస్పందిస్తారు.
- శిశువులు కూడా కాలం గడిచేకొద్దీ వారి వేర్వేరు అవసరాలకు అనుగుణంగా వేర్వేరు విధాలుగా ఏడ్వటం నేర్చుకుంటారు.

### ప్రాముఖ్యత

- విన్నదానిపై శ్రద్ధకు ఇదొక ముఖ్య సూచిక. సంభాషణకు ఇది చాలా అవసరం.
- శ్రద్ధ సాధారణ మాటలకు, భాషాభివృద్ధికి మూలమైనది.
- ఇది శిశువుకి, సంరక్షకుడికి మధ్య ఏర్పడే అనుబంధాన్ని దృఢపరుస్తుంది.

### చేయదగిన పని

- శిశువు ఏడ్పు మొదలుపెట్టగానే దానికి కావలసిన దాన్ని సమకూర్చండి.
- శిశువు దగ్గరకి వెళ్లే సమయంలో హెచ్చు శృతితో మృదువైన కంఠంతో మాట్లాడండి.
- శిశువుకు కావాల్సిన సేవనందించే సమయంలో కూడా దానితో మాట్లాడటం కొనసాగించండి.
- ఇలా చేయటం వల్ల మాట్లాడే వ్యక్తి తన అవసరాల్ని తీరుస్తున్నాడని శిశువు అర్థం చేసుకుంటుంది.

## దృష్టి లోపం లేక దృష్టి వైకల్యం

- శిశువుకు సేవనందించే వ్యక్తి బిగ్గరగా మాట్లాడుతూ స్వరాన్ని మార్చటం ద్వారా శ్రవణ సంకేతాలు ఎక్కువగా ఇవ్వాలి.
- శిశువును పట్టుకుని సముదాయించటం చెయ్యాలి. (స్పర్శ ఉద్దీపనలు కల్గించాలి) అప్పుడే శిశువు తాను సురక్షితంగా ఉన్నాననే భావనకలిగి వ్యక్తి మాట్లాడిన మాటలు విని ఏడ్వటం ఆపుతుంది.


## శ్రవణలోపం లేక శ్రవణ వైకల్యం

- తగిన ముఖ కవళికలు, భావ ప్రకటనలు ఉపయోగించండి.
- ఆటవస్తువులు, ఇతర వస్తువుల గురించి మాట్లాడే సమయంలో వాటిని చూపించండి. (పాలసీసా, కొల్లాయి బట్ట మొ॥ శిశువు అవసరాన్ని తీర్చే వస్తువులు)

## అంశం 3 శిశువు వేర్వేరు అవసరాలకు వేర్వేరుగా ఏడ్వటం

### వయస్సు 0-3 నెలలు

### సాధారణంగా



- పిల్లల ఏడుపుల్లో మౌళికమైనది చాలా లయబద్ధంగా ఉంటుంది. ఒక అరక్షణం విరామం ఉండి ఊపిరి వదలటం, తదుపరి అరక్షణంలో ఊపిరి పీల్చుకోవటం జరుగుతుంది.
- ఇలాంటి ఏడుపు ద్వారా శిశువు తనకేదో అసౌకర్యం కల్గిందని సంకేతం ఇస్తుంది.
- ఇక రెండోరకం ఏడుపు నొప్పిని తెలిపేది. దీంట్లో దీర్ఘంగా ఏడుస్తూ సుమారు 4 సెకండ్లలో శబ్దంతో ఊపిరి వదలడం జరుగుతుంది.
- మూడోరకం ఏడుపు ఒక పిచ్చి ఏడుపులాంటిది. శిశువు దగ్గర ఉన్న వస్తువును లాక్కొన్నప్పుడు ఇలా ఏడుస్తుంది. గొంతులో ఒక విధమైన సంఘర్షణను సూచించే శబ్ధం చేస్తూ ఏడుస్తుంది.
- అన్ని రకాల ఏడుపుల్లో ఒక రకమైన స్వర పద్ధతి చూడగలము. స్వరం మొదట్లో పెరిగి చివరకు తగ్గుతుంది.

### ప్రాముఖ్యత

శిశువు జన్మించిన వెంటనే ఏడ్వటం ప్రారంభిస్తుంది. ఇది మొదటి శ్వాసను తీసుకోటానికి, మెదడులోని కణాలకు ప్రాణవాయువు అందించటానికి అవసరం. శిశువు తల్లి గర్భంలో ఉన్నంతవరకు దానికి కావలసిన ప్రాణవాయువు దాని బొడ్డు ద్వారా లభిస్తుంది.

- పుట్టగానే ఏడ్వని శిశువులకు అభివృద్ధి ఆలస్యమవటం, ఇతర సమస్యలు ఏర్పడే అపాయం ఎక్కువగా ఉంటుంది.
- శిశువు తొలిరోజుల్లో దాని రోదనం ఎంత ముఖ్యమైనదంటే, నాడీమండల విలువలు శిశువు ఏడ్చే స్థాయిని బట్టి నిర్ధారిస్తారు.
- తను చెప్పాలనుకున్నదాన్ని తెలుపటానికి శిశువు ఉపయోగించే ప్రాథమిక పనిముట్టు ఏడుపు.

- తన అవసరాలను తీర్చుకోటానికి తనకు సేవచేసే వ్యక్తి ధ్యానాన్ని మరల్చటానికి ఉపయోగింపబడేదే ఏడుపు.
- ఏడుపు వేర్వేరుగా ఉండటం వల్ల సేవచేసే వ్యక్తి శిశువు అవసరాన్ని వెంటనే తెలుసుకోటానికి సహాయపడుతుంది. లేకుంటే శిశువు దేనికోసం ఏడుస్తుందో ఊహించటానికి కొంత సమయం వృథా అవుతుంది. అందుకే శిశువు తన వేర్వేరు అవసరాలు తెలుపటానికి వేర్వేరు విధాలుగా ఏడుస్తుంది.

## చేయదగిన పని

శిశువు ఏడ్పును శ్రద్ధగా విని దాని అర్థమేమిటో ఊహించటానికి ప్రయత్నించండి.

పెద్ద స్వరంతో హెచ్చు శృతిలో ఏడిస్తే శిశువుకి ఏదో నొప్పి కలుగుతుందని అర్థంకావచ్చు.

- అప్పుడు శిశువు శరీరాన్నంతా పరీక్షించి ఏదైనా వస్తువు శిశువుకు గుచ్చుకుంటోందా అని పరిశీలించండి.
- అలాగే శిశువు చేతి వేళ్లు / కాలివేళ్లు తువ్వాలు దారాల్లో ఇరుక్కున్నాయా అనీ, లేక చేయి / కాలు ఉయ్యాలలో ఎక్కడైనా ఇరుకున్నాయా అని పరిశీలించండి.
- శిశువు మలము లేక వాయువు విసర్జించాలనుకోవచ్చు.

తగ్గు స్వరంతో హెచ్చు శృతిలో ఏడుస్తూ మధ్య మధ్యలో విరామం ఇస్తే శిశువుకు ఏదో అసౌకర్యంగా ఉందని అర్థం చేసుకోవచ్చు.

- అసౌకర్యానికి కారణం కనిపెట్టండి
- తడిసి మురికి అయిన కొల్లాయి బట్టను మార్చాల్సి ఉండవచ్చు
- అసౌకర్యంగా ఉన్న బట్టల వల్ల ఏర్పడిన ఉష్ణోగ్రతను సరిచేయాలి.

తగ్గు స్వరంతో మొదలైన ఏడుపు స్వరం పెరిగితే శిశువుకు ఆకలిగా ఉందని అర్థం చేసుకోవచ్చు.


- శిశువును చేతుల్లో తీసుకుని సముదాయించటం, ఉద్దీపన కల్గించటం కావాలని ఈ ఏడుపు తెలుపుతుంది. అప్పుడు కూని రాగాలు తీస్తూ, లేక పాడుతూ శిశువును చేతుల్లోకి తీసుకొని దాన్ని శాంతపరచాలి. శిశువు ముఖానికి దగ్గర మన ముఖం ఉంచి నవ్వుతూ స్పందించాలి.

## సూచన :

*శిశువులంతా ఒకేలాంటి వారు కాదు. వారిలో పెరుగుదలలో భేదాలు ఉన్నట్లే వారి ఏడ్చే విధానం వేరువేరుగా ఉంటుంది. పైన చెప్పినవన్నీ సహజంగా జరిగే కృత్యాలే, కానీ శిశువుల వైయక్తిక బేధాల్ని గుర్తించి తగిన సేవ చెయ్యటానకి సిద్ధంగా ఉండండి. అలాగైతేనే శిశువు తన ఏడ్పు సంకేతాన్ని బలోపేతం చేస్తుంది. ఈ విధంగా శిశువు తన అవసరాల్ని మనకు తెలుపటం ప్రారంభిస్తుంది.*

## అంశం 4 పాలు త్రాగిన తర్వాత గానీ, తడిబట్టను మార్చిన తర్వాతగానీ శిశువు తన సంతోషాన్ని తెలిపే కూనిరాగాలు తీస్తుంది. వయస్సు 0-3 నెలలు.

### సాధారణంగా




- నవజాత శిశువులు పాలుతాగిన తర్వాత మామూలుగా సంతోషంగాను, విశ్రాంతిగా ఉన్నట్లు కనబడుతారు.
- అలాగే మూత్రంతో తడిసిన బట్టను తీసి వేరే బట్ట కట్టినప్పుడు కూడా వారికి హాయిగా ఉంటుంది.
- అలాటి సమయంలో వారు అ..., వు..., ఔ..., ఎ... అనే శబ్దాలు చేస్తూ వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తారు.

### ప్రాముఖ్యత

- సేవలు చేసే వ్యక్తిని తమవైపుకి ఆకట్టుకొనేందుకు శిశువులు ఇలా చేస్తారు
- ఒక విధమైన స్పందన చూపటానికి కూడా శిశువులు ఇలా చేస్తారు. భవిష్యత్తులో వారి మాటలకు, భాషకు ఇది అవసరం.
- ఇలా చిన్న చిన్న శబ్దాలు శిశువుల మాటలకు దారి తీస్తాయి.

### చేయదగిన పని

- పాలు పట్టించిన తర్వాత శిశువుతో మాట్లాడాలి.
- శిశువు సంతోషంగా విశ్రాంతి పొందినట్లు కనబడుతుంది.
- అప్పుడు మీరు కూడా కావాలనే కొన్ని శబ్దాలు అ... ఔ.... .... చేస్తూ మీ పెదాల్ని బాగా కదపండి.

- మీరు చేసిన శబ్దాలకు ప్రతిస్పందనగా శిశువు కూడా అ..., ఔ..., ఎ.... అనే శబ్దాలు చేసేందుకు ప్రోత్సహించండి. అదే సమయంలో శిశువు ప్రతిస్పందనకు ప్రోత్సాహకంగా దాన్ని బుజ్జగించటం, తట్టడంలాంటివి చెయ్యండి
- శిశువు చేసిన శబ్ధాల్ని మీరు చిలుకలాగా పలకండి. ఇది శిశువుకి అనుకూల స్పందన ఇస్తుంది. అలాగే మాట్లాడే ప్రవర్తనకు దారి తీస్తుంది.


## దృష్టి లోపం

ఇలాంటి సమయంలోనే శిశువును పెంచేవ్యక్తి శిశువుతో బిగ్గరగా మాట్లాడాలి. దాన్ని హత్తుకుని ముద్దు పెట్టుకోవటం ద్వారా స్పర్శ జ్ఞానం ఎక్కువగా ఇవ్వాలి. అప్పుడే దానికి అనుకూల స్పందన లభిస్తుంది. ఆ సమయంలో శిశువు నవ్వుముఖంతో కూని రాగాలు తీయటం మొదలు పెట్టగలదు.

## అంశం 5

## శిశువు కోపం ప్రదర్శించే మాటలు వింటే భయపడటం గాని, అలజడికి లోనైనట్లు గాని ప్రతిస్పందిస్తుంది. ఏడ్వటం లేదా ఏడ్వటానికి సన్నద్ధమవుతుంది. వయస్సు 4-6 నెలలు.

### సాధారణంగా



- ఈ వయస్సులో శిశువు తన చుట్టూ ఉన్న పరిసరాల్ని అన్వేషిస్తుంది. ఎందుకంటే దానికి వేర్వేరు ఉద్దీపనలు ఎదురౌతాయి.
- ఇతరుల గొంతుకన్నా తల్లి గొంతును గుర్తిస్తుంది.
- మాటల స్వరం, మాట్లాడే వ్యక్తి ముఖం చూపే భావాల్లో మార్పును శిశువు తెలుసుకోగలదు.
- తల్లి గొంతులో మార్పు (కోపం), ఆమె ముఖంలో భావాల్లో మార్పు జరిగితే శిశువు వెంటనే ఏడ్వటం ప్రారంభించవచ్చు.

### ప్రాముఖ్యత

- ఇతరుల గొంతు నుండి శిశువును పెంచే వ్యక్తి గొంతును గుర్తుపట్టటం
- శిశువు సాంఘిక అవగాహనకు సంబంధించిన గుర్తులు చేస్తుంది. పెద్దలు కదులుతున్న వైపుగా తన కళ్లను తిప్పుతుంది.
- పెద్దలు చూపే శరీర కదలికల్ని, ముఖ కవళికల్ని శిశువు అనుకరించగలదు.
- వ్యక్తుల మాటల్లో, ముఖకవళికల్లో సంతోషం, కోపం శిశువు గుర్తించగలదు.

## సూచన :

ఇదంతా ప్రకృతి సిద్ధంగా జరుగుతుంది. ఉదాహరణకు తల్లి హెచ్చు స్వరంతో, విసుగుతో మాట్లాడితే ఆమె కోపంగా ఉందని అర్థం. అప్పుడు శిశువు భయపడి ఏడ్వటం ప్రారంభిస్తుంది. అలాకాక తల్లి నెమ్మదిగా నవ్వుముఖంతో మాట్లాడితే ఆమె సంతోషంగా, ఉల్లాసంగా ఉన్నట్లు తెలుపుతుంది. కోపంతో కూడిన గొంతు తల్లి తిరస్కారాన్ని, ఉల్లాసంగా ఉన్న గొంతు అంగీకారాన్నీ తెలుపుతుందని శిశువు ప్రకృతి సిద్ధంగా నేర్చుకుంటుంది.

## చేయదగిన పని

శిశువు ఉల్లాసమైన మాటలు, ముఖకవళికలు, అలాగే కోపాన్ని సూచించే మాటలు, ముఖకవళికలు రెంటిని సరైన సమయాల్లో అనుభవించే అవకాశాలు ఇవ్వండి.

## అంశం 6

## శిశువు నోరు, నాలుకలను అన్వేషిస్తూ రకరకాల శబ్దాలు చేస్తుంది. చప్పరించటం, కీచుశబ్దాలు, గు(ర్రుమనటం, కటుక్కుమనే శబ్దాలు. వయస్సు 4-6 నెలలు.

### సాధారణంగా



- శిశువులు తమ అవసరాల్ని తెలుపటానికి ఏడ్వటం, పాలు తాగిన తర్వాత తమ సంతోషం వ్యక్తం చెయ్యటానికి కూనిరాగాలు చెయ్యటంతో పాటుగా తమ భాషణ అవయవాల్ని అన్వేషించే పనిలో చాలా రకాలైన శబ్దాలు నోటిద్వారా చేస్తారు.
- శిశువు తన పెదాలతో ఆడుకునేటప్పుడు చప్పరించటం చేస్తుంది.
- శిశువు తన నాలుక, నోటిలోని పై భాగంతో ఆడుకునే సమయంలో గు(ర్రుమనటం, కటుక్కుమనే శబ్దం చేస్తుంది.
- అలాగే స్వరపేటికను ఉపయోగించి శిశువు కీచు శబ్దాల్ని చేస్తుంది.

### ప్రాముఖ్యత

- ఈ కృత్యాలు ముఖం, నోరులోని కండరాలు బలపడటానికి సహాయపడ్తాయి.
- అలాగే మాటలు, భాష అభివృద్ధికి ముఖ్యమైన నాలుక కదలికలకు దోహదం కలుగుతుంది.
- మాట్లాడటానికి ఉపయోగపడే అవయవాల పై పట్టు సాధించటం జరుగుతుంది. భవిష్యత్తులో మన మాటల శబ్దాల్ని, జంతువు అరుపుల్ని అనుకరించటానికి ఇది మూలాధారమవుతుంది.

### సాధారణ అభివృద్ధి

- ఈ సామర్థ్యం అనుకరణ ద్వారా సహజ సిద్ధంగా చేయించవచ్చు.
- ఆహారం తీసుకునే సమయంలో శిశువు కీచుశబ్దాలు, గుర్రుమనే శబ్దాలు చేస్తుంది. ఉదాహరణకు తియ్యటి మెత్తని ఆహారం తినేసమయంలో కీచుశబ్దాలు, గుర్రుమనటం, కటుక్కుమనే శబ్దాలు చేస్తుంది.
- శిశువు పాలను పీల్చుకునే సమయంలో కటుక్కుమనే శబ్దం చేస్తుంది. ఆ సమయంలో నోట్లో నాలుక వెనుక భాగం, మెత్తని పైభాగం మధ్య మూతపడటం ఏర్పడుతుంది. నోటి కుహరం పెద్దవుతుంది. ఇలా చెయ్యటం వల్ల పాలు నోట్లోకి పీల్చుకోవటం జరుగుతుంది.

### చేయదగిన పని

- శిశువు పెదాలపై ఒక చుక్క తేనె, పండ్ల జాం ఉంచండి. అప్పుడు ఆ శిశువు పెదాల్ని చప్పరించటం ప్రారంభిస్తుంది. అదే శబ్దం మీరు కూడా చేసి ప్రోత్సహించండి.
- చేతినుండి నోటికి మధ్య జరిగే కదలికల్ని మీరు ప్రవేశ పెట్టవచ్చు. దీనికోసం శబ్దం చేసే గిలకలు, పాలపీకలు, పళ్లు పెరగటానికి పనికివచ్చే ఇతర ఆటవస్తువులు శిశువుకు ఇవ్వండి.

## అంశం 7

## శిశువు తను తరుచుగా వినే బాబా, తాత, మామ అనే పదాల్ని వచ్చీరాని రీతిలో పలుకుతుంది.

వయస్సు 4-6 నెలలు.

### సాధారణంగా




- వచ్చీరాని పదాలు చెప్పేసమయంలో శిశువులు శబ్దాల్ని కలుపుతూ ఒకే ఊపిరిలో చెప్పటానికి ప్రయత్నిస్తారు.
- మానవ శిశువుల్లో ఇది సర్వసాధారణంగా ప్రతిచోట జరిగే విషయమే.
- తరచుగా ఒక హల్లు శబ్దం, ఒక అచ్చు శబ్దం కలిపి గానీ, ఒక అచ్చు, ఒక హల్లు శబ్దం కలిపిగానీ వినగలము.
- అప్పుడు శిశువు నాలుక, పెదాలు, గొంతు వంటి శబ్దం ఉత్పత్తి చేసే అవయవాలతో ఆడుకుంటుందా అని అనిపిస్తుంది. ఈ ప్రక్రియ శిశువు ఒంటరిగా ఉన్నపుడు జరుగుతుంది. ఎవరైనా దాని దృష్టిని మరల్చితే అది ఆగిపోతుంది.

### ప్రాముఖ్యత


- శబ్ధాల్ని ఉత్పత్తి చేసే యంత్రాంగం పై నియంత్రణ జరుగుతుంది.
- దీనివల్ల నోటి, ముఖ కండరాలు బలపడి దాని ద్వారా మాటలు, భాష అభివృద్ధికి సహాయపడతాయి.
- శిశువు తానున్న పరిసరాల్లో సాంఘిక అవగాహన పొంది తనకు సాధ్యమయ్యే శబ్దాల్ని చేసి ఇతరుల దృష్టిని ఆకర్షిస్తుంది.
- శిశువు తన స్పర్శ మరియు చలన జ్ఞానాన్ని కలిపి దాని నుండి కొన్ని శబ్దాల్ని చెయ్యటం నేర్చుకుంటుంది.

### చేయదగిన పని

- మీరు బా…బా…, తా…తా అనే శబ్దాలు వరుసగా చెప్తూ శిశువు ముఖంలో ముఖం పెట్టి చూడండి.
- మిమ్మల్ని అనుకరించి తిరిగి చెప్పటాన్ని ప్రోత్సహించండి. శిశువు సరైన ప్రయత్నం చేస్తే మెచ్చుకోండి. ఉత్సాహపరచండి.
- శిశువు చేసే శబ్దాల్ని వీలైనంత సరిగా మీరు కూడా అనుకరించండి.
- శిశువు తిరిగి చెప్పినపుడు పొగడండి.
- ఒక్కోసారి శబ్దాలు చెయ్యటం శిశువుకు యధేచ్ఛగా జరుగుతుంది. ఆ సంఘటనల్ని జాగ్రత్తగా గమనించి వెంటనే ప్రతిస్పందించి దాన్ని అనుకరిస్తూ ప్రోత్సహించండి. అలా శిశువు శబ్దాలు చేసే అలవాటును బలపరచండి.

# అంశం 8 శిశువు పేరుపెట్టి పిలిచినపుడు తలను మనవైపు తిప్పి స్పందిస్తుంది. వయస్సు 4-6 నెలలు.

## సాధారణంగా




- ఈ వయస్సులో శిశువు మెడపై పట్టు సాధించటం జరుగుతుంది.
- తరచుగా వినిపించే ముఖ్యమైన మాటల్ని వారు గుర్తించటం ప్రారంభిస్తారు.
- పేరు పిలిచినప్పుడు పిలిచినవారి ధ్యాస శిశువులో అనుకూల స్పదనని సృష్టిస్తుంది. అందువల్ల పిలిచిన వ్యక్తి వైపుకి శిశువు తిరుగుతుంది.
- ఆరు నెలల వయస్సులో శిశువుకి తన సాంఘిక పరిసరాల అవగాహన కలుగుతుంది.
- వచ్చీరాని మాటలు కొనసాగుతాయి. శిశువుకి వ్యక్తులతో కలిసిపోవటం సంతోషాన్ని కలిగిస్తున్నట్లు అనిపిస్తుంది.
- తన పేరు పిలిచినపుడు శిశువు స్పందించటానికి ప్రయత్నిస్తుంది. పిలిచిన వారి వైపుకి తన తలను తిప్పుతుంది.

## ప్రాముఖ్యత

- శబ్దాలు, పరిసరాల్లోని వ్యక్తుల గురించిన అవగాహన కలుగుతుంది.
- తన పేరు, ఇతర ముఖ్యమైన శబ్దాలు, మాటల్ని గుర్తించగలుగుతుంది.
- సామాజిక ప్రతిస్పందనలు, అంటే తన పేరు పిలిచినపుడు స్పందించటం మొ॥ ప్రారంభమవుతాయి.
- బాగా పరిచయమైన గొంతుల్ని గుర్తించటం. అంటే శిశువు తన తల్లి గొంతును, ఇతరుల గొంతులతో పోల్చటం జరుగుతుంది.

## చేయదగిన పని


- పేరుతో పిలిచినప్పుడు శిశువు తలను మనవైపు తిప్పకపోతే దాన్ని మీ వైపుకు తిప్పి పేరుతో పిలవండి.
- శిశువుతో మాట్లాడే ప్రతిసారి దాని పేరు పలకండి (సంబోధించండి)
- శిశువుకి తన పేరు తెలిసేలా నిర్ధారించుకోండి.
- శిశువు చేసే పనుల్ని పేరుతో ముడిపెట్టి చెప్పండి.

  ఉదా : రాణి ఇప్పుడు పాలు తాగుతోంది
  రాణి ఇప్పుడు స్నానం చేస్తోంది.
  రాణి ఎందుకు ఏడుస్తోంది?

- శిశువు చేసే కృత్యాల్ని వీలైనంత తరచుగా చెప్తూ ఆ వాక్యాల్లో దాని పేరు చెప్పటం వల్ల అది తన పేరును గుర్తించగలుగుతుంది.
- శిశువును ఒక అద్దం ముందు ఎత్తుకుని రాణి ఇక్కడ వుంది అని అంటూ శిశువును చూపించాలి.
- శిశువు పేరు చెప్పినపుడు శిశువు తనవైపు వేలు చూపేటట్లు ప్రోత్సహించండి.
- శిశువు ఆడేటప్పుడు, స్నానం చేయించే సమయంలో దాని అవయవాలు గురించి చెప్పే సమయంలో శిశువు పేరుని ఉపయోగిస్తూ మాట్లాడండి.

## అంశం 9 శిశువు తన ప్రక్కనే ఉన్న పరిసరాల్లోని కొందరు వ్యక్తుల్ని, సాధారణ వస్తువుల్ని గుర్తుపడుతుంది. వయస్సు 7-9 నెలలు.

### సాధారణంగా




- శిశువు తన తల్లిదండ్రుల గొంతును గుర్తించగలదు. అలాగే తోబుట్టువులు, తన దగ్గరగా ఉండే ఇతరుల గొంతును కూడా గుర్తిస్తుంది.
- ఇందుకు కారణమేమంటే శిశువు యొక్క పరిసరంలో వారు ఎల్లప్పుడు ప్రోత్సాహం అందించే వనరులు లాంటివారు.
- కనబడే వస్తువు, దాని పేరు చాలాసార్లు వినటం వల్ల ఆ వస్తువును దాని పేరుతో గుర్తిస్తారు శిశువులు.
- ఈ ప్రక్రియ ఒక క్రమంలో జరుగుతుంది. ఆ క్రమం ఏమంటే
- తెలిసినదాని నుండి తెలియనిది
- ప్రక్కనే ఉన్న పరిసరం నుండి బయటి పరిసరం
- తల్లిదండ్రులు / సేవ చేసే వారి నుండి బయటి వ్యక్తులు.

### ప్రాముఖ్యత


- ఈ నైపుణ్యం శిశువు భాషను గ్రహించటానికి సహాయపడుతుంది. అభివృద్ధి చేస్తుంది.
- తన చుట్టూ ఉన్న పరిసరాల్లోని వస్తువుల్ని గుర్తించటానికి సహాయపడుతుంది.

## చేయదగిన పని

- శిశువు దగ్గరనే ఉన్న పరిసరాల్లోని వస్తువులు కొన్నిటిని తీసుకోండి.
- వాటి గురించి మాట్లాడుతూ శిశువుకి చూపించండి. ఆ వస్తువులని శిశువు తీసుకుని చూసేటట్లు చెయ్యండి.
- ఆ వస్తువుల పేరును మళ్లీ మళ్లీ చెప్తూ వాటిని చూపించండి.
- ఆ వస్తువుల ఆకారం, కొలతలు, వాటి ఉపయోగం గురించి శిశువుకి చెప్పండి. అలా చెప్పటం వల్ల వస్తువు, దానికి సంబంధించిన పదాలు శిశువుకి తెలుస్తాయి.
- ఈ వస్తువుల్ని శిశువుకి ముందు కొన్ని సెంటిమీటర్ల దూరంలో ఉంచండి. వాటిని శిశువు చూసేటట్లు చెయ్యండి.
- తర్వాత మీరు చెప్పే వస్తువును చూపించమని శిశువుకి చెప్పండి.
- శిశువు వస్తువుని చూడటం, తాకటం, వేలితో చూపటం ద్వారా గుర్తించాలి. ఇలాంటి కృత్యానికి వంటగది సామగ్రి, ఆట వస్తువులు, కుర్చీలు మొ॥ ఉపయోగించవచ్చు.

## అంశం 10 శిశువు కొన్ని శబ్దాలు చేసి ఇతరుల్ని ఆకట్టుకుంటుంది. వయస్సు 7-9 నెలలు.

### సాధారణంగా




- ఇతరుల దృష్టిని ఆకట్టుకోటానికి శిశువు ఏడ్చి సహాయం కోరుతుంది, వేరే ఏదైన అవసరాన్ని తీర్చుకుంటుంది.
- అలాగే శబ్దాలు చేసే నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుని కూడా ఇతరుల దృష్టిని ఆకర్షిస్తుంది. ఉదాహరణకు : శిశువు వేర్వేరు అవసరాలకు వేర్వేరు శబ్దాలు ఉపయోగిస్తుంది.
- శిశువు తల్లిదండ్రులు, పోషకుల దృష్టిని ఆకర్షించటానికి వచ్చీరాని మాటలు చెప్పటం, శబ్దాలు చెయ్యటం లాంటివి చేస్తుంది.
- శిశువు ఏడ్చినపుడు మాత్రమే తల్లిదండ్రులు వెంటనే స్పందించి శిశువుకి కావలసింది అందిస్తారు. కానీ శిశువు చేసే శబ్దాలు, కేకలు పరిగణించి వాటికి ప్రతిస్పందించటం కూడా మంచిది.

### ప్రాముఖ్యత

- ఈ కృత్యం నోటి, చలన కండరాల్ని బలపరుస్తుంది.

- శ్వాసపైన నియంత్రణ పెంచుతుంది. స్వరానికి శ్వాస ఒక ముఖ్య వనరు కదా!
- శిశువు ప్రకటన నైపుణ్యాల్ని మెరుగుపరుస్తుంది.
- సామాజిక నైపుణ్యాల్ని అభివృద్ధి పరుస్తుంది.
- అనుకరణ నైపుణ్యాలకు బాటలువేస్తుంది.

## చేయదగిన పని

- మీరు కూడా శిశువు దృష్టి ఆకర్షించటానికి సరైన పద్ధతిలో ప్రయత్నించండి.
  ఉదా : శబ్దాలు చెయ్యటం మొ॥
- శిశువు శబ్దాలు చేసేవరకు ఆగి వెంటనే దాని దగ్గరకి వెళ్లి ప్రతిస్పందించండి.
- శిశువు అర్థంలేని ఏడుపు, కోపంతో యాగి చెయ్యటం గురించి పట్టించుకోకండి.
- అప్పుడే శిశువు సరైన స్పందన ద్వారా మన దృష్టిని ఆకర్షించటానికి ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుంది.

# అంశం 11 శిశువు మాటల్లాంటి శబ్దాల్ని చేస్తూ వస్తువుల పేర్లను తనదైన భాషలో చెప్తున్నట్లు ఉంటుంది

వయస్సు 10-11 నెలలు.

## సాధారణంగా




- శిశువు కొన్ని నిర్దిష్టమైన అర్థాలు గల కొన్ని నిర్దిష్టమైన శబ్దాలు చేస్తుంది. ఆ శబ్దాలు పెద్దలు వాడే పదాల లాగా ఉండకపోవచ్చు.
- శిశువు తానే స్వయంగా తయారు చేసిన అక్షరాల్ని వస్తువులు, క్రియలను సూచించటానికి ఉపయోగిస్తుంది.
- శిశువు తనకు కావలసిన పదాల్ని తానే తయారు చేస్తుంది. ఆ పదాల్ని ఇడియోమార్ఫ్ అంటారు.

  **ఉదా॥** 'ఉప్' అంటే వెలుగుతున్న అగ్గిపుల్లను ఊదటం. అలాగే ఒకే ఇడియోమార్ఫ్‌ను అనేకవిధాలుగా పలుకటం ద్వారా వేర్వేరు సన్నివేశాల్లో వేర్వేరు అర్థం వచ్చేటట్లు ఉపయోగిస్తారు.

## ప్రాముఖ్యత


- ముందుగా శిశువు ఉపయోగించిన ఏడుపు, కూనిరాగాలకన్నా ఇది మేలైన ప్రసార పద్ధతి.
- దీని ద్వారా ప్రకటన నైపుణ్యాల్ని మెరుగుపరుస్తుంది.
- వస్తువుల్ని, వ్యక్తుల్ని గుర్తుపట్టటంలో సహాయపడుతుంది.
- శిశువు ప్రక్కనే ఉండే పరిసరాల్లో సామాజిక సంబంధాలు నిర్మించటానికి ఉపయోగపడుతుంది.

## చేయదగిన పని

- ఈ స్థాయిలో శిశువులకి అసలు పదాలకు బదులు వేరే సులభమైన పదాలు వారికి నేర్పించాలి. ఉదా॥ శిశువు 'నీళ్లు' అనే పదం చెప్పలేదనుకుంటే దానికి బదులు 'లాలా' అనే పదం నేర్పి దాన్నే శిశువు ఉపయోగించేటట్లు చెయ్యవచ్చు.
- అలాగే 'పాలు'కు బదులు 'పాయి', అన్నం బదులు 'ఆమ్' అనే పదాలు ఉపయోగించేటట్లు చెయ్యవచ్చు.
- ఈ పదాల్ని ఒప్పుకుంటూ అవి శిశువుకి ఎలాంటి అర్థాన్నిస్తాయో చూడండి.
- మీరు సరైన పదం వాడినా, దానికి బదులు శిశువు ఉపయోగించే పదాన్ని సరిచేయకండి.

# అంశం 12 శిశువు 'వద్దు' అనే పదాన్ని అర్థం చేసుకుంటుంది. వయస్సు 10-12 నెలలు.

## సాధారణంగా




- పిల్లలు పాకటం నేర్చుకుని అటు, ఇటు తిరిగే సమయంలోనూ, ఎదైనా వస్తువును ఆసరాగా తీసుకుని నిలబడటం నేర్చుకునే క్రమంలో తమ చుట్టువున్న పరిసరాల్ని అన్వేషిస్తారు. అప్పుడు వారికి అందుబాటులో ఉండే వస్తువుల్ని తీసుకుని నోట్లో పెట్టుకొంటారు. అపుడు వారికి సేవచేసేవారు వారిని అపటానికి 'వద్దు' అని అంటుంటారు. ఆ పదాన్ని బిగ్గరగాను, లయతో చెప్పటం పిల్లలు అర్థం చేసుకుంటారు. ఆ పనిని చెయ్యటం ఆపేస్తారు.

## ప్రాముఖ్యత


- పదాలు గ్రహించటం పెరుగుతుంది.
- శిశువు పరిసరాల్లో ఉండే వ్యక్తుల్ని గుర్తుపడుతుంది.
- శిశువు పెద్దలు చెప్పే పదాలు, ముఖంలోని భావాలు, లయ, అర్థం చేసుకోటానికి సహాయపడుతుంది.

## చేయదగిన పని

- ఆపమని చెప్పినా శిశువు ఆ పని చేస్తూనే ఉంటే దాని దగ్గరకి వెళ్ళి చేతులు గట్టిగా పట్టుకుని ఆపాలి. అలాగే దాని ముఖం, కళ్లలోకి చూస్తూ మరోసారి 'వద్దు' అని మన ముఖంలో భావాలు కనపరచాలి.
- కళ్లను బాగా తెరచి శిశువుకి మన ఆందోళన తెలపాలి.
- ఆ స్థలం నుండి శిశువుని తీసుకువెళ్లాలి. మరోసారి ఆ పదాన్ని మరింత బిగ్గరగా చెప్పాలి.
- మరెప్పుడైనా మీరు 'వద్దు' అన్నపుడు శిశువు స్పందిస్తే దాన్ని మెచ్చుకొని ముద్దాడండి.
- అనుకరణ ద్వారా శిశువు నేర్చుకోవటానికి సహాయపడండి. ఇందుకు శిశువు తోబుట్టువుల్ని ఇతర కుటుంబ సభ్యుల్ని నమూనాగా వాడండి.

# అంశం 13 శిశువు అప్పుడప్పుడు సైగలతో కూడిన ఆజ్ఞలు (దాన్ని కిందపడెయ్యి, బంతి ఎక్కడ? మొ॥) పాటించుతుంది. వయస్సు 10-12 నెలలు.

## సాధారణంగా




- ఈ వయస్సులో శిశువులు విడివిడి పదాలు చెప్పగలరు.
- సైగలు, సంజ్ఞలు, స్వరంలోని లయ, తల్లిదండ్రుల మాటల్ని వారు అర్థం చేసుకుంటారు.
- అలాగే వారు చిన్న పదసముదాయాలు, ఆజ్ఞలు, చిన్న వాక్యాలు అర్థం చేసుకుంటారు.
- శిశువు చెప్పే మాటల్లో ఒక హల్లు+ఒక అచ్చు శబ్దం (బా...) లేక రెండు అక్షరాలు (బా...బా..., తా...త, మా...మా) ఉంటాయి.

## ప్రాముఖ్యత

- గ్రహించే నైపుణ్యాల్ని మెరుగుపరచటానికి సహాయపడుతుంది.
- అనుకరణ నైపుణ్యాల్ని అభివృద్ధి పరచటానికి సహాయపడుతుంది.
- శిశువు కొత్త పదాల్ని నేర్చుకోవటానికి సహాయపడుతుంది.
- చిన్న సూచనల్ని పాటించటానికి సహాయపడుతుంది.
- శిశువు చుట్టూ ఉన్న పరిసరాలతో సంబంధాల్ని నిర్మించటానికి సహాయపడుతుంది.

## చేయదగిన పని


- బంతితో ఆడటం లాంటి కృత్యాల్ని శిశువుని చేయనివ్వండి.
- శిశువును ఒక బంతిని పట్టుకొని మీ వైపు విసరమనండి. తర్వాత బంతిని మీరు తీసుకుని, బంతి ఎక్కడ ఉంది? అని అడగండి.
- మరో కృత్యం కూడా చెయ్యవచ్చు. 'తలుపు మూసెయ్యి' అని చెప్పి శిశువుకి తలుపును చూపించండి.
- మీరు కొన్ని సైగలతో ఇచ్చే ఆజ్ఞలు, సూచనల్ని శిశువు పాటించగలిగి ఉండాలి. ఉదా॥ రంగు కాగితాలతో పొడవైన టోపి చేసి శిశువు తలమీద గానీ, మీ తలమీద గానీ పెట్టమని శిశువుకు చెప్పండి.
- ఈ కృత్యాల్ని రోజూ చేసే పనులతో పాటు (అంటే ఆహారం తినేసమయంలో, బట్టలు ధరింప చేసేటపుడు, స్నానం సమయంలో, ఆటలాడేటప్పుడు) చేయించండి.

# అంశం 14

## శిశువు కొన్ని ప్రశ్నలకు మాటల్లో సరైన జవాబు ఇచ్చి తన అవగాహనను ప్రదర్శిస్తుంది.

**వయస్సు 10-12 నెలలు.**

### సాధారణంగా




- శిశువులు ఇంట్లో జరిగే పనుల్లో ఉపయోగించే పదాలు వాడటం నేర్చుకుంటారు. ఇతరులకు 'నమస్తే' అని అభివాదం చెయ్యటం, బయటికి వెళ్లే సమయంలో బై...బై అనటం మొ॥
- శిశువు ఈ పదాల్ని అనుకరణ ద్వారా ఈ స్థాయిలో నేర్చుకుంటుంది.
- శిశువు కొన్ని మాటలు/శబ్దాలు అనుకరిస్తుంది.

### ప్రాముఖ్యత

- గ్రహించే నైపుణ్యాల్ని మెరుగుపరుస్తుంది.
- సరళమైన సూచనల్ని పాటించటం.
- సాధారణ వస్తువుల్ని, ప్రవర్తనను గుర్తించటం.


## చేయదగిన పని

- శిశువు అనుకరించలేకపోతే, అప్పుడు దానికి ఒక నమూనానిచ్చి సహాయం చెయ్యాలి.
- శిశువు రెండు చేతులు దగ్గరగా ఉంచి నమస్కారం చెయ్యటం నేర్పించాలి.
- శిశువు చెయ్యిని ఊపతూ బై...బై... చెప్పటం నేర్పించవచ్చు.
- ఇలాంటి కృత్యాల్ని ఒక అద్దం ముందు ఉండి నేర్పితే సరైన స్పందన కలుగుతుంది.
- శిశువు ఇలాంటివి చేసిన ప్రతిసారి దాన్ని మెచ్చుకోండి, ప్రోత్సహించండి. మరల చెయ్యమని చెప్పండి.
- క్రమక్రమంగా ఇలాంటి కృత్యాల్ని ఇంటిలో కుటుంబ సభ్యులతో, బయట అపరిచితులతో చెయ్యమనండి.

# అంశం 15 శబ్దాల్ని అనుకరించటానికి శిశువు ప్రయత్నిస్తుంది.

## వయస్సు 10-12 నెలలు.

### సాధారణంగా




- శిశువు ఇతరులవలె నటించటానికి ప్రయత్నించటమే అనుకరణ.
- అది శరీర కదలికలుకావచ్చు, లేదా శబ్దాలుకావచ్చు.
- ఈ విధంగా అర్థవంతమైన మాటలకు కావలసిన సమన్వయాన్ని శిశువు క్రమక్రమంగా సాధిస్తుంది.

### ప్రాముఖ్యత

- అనుకరణ ద్వారా ముఖం, నోటి కండరాలు బలపడతాయి.
- అనుకరణ నైపుణ్యాలు మెరుగుపడ్తాయి.
- భాషణ వ్యవస్థపై పట్టు ఏర్పడుతుంది.
- అర్థవంతమైన మాటలు చెప్పటానికి సహాయపడుతుంది.

## చేయదగిన పని

- చప్పట్లు కొట్టటం, చేతులు పైకెత్తటం, శరీరభాగాల్ని తాకటం, తలను అటు ఇటు తిప్పటం మొ॥ పనుల్ని అనుకరించే కృత్యాలుగా చేయించాలి.
- తర్వాత బుగ్గలు పూరించటం, గాలి బయటికి ఊదటం, పెదాలు అటు ఇటు కదపటం, మొ॥ చేయించండి.
- జంతువులు (కుక్క, పిల్లి మొ॥) అరిచినట్లు అనుకరింప చెయ్యండి.
- శిశువు ఈ కృత్యాలు చేసే సమయంలో శ్రద్ధగా ఉండేటట్లు చూడాలి. అనుకరణ సరిగా ఉండేటట్లు సహాయం చెయ్యండి.

### మాటల ప్రేరేపణ :

శిశువు 'ప' అనగలిగితే 'పా...పా' అని అనిపించండి. శిశువు శ్రద్ధ, అనుకరణ నైపుణ్యం అభివృద్ధి చెందుతాయి, అలాగే శబ్దాలనుండి మాటలు చెప్పేందుకు సహాయపడండి. 15, 16 అంశాల్లోని కృత్యాలు ఒకే సారి గానీ విడివిడిగా గానీ ప్రయత్నించండి.

## అంశం 16 శిశువు అమ్మ, పాప, తాత అనే నిజమైన పదాలు మొట్టమొదటిసారిగా పలుకుతుంది. వయస్సు 10-12 నెలలు.

### సాధారణంగా




- శిశువు ఉపయోగించే అర్థవంతమైన పదం ఏదైనా అదే దాని మొదటి పదం అవుతుంది. ఆ పదాన్ని అవసరమైనపుడు ఉపయోగిస్తూనే ఉంటుంది.
- సాధారణంగా శిశువు ఉచ్చరించే పదం ఒక అక్షరం (హల్లు+అచ్చు శబ్దం) లేక రెండక్షరాలు హల్లు+అచ్చు+హల్లు+అచ్చు శబ్దాలు కలిగి ఉంటాయి.
- శిశువులు మామూలుగా అత్త/తాత/పాప మొదటి పదాలుగా పలుకుతారు.
- శిశువు చెప్పే మాటలు పరిమితమైనవిగా ఉంటాయి. అంటే నల్ల కుక్కను మాత్రమే 'కుక్క'గా తెలుసుకుంటారు. ఇతర రంగుల్లో ఉన్న కుక్కను గుర్తించరు. కొన్ని సందర్భాల్లో ఒక పదాన్ని విస్తృతంగా వాడుతారు. అంటే నాలుగు కాళ్లున్న జంతువులన్నిటిని కుక్కగా సంభోదిస్తారు.


### ప్రాముఖ్యత

- గ్రహించే నైపుణ్యాల్ని మెరుగుపరుస్తుంది.
- కుటుంబ సభ్యుల్ని, వస్తువుల్ని పేరుతో చెప్పటం జరుగుతుంది.
- ముందు ముందు ఉపయోగించే పదాల సముదాయానికి ఇది నాందిగా ఉంటుంది.

## చేయదగిన పని

- శిశువుతో మాట్లాడే ప్రతి వాక్యంలో ఉపయోగించే వస్తువును ప్రత్యేకంగా ఉచ్ఛరించండి.
- ఒకే పదాన్ని తరచుగా చెప్తూ శిశువు దృష్టిలో పడేటట్లు చెయ్యండి.
  ఉదా॥ అన్నం పెట్టే సమయంలో 'అమ్మ నీకు అన్నం తినిపిస్తోంది' అనే వాక్యం చెప్పవచ్చు.

అలాగే





- ఇపుడు రమాకి అకలిగా ఉంది.
- ఇదిగో అమ్మ నీకు అన్నం తెస్తోంది.
- అమ్మ నీకు అన్నం కలుపుతోంది.
- అమ్మ నీకు అన్నం తినిపిస్తోంది.
- అమ్మ నీ పెదాలు తుడుస్తోంది.
- అమ్మ నీకు నీళ్లు తీసుకు వస్తుంది.

అనే పదాలు/వాక్యాలు చెపుతూ ఉండాలి.

తల్లి ఒకే పదాన్ని / వాక్యాన్ని వేర్వేరు కృత్యాల్లో / సందర్భాల్లో ఉపయోగించి వాటిని శిశువు వినేటట్లు చెయ్యాలి. వీలైతే బొమ్మలున్న కార్డుల్ని ఉపయోగిస్తే శిశువు ఆసక్తిగా విని నేర్చుకుంటుంది.

# అంశం 17 వస్తువు పేరు చెప్తే శిశువు దాన్ని చూపిస్తుంది.
## వయస్సు 13-15 నెలలు.

### సాధారణంగా




- ఈ వయస్సులో శిశువులు మొదటి పదాలు నేర్చుకుంటారు.
- సుమారు 15 పదాలు పలుకగలుగుతారు.
- శిశువు తనకు తోచిన శబ్దాలు కాక పెద్దలు పలికే పదాలు పలుకుతుంది.
- అర్థవంతమైన పదాలు ఉపయోగించాలనే అభిప్రాయం అభివృద్ధి చెందటం ప్రారంభమవుతుంది.

### ప్రాముఖ్యత

- గ్రహించే నైపుణ్యాల్ని మెరుగుపరుస్తుంది.
- తరచుగా వాడే వస్తువుల్ని గుర్తించటం.
- ఆ వస్తువుల పేర్లు చెప్పటం.

### చేయదగిన పని

- పరిసరాల్లో ఉండే సాధారణ వస్తువుల దగ్గరకి శిశువుని తీసుకుని వెళ్లి వాటిని చూసేటట్లు చెయ్యండి.
- వాటిని చూపిస్తూ పేర్లను చెప్పండి. వాటిని వర్ణించండి.
- మీరు చెప్తున్నపుడు శిశువు వాటిని తన వేలుతో చూపించేటట్లు చెయ్యండి.

  **ఉదా॥** ఒక బంతిని తీసుకుని దాని రంగు, ఆకారం మొ॥ గురించి చెప్పండి. శిశువు బంతి అని చెప్పటానికి ప్రయత్నిస్తే ఇది బంతి, ఇది ఎర్రగా ఉంది మొ॥ వాక్యాలు మరల మరల చెప్పండి.
- ఇలా మీరు, మీ శిశువు సంభాషణ కొనసాగించండి.
- శిశువు శరీర అవయవాల్ని చెప్తూ అది తన అవయవాల్ని చూపించేందుకు ప్రోత్సహించండి.
- మీ శిశువును వస్తువుల్ని చూడమని చెప్పండి. వేలితో చూపమనండి. ఆ వస్తువుల పేర్లను చెప్పించండి.

# అంశం 18 శిశువు జంతువుల అరుపుల్ని అనుకరిస్తుంది. వయస్సు 13-15 నెలలు.

## సాధారణంగా




- శిశువులు అనుకరించటం ద్వారా నేర్చుకుంటారు. ఇలా ధ్వనిని అనుకరించటం భవిష్యత్తులో భాషాభివృద్ధికి అవసరం.
- పిల్లలు జంతువుల అరుపుల్ని వినటానికి, ఆ ధ్వనుల్ని అనుకరించటానికి ఇష్టపడ్తారు.
- తల్లిదండ్రులు జంతువుల శబ్దాల్ని అనుకరిస్తే శిశువులు చాలా ఆనందపడ్తారు. జంతువుల గురించి వివరించినా సంతోషపడ్తారు.
- ఇది సాధించటానికి శిశువు ముందుగా కొన్ని శబ్ధాల్ని చేసేవరకు ఆగి వాటిని జంతువుల శబ్దాలకు దగ్గరగా ఉండేటట్లు సహాయపడండి.

## ప్రాముఖ్యత


- చలన సమన్వయ గతి పెరుగుతుంది.
- అర్ధవంతమైన మాటలకు కావలసిన సమన్వయాన్ని సాధిస్తారు.

## చేయదగిన పని

- శిశువు బా ఆనే శబ్దం చెయ్యగలిగితే, తల్లి 'అంబా' అనీ, బా... అని ఆవులాగా పలకటం నేర్పాలి. అప్పుడు 'అవును ఆవు అంబా అంటుంది' అని చెప్పాలి.
- జంతువుల బొమ్మలున్న ఒక పుస్తకాన్ని తీసుకోండి. దానిలోని జంతువుల గురించి చెప్తూ ఆ జంతువులు చేసే శబ్దాల్ని అనుకరించండి.
- వీలైతే శిశువుని జంతువుల దగ్గరికి తీసుకుని వెళ్లి వాటితో ఆడుకోనివ్వండి. అలాగే వాటి అరుపుల్ని అనుకరింప చెయ్యండి. వారి ప్రతిస్పందనలను ప్రోత్సహించండి.

## అంశం 19 శిశువు తన శరీరంలోని 4 లేక 5 అవయవాల్ని, 5 లేక ఎక్కువ బొమ్మల్ని గుర్తుపట్టి వేలితో చూపిస్తుంది. వయస్సు 14-16 నెలలు.

### సాధారణంగా




- శిశువుకు తన శరీర అవయవాల పేర్లు చెప్పటం ఒక ఆనందదాయకమైన కృత్యం.
- శిశువులు సాధారణంగా మనం నేర్పకపోయినా శరీర అవయవాల పేర్లు నేర్చుకుంటారు. ఆ పదాల్ని మనం ప్రతిరోజు వారితో మాట్లాడేవే. ఉదా॥ నీ చేతులు కడుక్కో, ముక్కు చీదు.

### ప్రాముఖ్యత


- పదాలు ఎక్కువగా నేర్చుకుంటారు.
- అవసరమయిన సంభాషణ కొనసాగుతుంది.

## చేయదగిన పని

- ఒక అబ్బాయి / అమ్మాయి బొమ్మని తీసుకోండి. దాన్ని శిశువుకి చూపి, దాని అవయవాలు గురించి చెప్పండి. చెయ్యి, కాలు, తల, కడుపు మొ॥.
- అలాగే ఆ అవయవాలు చేసే పనుల్ని ఆసక్తికరంగా చెప్పి శిశువుకి సంతోషం కలిగించండి.
- తర్వాత అవయవం పేరు చెప్తే దాన్ని శిశువు చూపేటట్లు చెయ్యండి.
- కుటుంబంలోని ఇతరులతో కూడా ఇదే కృత్యం చేయించండి.
- పుస్తకాల్లో లేక ఏదైనా ఫోటోలోని వ్యక్తుల్ని, బొమ్మల్ని చూపించి మాట్లాడండి.
- వస్తువుల్ని పేరు చెపితే గుర్తించగలిగిన సమయంలో, ఆ వస్తువుల బొమ్మల్ని చూపి వాటిని వేలితో చూపించేటట్లు చెయ్యండి. లేక వస్తువుల్ని, వాటి బొమ్మల్ని జతచేయించండి.
- వస్తువు లేకున్నా దాని బొమ్మను శిశువు గుర్తించటం చేయించండి. క్రమంగా వస్తువుల సంఖ్యను పెంచుచూ పదాల సంఖ్యను పెంచటానికి ప్రయత్నించండి.

# అంశం 20 శిశువు .....ఏమి చేస్తునాడు?, .....ఎక్కడ వుంది? లాంటి ప్రశ్నలకు జవాబు ఇవ్వగలదు. వయస్సు 16-18 నెలలు.

## సాధారణంగా




- శిశువు 18 నెలలప్పుడు చాలా పదాలు గ్రహించి నేర్చుకుంటుంది. వాటిలో నామవాచకాలు, క్రియలు ఉంటాయి.
- శిశువుకి ఏదైనా జరుగుతున్న కృత్యం చూపి ...ఏమి చేస్తోంది అని అడిగితే శిశువు కొన్ని పదాలు చెప్పి జవాబును సూచించగలదు. ఉదా॥ ఒకమ్మాయి తలదువ్వుకుంటున్నపుడు, రీటా ఏమి చేస్తోంది అని అడిగితే శిశువు దువ్వెన, లేక వెంట్రుకలు అని అంటూ రీటా తలదువ్వుకుంటోంది అని అర్థం వచ్చేటట్లు జవాబు ఇస్తుంది.

## ప్రాముఖ్యత


- పదాల సంఖ్యను 50 దాకా పెంచుతుంది.
- వస్తువుల ఉపయోగం తెలుస్తుంది.
- పదాల అర్థాలు వాటి వినియోగం అభివృద్ధి జరుగుతుంది.

## చేయదగిన పని

- కొన్ని సందర్భాల్లో శిశువు జవాబు ఇవ్వలేకపోతే మీరు సరైన జవాబు నమూనాగా చెప్పి శిశువు నేర్చుకునేటట్లు చెయ్యండి.
- ఎక్కడ...? అనే ప్రశ్నను గదిలోని వస్తువుల గురించి అడగండి. పుస్తకం ఎక్కడ వుంది? అప్పుడు శిశువు పుస్తకాన్ని చూపించవచ్చు లేదా టేబులు మీద ఉందని చెప్పటానికి 'టేబుల్' అని చెప్పవచ్చు.
- శిశువుకి ఒక బొమ్మల పుస్తకాన్ని చూపి ప్రశ్నలు అడిగి సరైన జవాబులు చెప్పించవచ్చు లేదా నేర్పించవచ్చు.

# అంశం 21 శిశువు సుమారుగా 50 పదాలు చెప్పగలదు. వయస్సు 16-18 నెలలు.

## సాధారణంగా




- ఈ వయస్సు వచ్చే సమయానికి శిశువు 50 పదాలవరకు నేర్చుకొంటుంది. తన వ్యవహారిక సంభాషణకు కావల్సిన నామవాచకాలు, క్రియా పదాలు వాటిలో ఉంటాయి.
- శిశువు తన సంభాషణలో ఒంటరి పదాల్ని వాడుతుంది.
- ఉండటం, కనబడకుండాపోవటం, కలిగి ఉండటం, నిరాకరించటం మొ॥ వ్యక్తపరచటానికి శిశువు ఈ 50 పదాల్ని ఉపయోగిస్తుంది.

## ప్రాముఖ్యత

- భావాల్ని ప్రకటించే నైపుణ్యాలు మెరుగుపడుతాయి.
- పదాల సంఖ్య పెరుతుంది.
- వ్యవహారిక సంభాషణ ఉపయోగించటం జరుగుతుంది.

## చేయదగిన పని

- వీలున్నప్పుడు నిజమైన వస్తువులు లేకుంటే బొమ్మలతో శిశువుకి పరిచయం చెయ్యండి. ఒక్కొక్కసారి ఒకొక్కదాన్ని పరిచయం చెయ్యండి.
- వస్తువును వర్ణించండి. దాని ఆకారం, రంగు మొ॥ గురించి మాట్లాడండి.
- భావన తెలుసుకున్న తర్వాత మరిన్ని వస్తువుల్ని పరిచయం చేసి శిశువు యొక్క పదజాలాన్ని వృద్ధి చెయ్యండి.
- శిశువు ఈ పదాలతో సంభాషణ ప్రారంభించటానికి అనువైన సందర్భాలను సృష్టించండి.

## అంశం 22 శిశువు రెండు చిన్నపదాల్ని కలిపి మాట్లాడుతుంది.
### వయస్సు 19-24 నెలలు.

### సాధారణంగా





### చేయదగిన పని

- శిశువుకి కావలసినన్ని పదాలు తెలిసిన తర్వాత దానికి రెండు లేక మూడు పదాల్ని కలిపి ఉపయోగించటం నేర్పవచ్చు.
- అలాంటి పదసముదాయాన్ని నమూనాగా చెప్పి శిశువుకి చెప్పటానికి / అడగటానికి అవకాశం కల్గించండి. దాన్ని చెప్పమని చూడండి.

  **ఉదా॥** శిశువుకి బంతి కావల్సినపుడు బంతిని చూపుతూ 'బంతి' అని అడిగేలా చెయ్యండి.
- అలాగే 'ఓ నీకు ఈ బంతి కావాలి' అనే వాక్యం నమూనాగా నేర్పించండి.
- తర్వాత 'బంతి ఇవ్వు' లేదా 'అమ్మా బంతి' అనేవి చెప్పి శిశువును కూడా చెప్పనివ్వండి.
- క్రమంగా సైగలకు బదులు చిన్న చిన్న పదసముదాయాన్ని ఉపయోగించి తన అవసరాలు తీర్చుకునేటట్లు చెయ్యండి.

# అంశం 23 శిశువు 3 పదాల వాక్యాలు, సరళమైన వాక్యాలు పలుకుతుంది. వయస్సు 19-24 నెలలు.

## సాధారణంగా




- శిశువు చాలా పదాలు నేర్చుకుంటుంది
- ఇప్పుడు శిశువు కర్త, కర్మ, క్రియ ఉండే 3 పదాల వాక్యంతో తన అవసరాల గురించి చెప్పగలదు.

## ప్రాముఖ్యత

- పదాల సంఖ్య త్వరగా పెరుగుతుంది.
- నియతమైన సంభాషణలు ప్రారంభమౌతాయి.
- వాక్య నిర్మాణంలో అభివృద్ధి జరుగుతుంది.

## చేయదగిన పని

- ఈ స్థాయిలో సరళమైన ప్రశ్నలకు శిశువు జవాబునిస్తుంది. ఉదా॥ 'ఎందుకు ఏడుస్తున్నావ్' అని అడిగితే శిశువు 'నీళ్లు' అని చెప్పవచ్చు.
- శిశువుతో మాట్లాడటం, సమాంతర భాషణం, నమూనా, పొడిగించటం మొ॥ పద్ధతులతో శిశువు భాషను అభివృద్ధి చెయ్యవచ్చు. ఉదా॥ శిశువు 'అమ్మా, నీళ్లు' అని అంటే మీరు 'అమ్మా నీళ్లు ఇవ్వు' అని దాని వాక్యాన్ని పొడగించి నేర్పించవచ్చు.

# అంశం 24 శిశువు 4/5 పదాలున్న వాక్యాల్ని ఉపయోగిస్తుంది.
## వయస్సు 25-36 నెలలు.

### సాధారణంగా




- శిశువులకి రెండేళ్లు నిండిన తర్వాత నాలుగు పదాలకు తక్కువలేని వాక్యాలు పలకగలరు.
- ఆ పదాల్ని కలుపుతూ వివిధమైన వ్యాకరణ నిర్మాణాల్ని తయారు చెయ్యటానికి సహాయపడండి.
- శిశువులు ఆజ్ఞలు, వినతులు, ప్రశ్నలు ఉపయోగిస్తారు.

### ప్రాముఖ్యత

- సామాజిక సంభాషణ పెరుగుతుంది.
- వ్యాకరణ అభివృద్ధికి సహాయపడుతుంది.
- వ్యవహారికం అభివృద్ధి చెందటానికి సహాయపడుతుంది.


### చేయదగిన పని

- మూడు / నాలుగు పదాలున్న వాక్యాన్ని శిశువు పలికినపుడు ఆ వాక్యాన్ని పొడిగించండి సహాయపడండి.

ఉదా॥ శిశువు 'నాకు బంతి కావాలి' అని అంటే, 'నీకు పెద్ద ఎర్ర బంతి కావాలా?' అని పొడిగించి చెప్పండి.

# అంశం 25 శిశువు సంక్లిష్టమైన వాక్యాల్ని వాడటం ప్రారంభిస్తుంది. వయస్సు 25-36 నెలలు.

## సాధారణంగా




- శిశువు 2½ సం॥ నుండి 3 సం॥ మధ్య వ్యతిరేక (negative) వాక్యాలు, ప్రశ్నలు ఉపయోగించటం ప్రారంభిస్తుంది.
- అనుభవాలు ఎక్కువ అవుతున్న కొద్దీ పదాలు ఎక్కువగా వాడటం జరుగుతుంది.
- సరళమైన వాక్యాలతో ప్రారంభమై సంక్లిష్టమైన వాక్యాలు వాడటం ప్రారంభిస్తుంది.

## ప్రాముఖ్యత

- ప్రాథమిక సంభాషణ నైపుణ్యాలు ప్రదర్శిస్తారు.
- పదాల వ్యాకరణ అభివృద్ధి కొనసాగుతుంది.
- పదాల అర్థాలు, అభివృద్ధి పెరుగుతుంది.
- వాగ్ధాటి పెరుగుదల కొనసాగుతుంది.

## చేయదగిన పని

- మీరు నమూనా సంక్లిష్టమైన వాక్యాల్ని అందిస్తే శిశువు అలాంటి వాక్యాలు పలకటం నేర్చుకుంటుంది.
- అందుకోసం మీరు చేస్తున్న పనిని గురించి మాట్లాడటం, శిశువు చేస్తున్న పనిని గురించి మాట్లాడడం మొ॥నవి చేయవచ్చు.
- శిశువు మాట్లాడేటప్పుడు సంక్లిష్టమైన వాక్యాల్లో ఏదైనా తప్పులుంటే సరిదిద్దండి.
- తల్లి నమూనా సరళ వాక్యం పలికి దాన్ని సరిచేస్తున్నట్లుగా సంశ్లిష్ట వాక్యాల్ని చెప్పాలి.

**ఉదా॥** 'రాజు చాకును విరగగొట్టాడు' బదులుగా

రాజు చాకును విరగగొట్టి ముక్కల్ని బయటకు విసిరేశాడు అని చెప్పండి.

'రాజు బంతి ఇవ్వు అనే వాక్యం బదులుగా రాజు, టేబుల్ పై ఉన్న పెద్ద ఎర్ర బంతిని ఇవ్వు అని చెప్పండి.

# సాంఘిక పరమైన అంశాలు

# సాంఘిక పరమైన అంశాలు

శిశువులు సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనే సభ్యులుగా ఉండటానికి స్వతసిద్ధంగా ఇష్టపడతారని అనిపిస్తుంది. శిశువులు పుట్టగానే తల్లి గొంతును వినటానికి ఎక్కువ శ్రద్ధ చూపుతారు. వారు సాంఘిక ప్రతిస్పందనలు చెయ్యగలరు. ఉదా॥ నవజాత శిశువు వ్యక్తుల మాటలకు స్పందించి ఆవైపు తలను తిప్పగలదు. ఆ శబ్దం ఎక్కడ నుండి వస్తుందో వెదకటం చెయ్యగలదు. అలాగే స్త్రీ గొంతు వినటానికి ఉత్సాహం చూపుతుంది. అందుకే పాలుతాగే సమయంలో తాగటం ఆపి ఎవరైనా మాట్లాడుతున్నారా అని చూస్తుంది. అంతేకానీ పాలు రుచి గురించి కాదు అని Brazelton అనే శాస్త్రవేత్త 1976లో అన్నారు.

## *I). సాంఘికీకరణ - నిర్వచనం.*

సాంఘికీకరణ అనే ప్రక్రియ ద్వారా నవజాత శిశువు దాని సంస్కృతిలోకి మలచబడుతుంది. దాని ద్వారా శిశువు సంఘంలో చేర్చుకోదగిన వ్యక్తి / సభ్యుడు అవుతుంది. (Smelser & Smelser, 1963).

వ్యక్తులతో కలియటం ద్వారా శిశువులు సాంఘికీకరణం చెందుతారు.

వారి ఏడ్పులు, పట్టుకుని వేళ్లాడటం వంటి ప్రవర్తనలు పెరిగినకొద్దీ పరిపక్వతచెందిన సాంఘిక ప్రవర్తనలుగా మార్పు చెందాలి.

సాంఘిక సమర్థత అంటే శిశువు పరిసరాల్ని, వ్యక్తిగత వనరుల్ని ఉపయోగించి మంచి అభివృద్ధి సాధించగల సామర్థ్యం అని చెప్పవచ్చు (Waters & Sroufe, 1983).

## *II). శిశువు సాంఘిక అభివృద్ధిలో మైలురాళ్లు*

| ప్రవర్తన | వయస్సు (నెలల్లో) |
|---|---|
| తల్లిని చూసి గుర్తించటం | 1 - 2 |
| చిరునవ్వు నవ్వటం | 2–3 |
| బిగ్గరగా నవ్వటం | 3–4 |
| సమవయస్కుల్ని గుర్తించి వారితో కలవటానికి ప్రయత్నించటం. | 3–6 |
| ఎత్తుకోమనేటట్లు చేతులు చాపటం. | 5–6 |
| పీకాబూ ఆట ఆడగలగటం | 5–8 |
| కొత్తవారిని చూసి సిగ్గు పడటం | 8–10 |
| చపాతీలు చేసే ఆట ఆడగలగటం | 9–10 |
| చేతులు చూపుతు బై...బై... చెప్పగలగటం. | 9–10 |
| అడిగితే ఆటబొమ్మ ఇవ్వటం | 11–12 |
| వ్యతిరేకత ప్రారంభమవటం | 18–24 |
| ప్రతిస్పందించే ఆటలు ఆడటం | 24–30 |
| పర్యవేక్షణలో వారి బట్టలు వారే ధరించటం. | 30–36 |

ఒక శిశువు ఉయ్యాల్లో పడుకుని ఉంది. తల్లి దాని ముందుకు వంగి చిరునవ్వు నవ్వుతుంది. శిశువు స్పందనగా చిరునవ్వు నవ్వుతుంది. కాళ్లు చేతులు ఆడిస్తుంది. అలా అప్పుడపుడు కాలు చేతులు ఆడించటం కండరాల కదలికగామారి తల్లి చెప్పే మాటలకు అనుగుణంగా ఉంటాయి. నవజాత శిశువు వెంటనే భావమార్పిడికి స్పందిస్తూ, తాను సంఘంలో 'ఒంటరిని కాదు అని చాటిచెపుతుంది' అని William Condon అనే శాస్త్రవేత్త అన్నారు.

పుట్టినప్పటినుండే శిశువులు సంఘంలో సభ్యులుగా ఉండటం మొదలు పెడ్తారు. అది వారు పుట్టకతో తెచ్చుకున్న నైపుణ్యం. పై ఉదాహరణలో శిశువు ప్రతిస్పందన మాటల్లేని ప్రతిస్పందన. సాంఘిక సంబంధాలను అభివృద్ధి చెయ్యటానికి శిశువుకు ఇలాంటి సాంఘిక ప్రతిస్పందనలు అవసరమౌతాయి.

### *III). సాంఘిక అభివృద్ధిలో భాగాలు*

**శిశువుల సంభాషణ :** శిశువులు ఎన్నో విధాలుగా సంభాషిస్తారు. చురుకుగా, స్తబ్దతగా, శబ్దంతో, నిశ్శబ్దంగా, శబ్దాలు చేస్తూ, ముఖంలో భావాలతో, సైగలతో.

**1. శిశువుగా ఉండటం :** శిశువులు ప్రత్యేక ఆకర్షణ కలిగి ఉంటారు. వారికి కావలసిన శ్రద్ధను ఇతరుల నుండి పొందగలుగుతారు. అది శిశువు జీవించి ఉండటానికి ఉపయోగపడుతుంది. శిశువు, స్థాయిలో పెద్దలు దాని దగ్గర ఉండేటట్లు చేస్తుంది. దానికి కావలసిన అన్ని సేవలు అందేలా చేస్తుంది. ఆహారం ఇవ్వడం, ఆశ్రయం, ఉత్సాహపరచటం. పెద్దల మాటలు, వారి ముఖకవళికలు మొ॥ శిశువుల పంచేంద్రియాల సామర్థ్యాలకు తగినట్లుగా ఉంటాయి. శిశువు, దాని తల్లి మధ్య ఆకర్షణ చాలా దృఢమైనది. అది జీవసంబంధం ద్వారా నిర్ణయింపబడింది.

**2. తదేకంగా చూడటం :** తదేకంగా చూడటం ద్వారా కూడా శిశువులు ఇతరులతో సంభాషిస్తారు. పుట్టిన క్షణం నుండి పెద్దగా, దగ్గరగా ఉన్న ప్రతి వస్తువుని శిశువు చూడగలదు. వారిని దగ్గరగా ఎత్తుకున్నపుడు తమ తల్లిదండ్రుల్ని చూడగలరు. అలాగే పాలుతాగించే సమయంలో తల్లి ముఖం చూసినపుడు సాంఘిక, భావోద్వేగ సంబంధాలు ఏర్పడటానికి అవకాశం దొరుకుతుంది. అలాగే వారిని ఆడించే సమయంలో కూడా అలాంటి అవకాశం వస్తుంది.

### *IV). అభివృద్ధి క్రమం*

- ఆరు వారాల వయస్సులో శిశువు తన కళ్లు బాగా తెరచి తల్లి కళ్లపైకి దృష్టి కేంద్రీకరించగలదు.
- మూడు నెలల వయస్సులో తల్లి కళ్లతో సంబంధం ఏర్పరచుకొని కొన్ని సెకండ్లు చూడగలదు. అలాగే శిశువుకు తల్లితో ఏర్పడే సాన్నిహిత్యం / ఆకర్షణ పెరుగుతుంది.

** పిల్లలు గుడ్డివారైతే తల్లితో సరైన సాన్నిహిత్యం పొందడం కష్టతరమవుతుంది. అలాంటి పిల్లలు సరిగా స్పందించలేరు. ఇలా శిశువులు కళ్ల ద్వారా తల్లిదండ్రులతో ప్రతి స్పందనలు చేస్తుంటారు.*

**3. శిశువు శబ్దాలు చెయ్యటం :** శిశువు శబ్దాలు చేయటం ద్వారా భావమార్పిడికి పాల్పడుతుంది. మొదటి నెలలో శిశువు కూనిరాగాలు తియ్యటం, ఉంగాలాంటి శబ్దం చేస్తుంది. ఈ శబ్దాల్ని శిశువు పాలు తాగిన తర్వాత, నిద్ర లేచిన తర్వాత, ప్రశాంతంగా ఉన్నపుడు, ఎవరైనా ఎత్తుకున్నపుడు చేస్తుంది. శిశువులు వారు వినే శబ్దాల్ని అనుకరిస్తారు. తల్లిదండ్రుల మాటల్ని వచ్చీరాని శబ్దాలుగా అనుకరిస్తారు. ఈ విధంగా తల్లిదండ్రులతో స్పందిస్తారు.

**4. చిరునవ్వు నవ్వటం :** శిశువు మొదటి ప్రవర్తనల్లో ఇది మొట్టమొదటిది. శిశువు మొదటి ఆరునెలల్లో సాంఘిక అభివృద్ధిలో జరిగే ముఖ్యమైన అంశం చిరునవ్వు నవ్వటమే.

***శిశువుల చిరునవ్వులు రెండు రకాలు :***

- పరోక్షంగా
- ప్రత్యక్షంగా

శిశువులు నిద్రపోతున్నపుడు కూడా చిరునవ్వుతో ఉండటం చూస్తాం. దీన్ని పరోక్ష నవ్వుగా చెప్తారు. ఇది శరీర అంతర్గతంగా నియంత్రించబడుతుంది. ఇది కేంద్ర నాడీమండలంలో ఏర్పడే మార్పుల వల్ల జరుగుతుంది. ఆ సమయంలో శిశువు సంతోషంగా ఉందని చెప్పలేము. ఈ నవ్వు పెదాల చివరవరకే పరిమితమై ఉంటుంది.

### అభివృద్ధి క్రమము

శిశువు పుట్టిన మొదటి వారంలో లేదా రెండు వారాల తర్వాత దానితో బిగ్గరగా మాట్లాడినప్పుడు లేదా కడుపు మీద గాలి ఊదినపుడు శిశువు నాడీమండలం ఉద్దీపనకులోనై మరోవిధంగా నవ్వుతుంది. చిన్న నవ్వు 6–8 సెకండ్లలోపే చూడవచ్చు. ఇలాంటి చిరునవ్వులు ప్రత్యక్ష నవ్వులుగా చెప్పవచ్చు. ఇవి మనం ఇచ్చే స్పందనకు ప్రతిస్పందనగా శిశువు నవ్వుతుంది. ఆ స్పందనలు మనం శిశువు శరీరం బయటి నుండి ఇస్తాము కదా!

శిశువు పుట్టిన రెండోవారంలో కళ్లు తెరిచి ఉన్నపుడు చిరునవ్వు నవ్వటం ప్రారంభిస్తారు. పాలు త్రాగిన తర్వాత, మత్తుగా ఉన్నపుడు, మగతగా ఉన్నపుడు ఇలా నవ్వుతారు. అవి యాదృచ్ఛికంగా లేక పెద్దవారు చెప్పే మాటవల్ల కావచ్చు.

శిశువు పుట్టిన మూడోవారంలో మెలుకువగా, శ్రద్ధతో ఉన్నపుడు, నవ్వటం ప్రారంభిస్తారు. ఈ సమయంలో నవ్వు సంపూర్ణంగా ఉండి శిశువు ఆనందాన్ని తెలుపుతాయి. మన తల ఆడిస్తూ కీచుగొంతుతో స్పందన కల్గిస్తే ఇలాంటి నవ్వు ప్రతిస్పందనగా చూడవచ్చు.

నాలుగు లేక ఐదు వారాల సమయంలో నిశ్శబ్దంగా తలలు ఊపినపుడు, ఆకస్మాత్తుగా వస్తువులు కనబడినపుడు లేదా ఏదైన అభినయ ఆటలు ఆడే సమయంలో శిశువు చిరునవ్వులు చిందిస్తుంది. ఈ స్థాయిలో చిరునవ్వు నవ్వటానికి మాటల కంటే దృశ్యాలు ఎక్కువగా ఉపయోగపడతాయి.

ఉల్ఫ్ (Wolff 1963) అనే శాస్త్రజ్ఞుడి ప్రకారం 3–4 వారాల మధ్య మానవ మాటల వల్ల శిశువు నవ్వే మొదటి నవ్వును సాంఘిక నవ్వుకు ప్రారంభంగా చెప్పవచ్చు.

మూడు – ఆరు నెలల మధ్య శిశువులు నవ్వటంలో ఎక్కువ విచక్షణ చూపిస్తారు.

నవ్వులో అభివృద్ధి శిశువుల జ్ఞాన అవగాహన అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది.

**5. బిగ్గరగా నవ్వటం :** శిశువులు 6 వారాలు, 3 నెలల మధ్య నిర్దిష్టంగా నవ్వటం చేస్తారు.

### అభివృద్ధి క్రమం

మొదట్లో శిశువులు చక్కలిగింత పెట్టినపుడు, లేక శబ్దాలకు స్పందిస్తూ నవ్వుతారు.

ఆరు నెలల తర్వాత శిశువులు దృశ్య, సాంఘిక స్పందనలకు నవ్వి ప్రతిస్పందిస్తారు. అలాగే ముఖాన్ని రెండు చేతులతో మూసి గబుక్కని తీసేసి 'బూ' అని అరిచినా (దాగుడు మూతలు), తల్లి తలవెంట్రుకల్ని కదిల్చినా శిశువులు నవ్వుతారు.

శిశువులు తమ రెండవ సంవత్సరంలో తాము పాల్గొనగల కృత్యాల్లో నవ్వుతారు. ఉదా॥ తల్లి నాలుకను బయట పెట్టితే దాన్ని అందుకొనే ప్రయత్నంలో నవ్వుతారు. ఇలా భౌతిక ఉద్దీపనల వల్ల నవ్వటం నుండి అభివృద్ధి చెంది జ్ఞాన అవగాహన వల్ల నవ్వటం మొదలు పెడ్తారు. పిల్లలు తమ పరిసరాలతో చేసే లావాదేవీలు చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. నవ్వుద్వారా పిల్లలు ఉద్రిక్తత తగ్గించుకుంటారు. జ్ఞాన అభివృద్ధికి, భావావేశ పెరుగుదలకు, భావప్రకటనలకి మధ్య ఒక ముఖ్యమైన సంబంధం ఏర్పడుతుంది.

**6. ఏడ్వటం :** ఏడ్వటం అంటే నాడీమండలంలో తీవ్ర ఉత్తేజం ఏర్పడటం. అది ఆకలి, నొప్పి, అనారోగ్యం, అవమానం మొదలైన భయాలు కావొచ్చు శిశువు తన ప్రాణానికి భయం ఏర్పడితే ఏడ్పు అనే సంకల్పిత చర్య ప్రారంభిస్తాడు. పెద్దల నుండి రక్షణ, ప్రతిస్పందనలని ఆకర్షించటానికి పిల్లలు ఏడుస్తారు.

## అభివృద్ధి క్రమం

శిశువులు ఆరు వారాల వరకు ఏడ్వటం ఎక్కువ అవుతూ తర్వాత తగ్గుతుంది. పిల్లలు ఏడ్వటం కొంత వరకు వారి ప్రవర్తన నిర్వహణకు, శారీరక ప్రక్రియలకు అవసరమైనదే.

శిశువులు పెరుగుతున్న కొద్దీ ఏడ్చే విధానంలో మార్పులు జరుగుతాయి. మొదటి ఆరు నెలల్లో పెద్దలు దృష్టిని ఆకర్షించటానికి, తమ భౌతిక, శారీరక అవసరాలు తీరటానికి శిశువులు ఏడుస్తారు.

శిశువులు తాము ఒంటరిగా ఉండాలని చెప్పటానికి కూడా ఏడుస్తారు. అలాగే తమలోని శక్తిని, ఒత్తిడిని బయటకు పంపటానికి కూడా శిశువులు ఏడుస్తారు. ఒక్కోసారి ఎలాంటి కారణం లేకుండానే కొందరు పిల్లలు ఏడుస్తారు. వారి మెదడులో కొన్ని మార్పులు జరిగినప్పుడు కూడా కొందరు శిశువులు 3-12 వారాల వయసులో ఏడుస్తారు. నవ్వటంలాగే ఏడ్వటం కూడా అంతర్గత ఉద్దీపనల నుండి బాహ్య ఉద్దీపనలు, వాటి నియంత్రణ వల్ల జరుగుతుంది. శిశువు పుట్టగానే ఏడ్వటానికి కారణం ఆకలి, వాతావరణం, వేడి లేక చల్లగా ఉండటం లేక మరేదైనా అసౌకర్యం కావచ్చు. వారు పెరుగుతున్న కొద్దీ, బాహ్య కారణాలు పెద్ద శబ్దాలు, భయాన్ని కలిగించే వస్తువులు, ఆట వస్తువులు నచ్చకపోవటం, కొత్త వారంటే భయం, తల్లి కనబడకపోవటం మొ॥ కావచ్చు. ఈ విధంగా జ్ఞానరంగ, భావావేశ కారణాల వల్ల ఏడ్వటం జరుగుతుంది.

**7. సైగలు చెయ్యటం, ముఖ కవళికలు మార్చటం :** శిశువులు చేతులు కాళ్లతో సైగలు చెయ్యటం, ముఖంలో వేర్వేరు కవళికలు చూపుతూ కూడా మనతో సంభాషించినట్లు చేస్తారు. వారి సంతోషం, అసంతృప్తి, కోపం, భయం, ఆశ్చర్యం, దుఃఖం, విసుగు మొ॥ భావాల్ని తెలుపుతారు.

**శిశువు-తల్లి మధ్య స్పందన ప్రతిస్పందనలు :**

శిశువు పుట్టకముందు నుంచే తల్లి-శిశువు మధ్య సంబంధాలు ప్రారంభమవుతాయి. గర్భం నిర్ధారించగానే తల్లిదండ్రులు తమ శిశువు రూపాన్ని ఊహిస్తూ, తమ మధ్య ఎలా ఉంటుందో అని ఆలోచిస్తారు.

శిశువు-తల్లి / సేవకులు మధ్య చక్కని సంబంధాలు ఏర్పడి సమన్వయంతో అన్నీ జరుగుతాయి. ఒకరు ఏదైనా చెప్తున్నపుడు రెండవ వారు పూర్తిగా విన్నతర్వాతనే స్పందించటం జరుగుతుంది.

కొన్ని వారాల వయస్సున్న శిశువులు కూడా తల్లితో దృష్టిని కలిపి చిన్న శబ్దాలు, అవయవ కదలికలు చేస్తారు.

తనకు ఆహారం, సౌకర్యం, శ్రద్ధ అందించే తల్లి ద్వారా శిశువు సాంఘికీకరణ సాధిస్తుంది.

చాలా మంది శిశువుల్లో తల్లే సాంఘిక భావావేశ అనుభవాల్ని కలిగిస్తుంది. ఆ అనుభవాలు శిశువులకు సంతృప్తికరంగాను ప్రోత్సాహకాలుగాను ఉంటాయి. వారిద్దరి మధ్య జరిగే స్పందన, ప్రతి స్పందనలు ఎలాంటివంటే ఎంతోమందిలో శిశువు తల్లిని ప్రత్యేక వ్యక్తిగా గుర్తించగలుగుతుంది.

***V). సమవయస్కులతో సాంఘిక ప్రవర్తన :*** సాంఘికీకరణ ప్రక్రియలో సమవయస్కులతో ప్రతిస్పందిచటం జరుగుతాయి. తోటి పిల్లలతో స్పందించటానికి ఇష్టపడ్తారు. తదేకంగా చూడటం, చిరునవ్వు నవ్వటం, కూ... అనే శబ్దాలు చెయ్యటం మొ॥ ఒకరితో ఒకరు తొందరగానే స్పందిస్తారు. వారి ఇతర నైపుణ్యాలు అభివృద్ధి అయ్యేకొలది వారి స్పందనలు సాంఘికంగా సంక్లిష్టంగా మారుతాయి.

పరిచయం ఉన్న ఇద్దరు శిశువుల మధ్య ఈ స్పందనలు ఎక్కువ తరచుగా జరుగుతాయి. అలాగే పరిచయంలేని స్థలాల్లోకన్నా పరిచయమున్న స్థలాల్లో ఈ స్పందనలు బాగా జరుగుతాయి. ఆట వస్తువులు, బొమ్మలు ఈ స్పందనలపై ప్రభావాన్ని చూపుతాయి.

తల్లులతో గాఢంగా దగ్గరగా ఉండే శిశువులు ఇతర శిశువులతో స్పందించటానికి తయారుగా ఉంటారు. అలాగే సాంఘికంగా సామర్థ్యం కలిగిన తల్లిదండ్రుల పిల్లలు సాంఘికంగా కలిసిపోయే నైపుణ్యం కలిగి ఉంటారు.
ఇలాంటి సాంఘిక అనుభవాలు పిల్లల్లో మంచి పరిణామాలకు దారితీస్తుంది.
ఆకలిని తీర్చే ప్రక్రియ మాత్రమే శిశువును తల్లికి దగ్గరగా చెయ్యదు. హాయిని, సంతోషాన్ని కల్గించే ఇతర విషయాలు కూడా దోహదపడ్తాయి.

### *VI). అనురాగం అభివృద్ధి*

అనురాగం అంటే ఒక వ్యక్తి మరొక వ్యక్తితో ఏర్పరచుకునే ఆప్యాయమైన బంధం.

స్థాయిలు :

1. మొదటి దశ : మొదటి రెండు నెలల వయస్సులో జరుగుతుంది. దీంట్లో శిశువులు వ్యక్తులతోను, నిర్జీవ వస్తువులతోను సాంఘిక, సాంఘికేతర స్పందనలు చేస్తుంటారు.
2. రెండో దశ : శిశువులు తమ చుట్టు ఉన్న వ్యక్తులందరితో సన్నిహితంగా ఉండటానికి ఇష్టపడతారు.
3. మూడో దశ : ఏడో నెల నుండి మొదటి పుట్టినరోజు మధ్య శిశువు ఒక వ్యక్తినే సన్నిహితుడుగా చూస్తుంది. సాధారణంగా తల్లే ఆవ్యక్తి అవుతుంది.
4. నాల్గో దశ : ఇది శిశువు రెండో సంవత్సరంలో జరుగుతుంది. దీంట్లో శిశువు తన తల్లిదండ్రుల ప్రవర్తనను గుర్తించి తనకు కావలసిన సన్నిహిత ఫలితం కోరుకుంటుంది.

### *Ainsworth అనే శాస్త్రజ్ఞుడు క్రింది రకాలైన సన్నిహిత ప్రవర్తనల్ని గుర్తించాడు*

- దృఢమైన సన్నిహితత్వము
- ఒత్తిడిని ఎదుర్కొనే సన్నిహితత్వము
- ఒత్తిడిని తప్పించే సన్నిహితత్వము

## సన్నిహిత ప్రవర్తనల్లో దశలు

| వరుస సంఖ్య | ప్రవర్తన | వయస్సు (వారాలు) | చర్యలు/కృత్యాలు |
|---|---|---|---|
| 1. | ఏడ్వటం | 12 | తల్లికాక ఇతరులు ఎత్తుకున్నపుడు |
| 2. | చిరునవ్వు నవ్వటం | 32 | తల్లిని చూసినపుడు |
| 3. | శబ్దాలు చెయ్యడం | 20 | తల్లి దగ్గరున్నపుడు |
| 4. | దృశ్య-చలన సమన్వయం | 25 | తల్లిని చూడడం ద్వారా అనుసరించటం |
| 5. | వెంటాడటం | 25 | పాకుతూ తల్లిని అనుసరించటం |
| 6. | ఎగబాకటం | 30 | తల్లిపైకి ఎగబాకి ఆమె శరీరాన్ని అన్వేషించటం |
| 7. | ముఖాన్ని మూసివేయటం | 30 | తల్లి ఒడిలో ముఖాన్ని మూసేయటం |
| 8. | తల్లి నుండి పరిసరాల్ని అన్వేషించటం | 33 | తల్లి నుండి దూరంగా వెళ్లి అన్వేషించి వెంటనే తిరిగి వచ్చేస్తుంది. |
| 9. | తల్లిని గట్టిగా పట్టుకోవటం | 33 | అపరిచితులు వచ్చినపుడు, అనారోగ్యం ఉన్నపుడు |
| 10. | చేతులు పైకెత్తటం | 22 | తల్లి కనబడనపుడు చేతులు పైకెత్తటం, శబ్దాలు చెయ్యటం |
| 11. | చప్పట్లు కొట్టటం | 40 | కనబడకుండా ఉండిన తల్లి తిరిగి కనబడినపుడు |
| 12. | తల్లిని చేరుకోవటం | 30 | కనబడకుండా ఉండిన తల్లి తిరిగి కనబడినపుడు |

(Adapted from Ainsworth,1964)

### సన్నిహితత్వం - సాంఘిక అభివృద్ధి

తల్లి సరైన ప్రవర్తన ప్రదర్శిస్తే, శిశువు తర్వాత రోజుల్లో మంచి సాంఘిక సంబంధాల అభివృద్ధిని సాధిస్తుంది. అలాంటి శిశువుల లక్షణాలు

1. తమ పరిసరాల్ని బాగా అన్వేషిస్తారు.
2. తోటివారికి నాయకత్వం వహిస్తారు.
3. సాంఘిక సంఘటనల్లో పాల్గొంటారు.
4. తమ పరిసరాల్లో చురుకుగా పాల్గొంటారు.
5. ఇతరుల దృష్టిని ఆకర్షిస్తారు.
6. వ్యక్తిగత సామర్థ్యాల్ని ప్రదర్శించి తోటివారి ఆమోదం పొందుతారు.

- తన వారితో సన్నిహితం కలిగిన శిశువులు మంచి వ్యక్తులుగా పెరిగి పెద్దవారవుతారు. లేదంటే ఆతృత, అతిగా ఆధారపడే లక్షణం కలవారుగా పెరిగి పరిపక్వత లేనివారుగా అవుతారు.

### VII). సాంఘికంగా సామర్థ్యంగలవాడుగా పెరగటానికి శిశువు సాధించాల్సిన సామర్థ్యాలు

- సంఘం ఆమోదించే విధంగా పెద్దల దృష్టిని ఆకర్షించాలి.
- సరైన సమయంలో ప్రేమ, కోపం ప్రదర్శించాలి.
- తను చేయాల్సిన పని కఠినమైనదయితే పెద్దల సహాయాన్ని తీసుకోవటం.
- తను సాధించిన దానిపై గర్వపడగలగటం.
- పాత్ర పోషణ, ఉత్తుత్తి కృత్యాలు (డాక్టరులాగా ప్రవర్తించటం మొ॥) చెయ్యటం.
- తోటివారిని అనుసరించటం లేదా వారికి నాయకత్వం వహించటం.
- సమవయస్కులతో పోటీపడటం

### VIII). సాంఘిక అభివృద్ధి కల్గించటానికి చేయదగిన కృత్యాలు.

- తల్లిదండ్రులు, ఇతర పెద్దల మంచి ప్రవర్తన.
- కుటుంబ ఆసరా
- కుటుంబ ప్రతిస్పందనలు : కుటుంబంలోని వారు శిశువులతో మంచిగా ఉండటం శిశువుల అవసరాలకు సరిగా స్పందించటం.
- ఇతర పెద్దల సంబంధాలు : తల్లిదండ్రులతో పాటు మరొక పెద్ద వ్యక్తి నుండి శిశువు ప్రేమ అనురాగం పొందటం.
- ఇరుగు పొరుగు వారి ఆదరణ.
- ఇంటి బయట ఆదరించే వాతావరణం ఉండటం.
- ఇంటి బయట ఆదరించే తల్లిదండ్రుల ప్రమేయం, ఆదరణ.
- సమాజం పిల్లల్ని విలువైన వనరుగా చూడటం.
- చిన్న పిల్లలకి ఇంట్లో చిన్న చిన్న పనులు ఒప్పచెప్పటం.
- తల్లిదండ్రులు, ఇతర పెద్దల ప్రవర్తన అనుకరించదగినదిగా ఉండాలి.
- ఉద్దీపన చేసే కృత్యాలు : పిల్లల నైపుణ్యాల్ని పెంచే ఆట వస్తువులు తల్లిదండ్రులు అందివ్వాలి. అలా తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధికి దోహదం కల్గించాలి.

- సమవయస్కుల వారిని పరిశీలించటం : పిల్లలు తోబుట్టువుల్ని, ఇతర సమవయస్కుల వారిని పరిశీలిస్తారు. ఇది కూడా ఒక ముఖ్యమైన కృత్యం.
- వ్యక్తుల మధ్య జరిగే పరిశీలన : తల్లిదండ్రులు పిల్లల సాంఘిక అభివృద్ధికి దోహదం చేసే విధంగా తమ ప్రవర్తనను మలుచుకోవాలి.
- తల్లిదండ్రులు పిల్లలకు వారి కుటుంబ విలువలు, ఆరోగ్య అలవాట్లు, మంచి ఆహారం, విశ్రాంతి, ఆటలకు సంబంధించిన విషయాల్ని నేర్పించాలి.
- సృజనాత్మక కృత్యాలు : తల్లిదండ్రులు పిల్లలకు సంగీతం, చిత్రలేఖనం ఇతర వయసుకు తగిన కృత్యాల్లో ప్రవేశం ప్రతిరోజు కల్గించాలి.
- ఇంట్లో శిశువులకు పర్యవేక్షణ ఉండే సమయం కేటాయించాలి.
- కుటుంబ హద్దులు : శిశువుల ఇష్టాల్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాల్ని మార్చుకోవాలి. అలాగే హద్దుల్ని నిర్ణయించాలి.
- పిల్లల అభివృద్ధిలో తగిన ఆశలు పెట్టుకోవటం : తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధి గురించి కొన్ని ఆశలు పెట్టుకుని తగిన అవకాశాలు కల్పిస్తారు.
- కుటుంబ స్వాభిమానం : శిశువులు స్వాభిమానం అభివృద్ధి చేయటానికి తల్లిదండ్రులు సరైన అవకాశాలు కల్పించి వారి నైపుణ్యాలు, సామర్థ్యాలకు ప్రోత్సాహం కల్గిస్తారు.

# చేయదగిన పనుల వివరాలు

## (అనుబంధం - ఆ లో

ఉన్న విషయాల పట్టికకి అనుగుణంగా రాయబడినది.
(ప్రతి ఒక అంశం గురించి, అందులో శిశువు సాధారణంగా అభివృద్ధి చెందకపోతే చేయాల్సిన పనుల్ని సూచించటం జరిగింది.)

| | |
|---|---|
| | సమస్య వివరణ |
| చేయదగిన పనులు | చేయదగిన పనులు |
| | శిశువుకి దృష్టిలోపం ఉంటే |
| | శిశువుకి శ్రవణలోపం ఉంటే |

# సాంఘిక పరమైన అంశాలు

## అంశం 1 శిశువు ఒక వ్యక్తి ముఖంలోకి కొన్ని క్షణాలు చూస్తుంది.

వయస్సు 0-3 నెలలు.

రంగం : సాన్నిహిత్యం

### సాధారణంగా



శిశువులు వ్యక్తులతో ప్రతిస్పందించటానికి వారిని తదేకంగా చూస్తారు. శిశువులు పుట్టినప్పటి నుండే పెద్దవైన వస్తువులు కంటికి దగ్గరగా ఉంటే వాటిని చూడగలుగుతారు. పిల్లల్ని మన ముఖం దగ్గరగా ఎత్తుకుంటే వారు బాగా చూడగలరు. తల్లి పాలిచ్చే సమయంలో, ఆడించే సమయంలో ఆమె ముఖం, ఆమె చూపులు శిశువుకి మంచి అవకాశాలు కల్గించి సాంఘిక, భావాత్మక సంబంధాలు కలిగించటానికి ఉపయోగపడ్తాయి.

### ప్రాముఖ్యత

- శిశువులు చేసే పనుల్లో ముఖ్యమైనది సాంఘిక సంబంధాలు అభివృద్ధి చెయ్యటం. వ్యక్తుల ముఖాల్లోకి చూడటం జీవితాంతం ఉండే సంబంధాలు నిర్మించటానికి శిశువుకి సహాయపడ్తుంది.

## చేయదగిన పని

- శిశువుని కూర్చుండ బెట్టి తన చుట్టూ ఉన్న వాటిని చూసే అవకాం కల్గించండి. శిశువు ముందు నుంచి అడ్డంగా నడస్తూ అది మిమ్మల్ని అనుసరిస్తూ చూస్తుందా అని గమనించండి.
- శిశువుతో మాట్లాడుతూ చిరునవ్వులు నవ్వండి. లేదా గిలకలాంటి దాంతో శిశువు చూచే ప్రవర్తనకు సహాయపడండి.
- శిశువుకి దగ్గరగా ఉంటూ, మాటలు, చిరునవ్వులతో దాని దృష్టిని ఆకట్టుకోండి. శిశువు ముందునుండి దానివైపే చూస్తు కదలండి. తరచుగా శిశువుని పొగడండి. శిశువు నేర్పును గమనించి కొంచెం దూరంగా కదలండి.
- ఏదైనా ఆటబొమ్మను శిశువు ముందు వ్రేలాడదీసి శిశువుతో మాట్లాడండి.
- శిశువును శాంతపర్చటానికి చిరునవ్వు, నిదానంగా మాట్లాడటం చెయ్యాలి. అలాచేస్తే శిశువు ఒక సాంఘిక స్పందనచేయటం నేర్చుకుంటుంది.

## అంశం 2

## శిశువు తనను ముట్టుకున్నపుడు గానీ తనతో మాట్లాడినపుడు గానీ, గొంతు విన్నపుడు గానీ చిరునవ్వు నవ్వుతుంది.

### వయస్సు 0-3 నెలలు.

### రంగం : సాన్నిహిత్యం

### సాధారణంగా



**చిరునవ్వు నవ్వటం :** శిశువు మొదటి ప్రవర్తనల్లో ఇది మొట్టమొదటిది. శిశువు మొదటి ఆరునెలల్లో సాంఘిక అభివృద్ధిలో జరిగే ముఖ్యమైన అంశం చిరునవ్వు నవ్వటమే. శిశువుల చిరునవ్వులు రెండు రకాలు :

1. పరోక్షంగా
2. ప్రత్యక్షంగా

శిశువులు నిద్రపోతున్నపుడు కూడా చిరునవ్వుతో ఉండటం చూస్తాం. దీన్ని పరోక్ష నవ్వుగా చెప్తారు. ఇది శరీర అంతర్గతంగా నియంత్రించబడుతుంది. ఇది కేంద్ర నాడీమండలంలో ఏర్పడే మార్పుల వల్ల జరుగుతుంది. ఆ సమయంలో శిశువు సంతోషంగా ఉందని చెప్పలేము. ఈ నవ్వు పెదాల చివరవరకే పరిమితమై ఉంటుంది.

శిశువు పుట్టిన మొదటి వారంలో లేదా రెండు వారాల తర్వాత దానితో బిగ్గరగా మాట్లాడినప్పుడు లేదా కడుపు మీద గాలి ఊదినపుడు శిశువు నాడీమండలం ఉద్దీపనకులోనై మరోవిధంగా నవ్వుతుంది. చిన్న నవ్వు 6-8 సెకండ్లలోపే చూడవచ్చు. ఇలాంటి చిరునవ్వులు ప్రత్యక్ష నవ్వులుగా చెప్పవచ్చు. ఇవి మనం ఇచ్చే స్పందనకు ప్రతిస్పందనగా శిశువు నవ్వుతుంది. ఆ స్పందనలు మనం శిశువు శరీరం బయటి నుండి ఇస్తాము కదా!

శిశువులు పుట్టిన రెండోవారంలో కళ్లు తెరిచి ఉన్నపుడు చిరునవ్వు నవ్వటం ప్రారంభిస్తారు. పాలు త్రాగిన తర్వాత, మత్తుగా ఉన్నపుడు, మగతగా ఉన్నపుడు ఇలా నవ్వుతారు. అవి యాదృచ్ఛికంగా లేక పెద్దవారు చెప్పే మాటవల్ల కావచ్చు.

శిశువు పుట్టిన మూడోవారంలో మెలుకువగా, శ్రద్ధతో ఉన్నపుడు, నవ్వటం ప్రారంభిస్తారు. ఈ సమయంలో నవ్వు సంపూర్ణంగా ఉండి శిశువు ఆనందాన్ని తెలుపుతాయి. మన తల ఆడిస్తూ కీచుగొంతుతో స్పందన కల్గిస్తే ఇలాంటి నవ్వు ప్రతిస్పందనగా చూడవచ్చు.

నాలుగు లేక ఐదు వారాల సమయంలో నిశ్శబ్ధంగా తలలు ఊపినపుడు, ఆకస్మాత్తుగా వస్తువులు కనబడినపుడు లేదా ఏదైన అభినయ ఆటలు ఆడే సమయంలో శిశువు చిరునవ్వులు చిందిస్తుంది. ఈ స్థాయిలో చిరునవ్వు నవ్వటానికి మాటల కంటే దృశ్యాలు ఎక్కువగా ఉపయోగపడతాయి.

ఉల్ఫ్ (Wolff 1963) అనే శాస్త్రజ్ఞుడి ప్రకారం 3-4 వారాల మధ్య మన మాటల వల్ల శిశువు నవ్వే మొదటి నవ్వును సాంఘిక నవ్వుకు ప్రారంభంగా చెప్పవచ్చు.

మూడు - ఆరు నెలల మధ్య శిశువులు నవ్వటంలో ఎక్కువ విచక్షణ చూపిస్తారు. నవ్వులో అభివృద్ధి, శిశువుల జ్ఞాన అవగాహనలో అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది.

## ప్రాముఖ్యత

ఈ శబ్దాల ద్వారా శిశువు తన గొంతును ఉపయోగించటానికి ప్రయత్నిస్తుంది. శిశువు తను చేసే కొత్త శబ్దాలు ఇంట్లోని వారిని ఆకర్షిస్తుందని తెలియగానే దాన్ని మరల మరల చేస్తుంది.

## చేయదగిన పని

- శిశువుకి పాలిచ్చేటప్పుడు, బట్ట(లు) మార్చేటప్పుడు, దాన్ని ఎత్తుకునే సమయంలో మృదువుగా మాట్లాడండి. చిరునవ్వులు నవ్వండి.
- కడుపుదగ్గర చక్కిలిగింతలు పెట్టండి. శిశువు చిరునవ్వులు నవ్వటానికి పనికి వస్తుంది.
- శిశువు నవ్వేటప్పుడు మీరు కూడ నవ్వి ప్రతిస్పందించండి.
- ఎత్తుకునే సమయంలో, నిద్రలేచిన తర్వాత, బయటికి వెళ్లే సమయంలో నవ్వు ముఖంతో ఉండండి.
- శిశువు కూర్చున్నపుడు / మేనువాల్చినపుడు దాని ప్రక్క నుండి వెళ్తూ నవ్వుతూ 'నవ్వు బాబు' లేదా 'నవ్వు పాప' అని అనండి.
- శిశువు దగ్గరకు వెళ్లే ప్రతిసారి చిరునవ్వుతో వెళ్లండి. దాని కళ్లలో చూస్తూ చిరునవ్వులు కురిపించండి. అది నవ్వినా, మాట్లాడినా మెచ్చుకోండి.

## చేయదగిన మార్పు

**పిల్లలు దృష్టిలేనివారైతే :** వారితో తరచుగా మాట్లాడండి వీలైనంత ఇంపుగా మాట్లాడండి. పాటలు పాడి వినిపించండి. చిన్న చిన్న శబ్ధాలు చేస్తే వాటిని అనుకరించండి.

## అంశం 3 శిశువు కాళ్లు చేతులు కొట్టుకుంటూ ఆట్లాడుకుంటుంది. వయస్సు 0-3 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

#### సాధారణంగా



శిశువులు వారి కాళ్లు చేతుల్ని ఎన్నో రకాలుగా కదుపుతుంటారు. గర్భంలో ఉన్నపుడు కూడా శిశువులు కాళ్లు చేతులు కదుపుతూ తల్లి గర్భాన్ని తంతుంటారు. ఈ కృత్యం పుట్టిన తర్వాత పెరుగుతున్న కొద్ది నియంత్రణతో కారణయుక్తంగా జరుగుతుంది. మొదట్లో శిశువుకి తను కదిలేచ కాళ్లు, చేతులు, తన శరీరంలో భాగాలన్నిటిని తను నియంత్రించగలదనీ తెలియదు. కాళ్లు చేతులు కదల్చటం వల్ల శిశువుకి శరీరం లోపల కొన్ని భాగాల కదలికల స్మరణ ఏర్పడుతుంది.

#### ప్రాముఖ్యత

కాళ్లు చేతుల కదలికలు భవిష్యత్తులో శిశువు చేసే ఎన్నో కదలికలకు కీలకమవుతాయి. తర్వాత రోజుల్లో శిశువు చేసే దొర్లటం, దోగాడటం, కూర్చోవటం మొ॥ కృత్యాలకు నాంది అవుతుంది.


#### చేయదగిన పని

- శిశువుని వెల్లికిలా పడుకోబెట్టండి. దాని ముఖానికి పైన ఒక బొమ్మను పట్టుకొని కదల్చండి. శిశువు తన దృష్టిని దానిపైకి కేంద్రీకరిస్తుంది. బొమ్మను దగ్గరకు తెస్తే దాన్ని శిశువు తాకుతుంది.
- ఒకవేళ శిశువు చేతులు కదిపి బొమ్మను పట్టుకోటానికి ప్రయత్నం చెయ్యకపోతే తగిన సహాయం చెయ్యండి. శిశువుకి ఆసక్తి కలిగించే వస్తువుల్ని ఉపయోగించండి. శబ్దం చేసే ఆట వస్తువులు వాడితే మంచి ఫలితాలు వస్తాయి.

## అంశం 4 శిశువు నవ్వుతున్న ముఖాన్ని చూస్తే తానుకూడ నవ్వుతుంది. వయస్సు 3-6 నెలలు.

### రంగం : సాన్నిహిత్యం

#### సాధారణంగా



శిశువులు పెద్దలు చిరునవ్వు నవ్వటం చూసి తాము కూడా అలా నవ్వగలరని తెలుసుకుని పెద్దల దృష్టిని ఆకర్షిస్తారు. శిశువులు పుట్టినపుడు 8-12 అంగుళాల దూరంలో ఉన్న వస్తువులు బాగా చూడగలుగుతారు. కాబట్టి వారితో ప్రతిస్పందించే సమయంలో వారికి దగ్గరగా ఉండాలి. ఇలా శిశువుల సాంఘిక ప్రతిస్పందనలు ప్రారంభమవుతాయి.

#### ప్రాముఖ్యత

శిశువు నవ్వటం పెద్దలతో చేసే ప్రతిస్పందనల్లో మొదటి ప్రయత్నం. మళ్లీ మళ్లీ నవ్వటంలో శిశువు తన ఇష్టాయిష్టాల్ని తెలుపుతుంది.

#### చేయదగిన పని

- శిశువుతో ఉన్న సమయాల్లో చిరునవ్వులు చిందించండి. అలాగే దాని కళ్లలో కళ్లు పెట్టి చూడండి. శిశువు నవ్విన ప్రతిసారి మీరుకూడా నవ్వండి.
- శిశువుకి చక్కిలిగింతలు పెట్టి నవ్వించి తిరిగి మీరుకూడా నవ్వులతో ప్రతిస్పందించండి.

#### చేయదగిన మార్పు

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** దానితో ఇంపైన గొంతుతో మాట్లాడండి. పాటలు పాడండి. శిశువు చిన్న చిన్న శబ్దాలు చేస్తే మీరు అనుకరించండి.

## అంశం 5 — శిశువు చక్కిలిగింత, మొ॥ వాటితో ఉద్దీపనలిస్తే నవ్వుతుంది. వయస్సు 3-6 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

#### సాధారణంగా




శిశువులు 6 వారాలు, 3 నెలల మధ్య నవ్వటం ప్రారంభిస్తారు మొదట్లో వారు శారీరక ఉద్దీపనలకు స్పందించి నవ్వుతారు.

ఆరు నెలలు నిండాక శిశువులు దృశ్యాలు, సాంఘిక ఉద్దీపనల వల్ల నవ్వుతారు. ముఖాన్ని చేతులతో కొన్ని క్షణాలు మూసి గబుక్కున తీసి 'భూ....' అన్నపుడు శిశువు వెంట్రుకల్ని కదిపినపుడు కూడా నవ్వుతారు.

#### ప్రాముఖ్యత

సాంఘిక సంజ్ఞల్ని అర్థం చేసుకుని తగిన సాంఘిక స్పందనల్ని చెయ్యటానికి నవ్వు ఉపయోగపడ్తుంది.

#### చేయదగిన పని

- శిశువు పక్కటెముకల దగ్గర, పాదాలు, మెడ మొ॥ స్థానాల్లో చక్కలిగింతలు పెట్టండి. మీరు శిశువుతో నవ్వుతూ మాట్లాడండి. శిశువు నవ్వితే మీరు కూడా నవ్వండి.
- మోకాళ్ల మీద శిశువుని పెట్టుకుని ఆడించండి.
- శిశువు ముఖాన్ని మీ ముఖానికి దగ్గరగా ఉంచి ముఖంపై గాలి వూదండి, చెవిలో ఏదో చెప్పండి. 'బా...బా...' అనీ గిలిగింతల శబ్దం చెయ్యండి. శిశువు నవ్వితే మీరూ నవ్వండి.

#### చేయదగిన మార్పు

**శిశువుకి శ్రవణలోపం ఉంటే :** ప్రతిసారి నవ్వినపుడు మెచ్చుకొనండి.

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** చక్కిలిగింతలు పెట్టవద్దు

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** దాన్ని మోకాలిపై పెట్టి ఊపటంలాంటివి చెయ్యకండి.

# అంశం 6 శిశువు తల్లి ముఖంపై ఉన్న బట్టను లాగేసి ఆనందిస్తుంది. వయస్సు 3-6 నెలలు.

## రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా



శిశువు తన చుట్టు ఉన్న పెద్దల సావధానాన్ని తన కదలికలతో, చేష్టలతో ఆకట్టుకోవటం ఈ వయస్సులో నేర్చుకుంటుంది. ఒకప్పుడు ఆలోచించకుండా చేసినా శిశువు పెద్దల్ని చూసి తన కదలికల్ని ఒక పద్ధతి ప్రకారంగా మలుచుకుంటుంది. శిశువుకి ఆనందం కల్గించటానికి పెద్దలు దాగుడుమూతల ఆట, చప్పట్లు చెయ్యటం చూసి, తనుకూడా పెద్దవారి సావధానాన్ని ఆకట్టుకోవటానికి వాటిని చెయ్యటం మొదలు పెడుతుంది. ఇదంతా శిశువు అనుకరణ ద్వారా నేర్చుకుంటుంది. శిశువు తనను పెంచే వారి నుండి ఆటలు నేర్చుకుంటుంది. ఇతరులతో స్పందించే క్రమంలో ఇది ముఖ్యమైన మొదటి మెట్టు. అలాగే ఇది శిశువు తనకు తానుగా పెద్దలను ఒక కృత్యంలో నిమగ్నమయ్యేటట్లు చేసే ప్రయత్నమవుతుంది.

### ప్రాముఖ్యత

క్రీడల ద్వారా శిశువు ఇతరులతో ఆనందం పంచుకొంటానికి సహాయపడుతుంది.

### చేయదగిన పని

- శిశువు ముఖంపై ఒక మెత్తని బట్టను కప్పండి. తర్వాత శిశువుకి సహాయం చేస్తూ ఆబట్టని తీసేయించండి. అదే సమయంలో మాటలు ఉపయోగించండి. శిశువుని చూస్తూ నవ్వండి.
- మరోసారి శిశువు ముఖాన్ని బట్టతో కప్పివుంచి వెంటనే మాట్లాడండి. అప్పుడు శిశువు తనకు తానుగా తన ముఖం పైనున్న బట్టను లాగెయ్యాలి. తర్వాత శిశువే తన ముఖంపై బట్ట వేసుకునేటట్లు చేసి దాగుడుమూతల ఆట ఆడటం మొదలుపెట్టనివ్వండి.

### చేయదగిన మార్పు


**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** శిశువు చేతితో చెయ్యలేని పనిని తలను ప్రక్కకు తిప్పటం ద్వారా తన ముఖంపై ఉన్న బట్ట తొలగిపోయేటట్లు సహాయం చేసి నేర్పించండి.

అంశం 7

# శిశువు మాట్లాడే వ్యక్తి వైపుకి తిరుగుతుంది.
## వయస్సు 3-6 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా



తమ చుట్టు ఉన్న వ్యక్తుల గురించి, తమ జీవితంలో వారి పాత్ర గురించిన అవగాహన శిశువుల జీవితంలో జరిగే ముఖ్యమైన విషయం. తనకు సేవచేసే వారితో సన్నిహితంగా ఉంటే తనకు రక్షణ ఉంటుంది. అలాగే సాంఘిక ప్రతిస్పందనలు ఏర్పడటం, సాంఘిక నైపుణ్యాలు అభివృద్ధి చెందటం జరిగిన తర్వాత వారి అభ్యాసానికి మూలంగా ఉంటుంది. రెండు నుండి 7 నెలల మధ్య శిశువు ఇతరులతో సన్నిహితంగా ఉండటం ప్రారంభిస్తుంది. దీనికి శిశువు అనుభవాలు, వ్యక్తపరిచే సామర్థ్యం, జ్ఞానేంద్రియాల్ని ఉపయోగించటం చాలా ముఖ్యం. ఇతరులతో సన్నిహితంగా ఉంటూ తన చుట్టు ఉన్న ఇతర జీవులపైనా శిశువుకి ఆసక్తి కలుగుతుంది. అందువల్ల శిశువు సంక్లిష్టమైన ప్రతిస్పందనల్ని ఎక్కువ తరచుగా చేస్తుంది.

### ప్రాముఖ్యత

ఇలా చెయ్యటం వల్ల తల్లిదండ్రులకి శిశువు వినగలదనీ, శబ్దాలకు స్పందిస్తుందని తెలుస్తుంది. వినటం, తర్వాత జరిగే భాషాభివృద్ధికి చాలా ముఖ్యమైన ప్రక్రియ.

శిశువుకి ఇతరులు ఏం మాట్లాడుతున్నారో తెలియకపోయినా, ఆ మాటలపై ఆసక్తి చూపుతూ వారి మాటల నుండి ఎంతో నేర్చుకుంటుంది. నోరు కదలటం ద్వారా శబ్దాలు వస్తాయని, వ్యక్తులు ఏం చేసినా శబ్దంతో ముడిపడి ఉందనీ, శబ్దాల వల్ల ప్రతిస్పందనలు జరుగుతాయని తెలుసుకుంటుంది.

## చేయదగిన పని

- శిశువు ఉన్న గదిలోకి పోగానే, దాన్ని పేరుతో పిలవండి. అది మీ వైపు తిరగ్గానే, చిరునవ్వుతో గుండెకు హత్తుకోండి.
- గంటతో కానీ, గిలకతోగానీ గదిలోని అన్ని భాగాల్లో శబ్దం చెయ్యండి. శబ్దం వైపు శిశువు తిరిగితే మళ్లా నవ్వుతూ గుండెకు హత్తుకోండి.
- రేడియో, టి.వి., టెలిఫోన్ మొ।। శబ్దం చేసినపుడు శిశువు ఆవైపు తిరుగుతుందా అని చూడండి.

## చేయదగిన మార్పు

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** వైకల్యంతో తలను ఒక వైపుకే ఉంచేటట్లయితే ఈ క్రింది విధంగా కూర్చో పెట్టి పై కృత్యాలు చెయ్యండి.


1. శిశువును ఒళ్లో కూర్చో పెట్టుకుని దాని చేతులు రెండు గుండెల మీదికి వచ్చేటట్లు ఉంచండి.
2. శిశువును మీ తొడ మీద కూర్చోపెట్టుకుని దాని ముఖం ముందుకి చూసేటట్లు ఉంచండి.
3. మీ చేతిలో శిశువును కూర్చో పెట్టుకుని అది మామూలుగా తిప్పనివైపు ముఖాన్ని తిప్పి ఉంచండి.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** శిశువు తాకటానికి, స్పృశించటానికి ఏదైనా వస్తువునివ్వండి.

## అంశం 8 — శిశువు అద్దంలోని తన ప్రతిబింబాన్ని తడుతుంది.
### వయస్సు 3-6 నెలలు.

## రంగం : స్వంత ప్రతిబింబం

### సాధారణంగా



### ప్రాముఖ్యత

ఈ ప్రక్రియ శిశువు తనను తాను గుర్తుపట్టటంలో సహాయపడుతుంది.

### చేయదగిన పని

ఏదైనా అద్దం ముందునుంచి వెళ్తున్నపుడు శిశువు ప్రతిబింబాన్ని తప్పకుండా చూపించండి. తనను తాను చూసే అవకాశం కల్పించండి. శిశువు నవ్వితే గుండెకు హత్తుకోండి.

మీ ఒళ్లో శిశువు కూర్చున్నపుడు అద్దంలో దాని ప్రతిబింబాన్ని చూపించండి. నవ్వేటట్లు చెయ్యండి. నవ్వితే గుండెకు హత్తుకోండి.


### చేయదగిన మార్పు

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** తన చేత్తో మీ ముఖాన్ని తర్వాత తన ముఖాన్ని తాకనివ్వండి. ఆ సమయంలో ముఖంలోని భాగాల పేర్లు చెప్పండి. మీ ముఖాన్ని తాకే సమయంలో ఆనందం, కోపం ప్రదర్శించి వాటిని తాకే అవకాశం కల్గించండి.

# అంశం 9 శిశువు తనని ఎత్తుకోమని చెప్పటానికి చేతులు చాచుతుంది.
## వయస్సు 3-6 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

#### సాధారణంగా



నాల్గో నెలలో శిశువు తనని ఎత్తుకోమని చెప్పటానికి ఎన్నో చేస్తుంటుంది. శిశువు మన ముఖాన్ని చూడటం, మనం వెళ్లిపోయే దిక్కుగా చూడటం, మాట్లాడే వ్యక్తిని చూచి చిరునవ్వు నవ్వటం, సంతోషాన్ని ప్రకటించటం, ఆడుకునే సమయంలో నవ్వటం మొదలైనవి మనం గమనించవచ్చు. ఒక రోజులో ఇలా ఎన్నో సంఘటనలు జరుగుతాయి. తల్లిదండ్రులు వాటిని అర్థం చేసుకుని స్పందించాల్సి ఉంటుంది.

అలాగే శిశువుకూడా తల్లి చేసే పనుల్ని అర్థం చేసుకోవటం ప్రారంభిస్తుంది. శిశువు చేసే పని, శబ్దం గ్రహించి తల్లి స్పందిస్తుంది.

శిశువు తన అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తుంది. వాటి ద్వారా శారీరక అనుభవాలు పొందుతుంది. తల్లిదండ్రులు అందుబాటులో ఉండటాన్ని బట్టి శిశువు చర్యలు ఆధారపడి వుంటాయి. పెద్దలు అందుబాటులో ఉండటం పిల్లల అభివృద్ధికి చాలా అవసరం. నాలుగో నెలలో శిశువు తనని ఎత్తుకోమని చెప్పటానికి చేతుల్ని చాచుతుంది.

#### ప్రాముఖ్యత

ఇతరులతో శిశువు భావావేశ బంధనాన్ని ఏర్పరచుకుంటుంది.
తనను ఎత్తుకోమని చెప్పటానికి శిశువు చేతులు చాచుతుంది.
శిశువు సాంఘిక అభివృద్ధికి ఇలాంటి ప్రతిస్పందనలు, సైగలు ముఖ్యమైన ప్రక్రియలు.

## చేయదగిన పని

1. శిశువుని ఎత్తుకునే ముందు చేతులు చాచమని ప్రోత్సహించండి. మీ చేతులు శిశువు దగ్గరకు చాచండి.
2. ఇంట్లోని అందరు శిశువుని ఎత్తుకునే ముందు అలాగే చేసేటట్లు ప్రోత్సహించండి. శిశువుకు చేయి చాచటం అలవాటు చెయ్యాలి.
3. కావల్సివస్తే ఒకరు శిశువు చేతులు చాచిపట్టుకొని మరొకరు దాని ముందు చేతులు చాచి ఎత్తుకొనండి.
4. ముందు శిశువు చేతుల్ని పట్టుకొని ఎత్తి తర్వాత చంకలవద్ద మీ చేతులుంచి ఎత్తుకోండి.
5. మీరు ఎత్తుకొనే సమయంలో శిశువు తన శరీరాన్ని ముందుకు కదిల్చేటట్లు ప్రోత్సహించండి.
6. శిశువు మెడ నిలిచిన తర్వాత శిశువును ఎత్తుకునే ముందు దాని చేతుల్ని పట్టుకుని పైకి లేపండి. కూర్చునే భంగిమకు వచ్చిన తర్వాత పైకెత్తుకోండి.

## చేయదగిన మార్పు


**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** మీరు గదిలో ప్రవేశించగానే మీ గొంతులు గుర్తించి శిశువు చిన్న శబ్దాలు చేస్తూ మీ వైపుకి తిరగడం నేర్చుకుంటుంది.

## అంశం 10 శిశువు తల్లిగొంతు వినిన వెంటనే ఆవైపు తిరుగుతుంది.

వయస్సు 3-7 నెలలు.

### రంగం : **సాంఘిక క్రీడ**

#### సాధారణంగా



శిశువులు పుట్టుకతోనే వేర్వేరు శబ్దాల్ని గుర్తించే నైపుణ్యం కలిగి ఉంటారు. శిశువు పుట్టిన కొన్ని రోజుల్లోనే మనమాటలు, ఇతర శబ్దాలకు స్పందిస్తుంది.

పుట్టినప్పుడు శిశువులు ఆడవారి గొంతులను, వారి మాటలు ఇష్టపడతారు. మరో కొన్ని వారాల్లో ఇతరుల గొంతుల్లో తల్లి గొంతును గుర్తించగలరు. అంటే శిశువు తల్లి ఆకారం, రూపంతో ఆమె గొంతును కూడా గుర్తుపడుతుంది. శిశువు తల్లితో సన్నిహితంగా ఉంటుందని ఈ ప్రవర్తన మనకు తెలుపుతుంది.

శిశువు తల్లిని చూడటం ద్వారా, ఆమె కదలికల్ని అనుసరించటం ద్వారా, ఆమె గొంతు గుర్తుపట్టటం ద్వారా ఆమెతో భావోద్వేగ బంధాన్ని ఏర్పరచుకుంటుంది. శిశువులు తమ జ్ఞానేంద్రియాలతో పరిసరాల్ని అన్వేషిస్తారు. అందులో వినటం చాలా ముఖ్యమైనది. వినటం ద్వారా శిశువు ఇతరులను, తన తల్లిని, వస్తువుల్ని గుర్తించగలుగుతుంది.

## ప్రాముఖ్యత

ఈ దశలో శిశువు తన జ్ఞానేంద్రియాల్ని ఉపయోగించటం నేర్చుకుంటుంది. అలా తన పోషకుల్ని, తర్వాత పోషకుల నుండి అపరిచితుల్ని గుర్తిస్తుంది. దీని వల్ల సన్నిహితత్వం పొందగలుగుతుంది.

### చేయదగిన పని

- గదిలోకి ప్రవేశించగానే శిశువును పేరుతో పిలవండి. మీవైపు తిరిగితే దాన్ని చిరునవ్వుతో హృదయానికి హత్తుకొని ముద్దాడండి.
- గంటకొట్టటం, గిలకలాంటి వస్తువుతో గదిలోని వేర్వేరు భాగాల్లో శబ్దం చెయ్యండి. ఆవైపు శిశువు తిరిగితే దానికి తగిన ప్రోత్సాహం, నవ్వటం, హృదయానికి హత్తుకోవటం చేయండి.
- ఇంట్లో శబ్దం చేసే వస్తువులు రేడియో, టి.వి., పని చేస్తున్నపుడు అవి ఉన్న వైపు శిశువు చూస్తుందా అని గమనించండి.

### చేయదగిన మార్పు

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** దాన్ని మీ ఒళ్లో కూర్చో పెట్టుకుని వేరొకరిని పైవిధంగా శబ్దం చెయ్యమనండి.

a). అలాగే శిశువు మోకాళ్లు, ఛాతి దగ్గరకు చేర్చి పట్టుకుని కూర్చో పెట్టండి. తర్వాత శబ్దాలు చెయ్యండి.

b). లేదా ముఖం ముందుకు పెట్టి, చేతులు ముందుకు చాచి మీ మోకాలిపై కూర్చోపెట్టి శబ్దాలు వినిపించండి.

c). శిశువు మామూలుగా చూడని వైపు (అంగవైకల్యం వల్ల) తిరిగే విధంగా శబ్దం చెయ్యండి.


**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** వస్తువునేదైనా శిశువు చేతికిచ్చి దాన్ని తాకటానికి, స్పృశించటానికి వీలుకలిగించండి. అపుడు వస్తువు వైపు తిరిగితే దానికి తగిన ప్రోత్సాహం ఇవ్వండి.

# అంశం 11 వేరే పిల్లలు దాగుడుమూతల ఆట ఆడటం చూసినపుడు శిశువు నవ్వుతుంది. వయస్సు 6-9 నెలలు.

## రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా

శిశువు సంతోషంగా ఉన్నపుడు తన సంతోషాన్ని చిరునవ్వుతో లేదా బిగ్గరగా నవ్వటం ద్వారా వ్యక్తపరుస్తుంది. ఆరు నుండి 12 నెలల్లో శిశువులు వారు చూసే ఉద్దీపనలు, సాంఘిక ఉద్దీపనలకు స్పందించి నవ్వుతారు. ఇతర పిల్లలు దాగుడుమూతలు (ముఖాన్ని కొంతసేపు రెండు చేతులతో మూసి, గబుక్కున ముఖాన్ని చూపిస్తూ 'భూ...' అని అరవటం) ఆట ఆడితే శిశువులు నవ్వుతారు. అలాగే తల్లి ముఖాన్ని చిత్రంగా పెడితే నవ్వుతారు. శిశువుకి ఒక సంవత్సరం పూర్తి అయిన తర్వాత తాను పాల్గొనే కృత్యాల్లో నవ్వుతారు. ఉదా॥ తల్లి నోటి బయట పెట్టిన నాలుకను అందుకున్నపుడు పెద్దలు ముఖంపై వేసుకున్న బట్టను లాగేసేటపుడు బాగా నవ్వుతారు. ఈ విధంగా శిశువు శారీరక స్పందనలకు, జ్ఞానరంగంలో కలిగే స్పందనలకు నవ్వుతారు.



### ప్రాముఖ్యత

సాంఘిక పరిచయాలు ప్రారంభించటానికి సహాయపడ్తుంది.

### చేయదగిన పని

- దాగుడుమూతల ఆట, ఇతర కృత్యాలున్న ఆటలు శిశువు ముందు ఆడండి. వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సహించండి.
- శిశువు ముఖంపై ఒక బట్టవేసి, ఒక్కసారిగా లాగేయండి 'పాప ఎక్కడుంది' అంటూ ఇలా కొన్ని సార్లు చేశాక శిశువు తనే ఆ బట్టను లాగేయటం నేర్చుకుంటుంది.
- మీరు కూడా మీ ముఖంపై బట్ట వేసుకుని దాన్ని లాగమని శిశువుకి చెప్పండి. అలా చేస్తే ముద్దాడండి.

### చేయదగిన మార్పు


**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** దాగుడుమూతల ఆటను దాగుడు మూతలాగా ఆడండి. దాక్కున్న వ్యక్తి ఉండే చోటు వైపు తిరిగితే మీరు నవ్వి శిశువు నవ్వేటట్లు చెయ్యండి. దానికి తగిన ప్రోత్సాహం ఇవ్వండి.

# అంశం 12 మన చేతిలో ఉన్న ఆట వస్తువును శిశువు చూపిస్తుంది.

## వయస్సు 6-9 నెలలు.

## రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా



నాలుగు-ఐదు నెలల మధ్య శిశువు మరో శిశువును చూసి చిరునవ్వు నవ్వుతుంది. వేరే శిశువు ఏడుస్తున్నపుడు ఆసక్తి చూపుతుంది. ఆరు-ఎనిమిది నెలల మధ్య శిశువుల మధ్య స్నేహ పూరితమైన పరిచయాలు మొదలవుతాయి. అందులో భాగంగా వారు ఒకరినొకరు చూడటం, దగ్గరకి వెళ్లటం, ముట్టుకోవటం చేస్తారు.

తొమ్మిది-13 నెలల మధ్య ఇతర శిశువుల్ని గమనించి వారి ప్రవర్తన, మాటలు అనుకరిస్తారు. అపుడు ఒకరి ఆట వస్తువుల్ని మరొకరు వాడుకోవటం మొట్ట మొదటిసారిగా జరుగుతుంది. శిశువు ఆట వస్తువుని తీసుకుంటే శిశువులకు సాధారణంగా కోపం వస్తుంది.

శిశువు రెండో సంవత్సరంలో సాంఘిక ప్రతిస్పందనలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. పదమూడు-పద్దెనిమిది నెలల్లో శిశువులు అనుకరణ ద్వారా చిరునవ్వులు చిందించటం, బిగ్గరగా నవ్వటం చేస్తారు.

ఒకరితో ఒకరు సంబంధాలు స్థాపించటానికి ఒకరి ఆటవస్తువులు మరొకరు వాడుకోవటం ప్రారంభిస్తారు.

## ప్రాముఖ్యత

సమవయస్కులతో సంబంధాలకు సహాయపడుతుంది. సైగలద్వారా ప్రతిస్పందనలు చేస్తారు. సైగలద్వారా శిశువు తన భావాల్ని తెలుపుతుంది.

### చేయదగిన పని

- శిశువు ఏదైనా ఆట వస్తువుతో ఆడుతున్నపుడు మీ చేతిని దాని ముందు పెట్టి ఆ ఆట వస్తువును మీకు చూపమని చెప్పండి. అపుడు శిశువు ఆటవస్తువును చూపి దాన్ని మీకు ఇవ్వటానికి వ్యతిరేకిస్తే మరో కృత్యానికి వెళ్లండి.
- శిశువుని మీకు ఏదైనా వస్తువును ఇమ్మని అడగండి. మీ చెయ్యి ముందుకు చాచండి, శిశువు ఒక వస్తువుని మీకు ఇస్తున్నట్లు చూపి మీకు ఇవ్వకపోయినా శిశువుని అభినందించండి.

### చేయదగిని మార్పు


**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** అది ఏదైనా ఆట వస్తువుతో ఆడుకుంటున్నపుడు శిశువు చెయ్యితాకి ఆ ఆటవస్తువును చూపమని చెప్పండి.

## అంశం 13

## శిశువు ఆటవస్తువులతో ఆడుకుంటుంది. వాటితో శబ్దాలు చేస్తుంది. (గ్లాసు, గిలక, చెంచా మొ॥). వాటిని చూస్తుంది. అటు ఇటు తిప్పి చూస్తుంది. వాటి భాగాలను పరిశీలిస్తుంది. వయస్సు 6-9 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా




శిశువులు తమ స్పర్శ జ్ఞానాన్ని ఉపయోగించి ఆహారం, వస్తువుల లక్షణాలని కనిపెడుతుంటారు. వారి ప్రపంచంలోని వస్తువులన్నిటిని గురించిన జ్ఞాన సమాచారాన్ని తెలుసుకోటానికి స్పర్శించటం వాటిని ఉపయోగించటం చేస్తుంటారు.

### ప్రాముఖ్యత

శిశువు అన్వేషణ ఉపయోగించటం ద్వారా ఆనందం పొందటమేకాక వస్తువుల గురించిన విషయాలు తెలుసుకుంటారు. వస్తువులు ఎలా పని చేస్తాయో తెలుసుకోటానికి ప్రయత్నిస్తారు.


### చేయదగిన పని

- శిశువుకి ఒక గిలక లేక అలాటిదే మరో ఆటవస్తువు ఇవ్వండి. శిశువు దాన్ని తన చేతిలోకి తీసుకుని దాన్ని అటు ఇటు పరిశీలిస్తే తగిన ప్రోత్సాహం ఇవ్వండి.
- అలాగే ఏదైనా వస్తువుని శిశువు చేతిలో పెట్టండి. దాని ప్రతిస్పందన గమనించండి. దాన్ని క్రిందపడేస్తే తిరిగి చేతిలో పెట్టండి లేదా మరో ఆకారం, కొలత, బరువు గల వస్తువు ఇవ్వండి. ఆ వస్తువును తన వేళ్లను వంచి కొన్ని సెకండ్లు (10) పట్టుకుంటుందేమో గమనించండి.
- శిశువుకి సేవలందించే సమయంలో చిన్న చిన్న వస్తువులు దాని చేతికి అందించి పట్టుకోమని చెప్పండి.
- వస్తువుల్ని పట్టుకోకపోతే పట్టుకోటానికి సహాయం చెయ్యండి. తర్వాత స్వతంత్రంగా వస్తువుల్ని పట్టుకునేటట్లు చెయ్యండి.

## అంశం 14 శిశువు చప్పట్లు కొడుతుంది, చేతులు ఊపుతూ బై...బై... చెప్తుంది. వయస్సు 6-9 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

#### సాధారణంగా




ఏడు నుండి 9 నెలల వయసులో శిశువు మన శబ్దాల్ని, మాటల్ని, సరళమైన కృత్యాల్ని, సైగల్ని అనుకరించటానికి ప్రయత్నిస్తుంది.

#### ప్రాముఖ్యత

సాంఘిక ప్రవర్తన, ప్రతిస్పందించటం సాంఘికీకరణ మొ॥ ఏర్పడటానికి, ఈ కృత్యం సహాయపడ్తుంది.


## చేయదగిన పని


- శిశువు ఏదైనా మంచి పని చేస్తే మనమే చప్పట్లు కొట్టి మార్గదర్శనం కల్గించాలి. అన్నం తిన్న తర్వాత, ఇతర సందర్భాల్లో శిశువు అనుకరించటానికి దాని చేతులను పట్టుకుని చప్పట్లు కొట్టించండి.
- చిన్న పద్యం (rhyme), పాట చెప్పండి. దానిలోని పనులు నటిస్తూ శిశువు చేసేటట్లు సహాయం చెయ్యండి. చప్పట్లు కొట్టేందుకు ప్రోత్సహించండి. చేతులు పట్టుకుని చూపండి. అనుకరణ చెయ్యటం నేర్చుకొనగానే మీ సహాయం తగ్గించండి. శిశువుని చప్పట్లు చరిచి మెచ్చుకొని ప్రోత్సహించండి.
- కుటుంబ సభ్యులు బయటికి వెళ్లే సమయంలో శిశువుకి బై...బై... చెప్పండి.
- శిశువుకి బై...బై... ఎలా సైగ చేసి చెప్పాలో దాని చెయ్యి పట్టుకుని ఊపి నేర్పించండి.
- క్రమంగా మీ సహాయాన్ని తగ్గించండి.
- సరిగా చెప్పిన / చేసిన ప్రతిసారి ప్రోత్సాహం ఇవ్వండి. గుండెకు హత్తుకోవటం, మొ॥.
- దాగుడుమూతల ఆట ఆడండి.

## అంశం 15 శిశువు ఏదైనా వస్తువును పెద్దవారికి ఇచ్చినట్లు చేస్తుంది కానీ పూర్తిగా ఇచ్చివేయదు. వయస్సు 9-12 నెలలు.

రంగం : స్వాతంత్ర్యం

### సాధారణంగా






### ప్రాముఖ్యత

శిశువు తన వస్తువుల్ని కాపాడుకొనేందుకు ఈ ప్రక్రియ సహాయపడుతుంది. అలాగే తన వస్తువుల్ని గుర్తించటాన్ని, గౌరవించటాన్ని ఈ ప్రక్రియ బోధిస్తుంది.

## చేయదగిన పని

- భోజనం చేసే సమయంలో మీప్లేటు నుండి శిశువుకి శిశువు ప్లేటు నుండి మీరు ఆహారాన్ని అందించుకోండి.
- శిశువు ఆట వస్తువుతో ఆడుతున్నపుడు దాన్ని మీకు ఇవ్వమని అడగండి. ఇస్తే తీసుకుని తిరిగి శిశువుకి ఇచ్చెయ్యండి.
- శిశువుని మీకు ఏదైనా వస్తువు ఇమ్మని అడగండి. మీ చెయ్యి ముందుకు చాచండి. దాన్ని తీసుకుని వెంటనే తిరిగి ఇచ్చెయ్యండి.

## చేయదగిన మార్పు

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** శిశువులు పట్టుకున్న వస్తువును వదలలేరు. అలాంటి శిశువులకు సున్నితంగా సహాయం చేసి వస్తువును తీసుకోండి.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** వస్తువుని పట్టుకోవటం, వదిలిపెట్టటం జాగ్రత్తగా నేర్పించండి.

## అంశం 16 శిశువు బొమ్మను, జంతువుని హృదయానికి హత్తుకుంటుంది.
### వయస్సు 9-12 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

#### సాధారణంగా



శిశువులు తమ భావాల్ని కృత్యాలు, మాటల ద్వారా తెలపటం నేర్చుకుంటారు.

#### ప్రాముఖ్యత

శిశువు భావావేశ బంధాలు ఏర్పరచటానికి, భావాలను మాటలద్వారా చెప్పటానికి సహాయపడ్తుంది.


#### చేయదగిన పని

- శిశువు చేసే ప్రతి మంచిపని / ప్రవర్తనకు ప్రేమ ద్వారా ప్రోత్సాహం అందించండి.
- శిశువు మీ దగ్గరకు ప్రేమ, శ్రద్ధకై వచ్చినపుడు మీరు ప్రేమతో స్పందించండి.
- మీ శిశువుకి ఏదైనా మెత్తని బొమ్మ (టెడిబెయర్ లాటింది) ఉంటే, దాన్ని తీసుకుని మృదువుగా తట్టటం, హృదయానికి హత్తుకొనటం లాంటివి చేసి మీ ప్రేమ ప్రదర్శించి శిశువు కూడా అలా చేసేటట్లు ప్రోత్సహించండి.
- శిశువుని నిద్ర పుచ్చటానికి ముందు కుటుంబ సభ్యులకు ముద్దులు, ఆలింగనాలు ఇవ్వటం మొ॥ చెయ్యండి. అలాగే శిశువును కూడా వారికి ముద్దులివ్వమని చెప్పండి. (గుడ్‌నైట్ చెప్పినట్లు) అలా ప్రతిరోజు చెయ్యండి.
- మీరు బొమ్మను ఆలింగనాలు చేయటాన్ని శిశువు అనుకరించేటట్లు చెయ్యండి. బొమ్మ మీద మీరు ప్రేమ చూపించినట్లు శిశువును కూడా చూపమని ప్రోత్సహించండి.
- బొమ్మను శిశువుకి ఇచ్చి జాగ్రత్తగా చూసుకోమని చెప్పండి. బొమ్మను ఉయ్యాల్లో వేసి నిద్రపుచ్చటం, పాట పాడటం, నాన్న దగ్గరకి తీసుకు వెళ్లడం మొదలైనవి శిశువుచే చేయించాలి.
- మీరు మీ శిశువుకి గుడ్‌నైట్ చెప్పి ముద్దాడినపుడు తన బొమ్మను కూడా ముద్దాడమని చెప్పండి.

# అంశం 17 శిశువు అడిగితే తనదగ్గర ఉన్న వస్తువు ఇచ్చేస్తుంది.
## వయస్సు 9-12 నెలలు.

## రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా



### ప్రాముఖ్యత

శిశువు జట్టు కృత్యాల్లో పాల్గొనటానికి, ఇతరులతో వస్తువులు కలిసి ఉపయోగించటం నేర్చుకోటానికి సహాయపడుతుంది. ఇతరులతో ప్రతిస్పందించటానికి సహాయపడుతుంది.


### చేయదగిన పని

- వస్తువును ఎలా అందివ్వాలో శిశువు చెయ్యి పట్టుకుని నేర్పించండి.
- శిశువుకి ఇష్టమైన ఆటవస్తువును తీసుకోవటం తిరిగి ఇవ్వడం లాంటి ఆటను ఆడండి. ఆ వస్తువు తనకు తిరిగి వస్తుందనే నమ్మకం కల్గించండి. మొదట్లో వస్తువును మీవద్ద ఎక్కువసేపు ఉంచుకోకండి. దాన్ని శిశువు చూపుల్లోనే ఉండేటట్లు చెయ్యండి.
- శిశువు ఏదైనా తింటున్నపుడు, "నాన్నకి ఇవ్వు" అనండి. అలాగే "నాకు ఇవ్వు" అని చేతినిగానీ నోటినిగానీ శిశువు దగ్గరకి తీసుకు వెళ్లండి. అవసరమయితే దాని చేయి పట్టుకుని చూపండి. అలా తినే వస్తువు మీరు చెప్పినట్లు చేస్తే నవ్వుతూ పొగడండి.
- ఏదైనా వస్తువుని శిశువు చేతిలో పెట్టండి. "నాకు ఇవ్వు" అని చెప్పండి. అవసరమైతే సహాయం చెయ్యండి.
- మ్యూజిక్ ఇచ్చే ఆటవస్తువును తీసుకుని దాని స్ప్రింగ్‌ను ఎలా తిప్పితే అది పని చేస్తుందో చూపండి.
- ఆ ఆటవస్తువుని శిశువుకి ఇచ్చెయ్యండి. ఆ విధంగా ఆటవస్తువును ఉమ్మడిగా ఉపయోగించవచ్చని శిశువుకి తెలుస్తుంది.
- "నాకు ఇవ్వు" అనే ఆట ఆడండి. శిశువు సరిగా చేస్తే చప్పట్లతో ఉత్సాహపర్చండి.

# అంశం 18 శిశువు ఇతర పిల్లలతో మాటల ద్వారా, కృత్యాల ద్వారా స్పందిస్తుంది. వయస్సు 12-15 నెలలు.

## రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా



పన్నెండు నెలలు రాగానే శిశువు 'వద్దు' అని చెప్పినపుడు తాను చేస్తున్న పనిని ఆపేస్తుంది. వారికి 15 నెలలు నిండగానే పెద్దలతో ఉండటానికి, వారిని అనుకరించటానికి ఆసక్తి చూపిస్తారు.

### ప్రాముఖ్యత

శిశువు జట్టులో ఉన్నపుడు పాటించాల్సిన ప్రమాణాలు, సమవయస్కులతో కలిసిపోవటం మొ॥ వాటికి సహాయపడుతుంది. సరళమైన మాటలతో సంభాషించటం మెరుగుపడుతుంది. దాని ద్వారా జట్టులోని వారి ఆమోదం శిశువులు పొందగలుగుతారు.

### చేయదగిన పని

- శిశువు సమవయస్కులతో కలిసి ఉండే అవకాశాలు కల్పించండి.
- జట్టు కృత్యాల్లో పాల్గొనేటట్లు చెయ్యండి. వారు పాటించాల్సిన సరళమైన సూచనలు ఇవ్వండి ఉదా॥ ఉమ్మడి వస్తువుల్ని తిరిగి ఇచ్చి వెయ్యడం.

# అంశం 19 శిశువు దైనందిన కృత్యాల్ని ఇంట్లోని పనుల్ని అనుకరిస్తుంది. వయస్సు 12-15 నెలలు.

## రంగం : సహకారం

### సాధారణంగా



పెద్దలు చేసే పనుల్ని అనుకరించటం వల్ల శిశువులు పెద్దవారితో కలిసిపోయి తాను భవిష్యత్తులో చేయబోయె పనులకు కావలసిన శిక్షణ పొందుతారు.

### ప్రాముఖ్యత

సంఘం ఆమోదించిన ప్రవర్తనను నేర్చుకోటానికి సహాయపడుతుంది.
శిశువు నిర్దిష్టమైన పాత్రలు అనుసరించటానికి సహాయపడుతుంది.


### చేయదగిన పని

- ఆటల రూపంలో ఇంట్లోని వస్తువులు ఎక్కడ ఉంచుతారో శిశువుకి నేర్పించండి.
- శిశువు ఆట వస్తువుల్ని ఒక పెద్ద పెట్టెలో ఉంచేటట్లు ప్రోత్సహించండి.
- శిశువు మీ సామాన్లు తీసుకు వెళ్లేందుకు సహాయపడేలా చెయ్యండి. వాటిని ఎక్కడ పెట్టాలో చూపండి.
- శిశువు సహాయపడినపుడు, ప్రయత్నించినపుడు మెచ్చుకొనండి.
- మామూలుగా చేసే పనులు పరిచయమైన తర్వాత, చిన్న చిన్న పనులు చెయ్యమని చెప్పండి.
- ఉతికిన బట్టలు మీరు మడిచిపెట్టే సమయంలో కొంత సమయం సహాయం చెయ్యమని చెప్పండి. అలా సహాయం చేస్తే పొగడండి.
- ప్లాస్టిక్ టబ్బులు, పాత్రలు శుభ్రం చేసే సమయంలో, శిశువుని సహాయం చేయమని చెప్పండి.
- వంటగదిలో పగలని పాత్రల్ని కడిగే స్థలంలో (సింకులో) పెట్టమని చెప్పండి. సహాయం చేసినందుకు శిశువుని పొగడండి.

## అంశం 20 శిశువు తన బొమ్మల్ని పెద్దవారికి ఇచ్చేస్తుంది.
### వయస్సు 12-15 నెలలు.

### రంగం : సహకారం

#### సాధారణంగా



పిల్లలంతా వారి ఆటవస్తువుల్ని ప్రాణంగా చూచుకుంటారు. వాటిని వదులుకోవటానికి ఇష్టపడరు. కానీ క్రమంగా ఆడుకునే సమయంలో ఆట వస్తువుల్ని పంచుకోవటం, సహకరించుకోవటం కుటుంబ బయటి వ్యక్తులతో మంచిగా ప్రవర్తించటం నేర్చుకుంటారు.

#### ప్రాముఖ్యత

ఇతరులతో ప్రతిస్పందించటం, సాంఘికీకరణ, నిబంధనల్ని పాటించటం మొ॥ మంచి అలవాట్లకు దారి తీస్తుంది.

#### చేయదగిన పని

- అన్నంతినే సమయంలో మీకొక ముద్ద / ముక్క ఇవ్వమని అడగండి. మీ ప్లేటులోని అన్నం శిశువుకి, శిశువు ప్లేటులోని అన్న కొంచెం మీరు తీసుకోండి.
- శిశువు ఏదైన ఆటవస్తువుతో ఆడుతున్నపుడు మీ చెయ్యి చాచి దాన్ని ఇమ్మని అడగండి. ఇస్తే తీసుకుని తిరిగి ఇచ్చెయ్యండి.
- ముందుగా శిశువుని ఏదైనా ఇమ్మని అడగండి. మీ చెయ్యి చాచండి. బహుమతిగా ఆ వస్తువుని తిరిగి శిశువుకి ఇచ్చేయండి.

#### చేయదగిన మార్పు

**శిశువు అంగవైకల్యం ఉంటే :** పట్టుకున్న వస్తువు వదిలిపెట్టలేదు. మృదువుగా శిశువు వస్తువును వదిలేసేటట్లు సహాయపడండి.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** వస్తువుని పట్టుకోవటం, వదిలిపెట్టడం నేర్పించండి.


అంశం 21

# శిశువు దైనందిన కృత్యాల్ని చేయటానికి చొరవ తీసుకుంటుంది. వయస్సు 12-15 నెలలు.

## రంగం : సహకారం

### సాధారణంగా

శిశువు తన చేతుల్ని దైనందిన కృత్యాల్ని చేయటానికి ఉపయోగించటం ఒక ముఖ్యమైన నైపుణ్యం. దాని ద్వారా శిశువు పరిసరాలతో ప్రతిస్పందిస్తుంది. తన అవసరాలు తీర్చుకుంటుంది. ఈ నైపుణ్యాలు ఉపయోగించి శిశువు స్వతంత్రంగా జీవించటం నేర్చుకుంటుంది. పనులు చెయ్యటానికి కండరాల్ని నడలించి ఎముకల్ని కదలించటం, మణికట్టు, వేళ్ళు, చెయ్యి ఉపయోగించటం చెయ్యాల్సి ఉంటుంది.



### ప్రాముఖ్యత

#### చేయదగిన పని


పైన చెప్పిన పనులు చేయటం నేర్చుకోవాలంటే శిశువుకి కాగితంలో మడిచిన తీపి మిఠాయి ఇవ్వండి అలాగే లాగుకి ఉన్న జిప్ పైకి క్రిందికి కదిలించటం చూపించి నేర్పించండి. అలాగే యాంత్రికంగా పనిచేసే బొమ్మలకు ఎలా 'కీ' ఇవ్వాలో నేర్పించండి. దాన్ని శిశువు చేతితో తిప్పటం నేర్పించండి. ఆ పనుల్ని అభ్యాసం చెయ్యనివ్వండి. ప్లాస్టిక్ డబ్బాల మూతలు తియ్యటం చూపండి, నేర్పించండి.

ఇంకా సంక్లిష్టమైన పనులు చెయ్యటం చూపండి, నేర్పించండి. పెద్దవారు ధరించే బెల్టును తీయటం బొమ్మకి/ శిశువు బట్టల్లోని గుండీలు ఎలా తీయాలో చూపండి, నేర్పించండి. శిశువు అభ్యసించేటట్లు చెయ్యండి. పిల్లలు ఆడుకునేందుకు దుకాణాల్లో దొరికే ఆటపిండిని వాడటం నేర్పించండి. దానితో పాము మొ॥ చెయ్యటం, పిసకటం, పూరీలుగా చేతిలో పామటం నేర్పండి. ఆ పిండిని వీలైనన్ని విధాలుగా వాడటం ప్రోత్సహించండి. వీలైతే బొమ్మ పియానో వాయించటం నేర్పండి.

# అంశం 22 శిశువులు వేర్వేరు వస్తువులతో ఎవరి ప్రభావం లేకుండానే ఆడుకుంటారు. వయస్సు 12-15 నెలలు.

## రంగం : స్వాతంత్ర్యం

### సాధారణంగా



శిశువు తన జ్ఞానేంద్రియాల ద్వారా తన ప్రంచాన్ని గురించి తెలుసుకోవటానికి ఈ కృత్యం ప్రోత్సహిస్తుంది. వేర్వేరు వస్తువుల్ని ఉపయోగించి ఆడుకునే సమయంలో శిశువు చూడటం, స్పృశించటం, వాసనచూడటం మొదలైన కృత్యాలు జ్ఞానేంద్రియాల్ని చేతన్య పరుస్తాయి. అప్పుడు మెదడుకి సంకేతాలు పంపబడి శిశువు పరిసరాలు అధ్యయనం చెయ్యటానికి సహాయపడుతుంది.

### ప్రాముఖ్యత

పిల్లలు వేర్వేరు వస్తువులతో ఆడుకుంటే వారి మెదడుకి సరైన సంకేతాలు పంపబడి వారి పరిసరాల గురించి తెలుసుకుంటారు.

### చేయదగిన పని

- ఒక మూతలేని పెట్టె / గంపలో ఆటవస్తువులు ఉంచి శిశువు దగ్గర పెట్టండి. దానిలోని వస్తువుల్ని చూపించి వాటిలో ఒక దాంతో ఆడుకోమని చెప్పండి. శిశువు ఆటలో మునిగి ఉన్నపుడు మీరు కొంత సేపు దూరంగా వెళ్లిపోండి. ఆటను కొనసాగించితే మెచ్చుకుని తాను ఏం చేస్తోందో చెప్పండి. శిశువు ఆడుకోలేని వస్తువేదైనా ఉంటే దాంతో ఎలా ఆడుకోవాలో తెలుపండి.

సూచన :

ఆట వస్తువుల్ని శిశువుకి అందుబాటులో ఉంచండి. చెప్పకుండానే ఆడుకునేటట్లు ప్రోత్సహించండి.

## చేయదగిన మార్పు

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** చిన్న చిన్న తేలికైన ఆటవస్తువుల్ని చేతికి కట్టి వాటితో ఆడుకునే వీలు కల్పించండి. మంచిగా ఆడుకుంటే బహుమతి ఇవ్వండి.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** శిశువుని ఒక నిర్దిష్టమైన స్థలంలో ఉంచండి. (కుర్చీ పరిచిన చుట్టు టేబులు, క్రింద చాపాలాంటి వాటిలో). ఆట వస్తువుల్ని ఆ శిశువుకి అందేలా ఉంచండి. శబ్దంచేసే వస్తువుతో ఆడుకునేందుకు ప్రోత్సహించండి. మెత్తటి బొమ్మతో గిలిగింతలు పెట్టండి.

# అంశం 23 శిశువులు ఒకే ఆటవస్తువుతో వేర్వేరు ఆటలు ఆడుతారు

## వయస్సు 12-15 నెలలు.

రంగం : **సాంఘిక క్రీడ**

### సాధారణంగా



శిశువు 9 నుండి 24 నెలల వయస్సులో ప్రవర్తన నిర్వహణ, విషయాల్ని అంతర్గతం చేసుకోవటం జరుగుతుంది. అపుడు ప్రతి శిశువుకి 'నేను' అనే జ్ఞానం కలుగుతుంది. శిశువు శరీరంలో కలిగే జ్ఞానాలు, దృశ్యాలు మానసిక ఆకారాన్ని పొందుతాయి. సంబంధిత ప్రవర్తనలు ఒకటిగా చేర్చటం శిశువు చెయ్యగలుగుతుంది. తన భావొద్వేగ వ్యవస్థలో తనకు కలిగే అనుభవాల్ని అంతర్గతం చేసుకుంటుంది. దీనిద్వారా శిశువు తన ప్రపంచాన్ని అన్వేషించటానికి చొరవ తీసుకుంటుంది. ఈ సామర్థ్యం శిశువు కేంద్రీయ నాడీమండల వ్యవస్థ, శిశువు శారీరక పెరుగుదల మీదను, పొందగలిగే అనుభవాలపై ఆధారపడి వుంటుంది.

## ప్రాముఖ్యత

జ్ఞాన, చలన, భావావేశ రంగాల ద్వారా అనుభవాల్ని క్రోడీకరించటం, ఆలోచనల్ని ఆట, భాష ద్వారా అభ్యసించటం, 'నేను' 'ఇతరులు' అనే భావాల్ని గుర్తించటం, భావోద్వేగాల్ని భాష ద్వారా ప్రకటించటం, మొ॥ వాటి ద్వారా శిశువు సామర్థ్యాలు బయటపడతాయి.

### చేయదగిన పని

- ఆట బొమ్మని శిశువు చూసే పరిధిలో ఉంచండి. శిశువు చూస్తూ ఉండగా దాన్ని దాని దగ్గరకి తీసుకువెళ్లండి. దాన్ని పట్టుకుని తన కంటికి దగ్గరకి తెచ్చుకునేటట్లు చెయ్యండి.
- అలా చెయ్యకపోతే మీరే బొమ్మ పట్టుకున్న చెయ్యిని కంటి దగ్గరికి తీసుకురండి లేదా శిశువు ముఖాన్ని బొమ్మ వైపుకి తిప్పండి. అప్పుడు శిశువు బొమ్మను తన కంటి పరిధిలోకి తెస్తుందా అని గమనించండి.
- బొమ్మను ముద్దాడటం, ఊపటం, తట్టటం దానితో మాట్లాడటం, ఆహారం తినిపించటం లాంటి కృత్యాలు చెయ్యండి / అనుకరించండి. అలాగే శిశువు కూడా బొమ్మతో చేసేటట్లు ప్రోత్సహించండి.
- అలాగే ఒక బంతిని దొర్లించటం, పైకి విసరటం, నేలపై కొట్టటం చెయ్యండి. శిశువును అలా చెయ్యమని ప్రోత్సహించండి.
- శిశువుకి ఒక అమ్మాయి బొమ్మ, దువ్వెన ఇవ్వండి. దువ్వెనతో ఆ బొమ్మ తల దువ్వేటట్లు ప్రోత్సహించండి.

# అంశం 24 శిశువు కొన్ని సందర్భాలో ఇతర పిల్లల దగ్గరగా ఆడుకుంటుంది. వయస్సు 12-15 నెలలు.

## రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా




ఈ శిశువు ఇతర శిశువుల గురించి ఉత్సాహం చూపటం నేర్చుకుంటోంది. దీని ద్వారా సహకార క్రీడ, సాంఘికీకరణ నైపుణ్యాలకు దారితీస్తాయి. ఆ నైపుణ్యాలతో శిశువు వేర్వేరు సందర్భాల్లో వేరే వ్యక్తులతో ప్రతిస్పందించటం జరుగుతుంది.

### ప్రాముఖ్యత

సహకార క్రీడ, సాంఘికీకరణ నైపుణ్యాలు మెరుగుపడతాయి.

### చేయదగిన పని

- మీ శిశువు వయసుకు సమానమైన మరో శిశువుతో ఆడుకునే ఏర్పాటు చెయ్యండి. ఆ శిశువు చేసే పని మీ శిశువు అనుకరించేటట్లు చెయ్యండి. కారును తోయటం, చక్క దిమ్మెలు పేర్చటం మొ॥ పనులు వారికి ఒకే రకమైన వస్తువులు ఎక్కువ సంఖ్యలో ఉండేటట్లు చూడండి. చక్క దిమ్మెలు పూసలు, కారులులాంటివి.

- అలాగే మరో శిశువుని కుర్చీ క్రిందనుండి పాకి వెళ్లటం చెయ్యమని దాన్ని మీ శిశువు అనుకరించేటట్లు చెయ్యండి. మరో శిశువు తలపై ఒక పెట్టె నుంచి నడనివ్వండి. మీ శిశువును అనుకరించమనండి.
- ఇద్దరు శిశువుల్ని కూర్చోపెట్టండి. వారికి తెలిసిన కృత్యం (బై...బై... చెప్పటం) అనుకరించనీయండి. తర్వాత కొత్త కదలికలు చేసేటట్లు చెయ్యండి. తలపై భాగాన్ని తాకటం, కాలివేళ్లను తాకటం, పిల్లిమొగ్గ వేయటానికి ముందు తలను నేలపై పెట్టటం, ఆత్మ ప్రదక్షిణంలా గిరగిర గుండ్రంగా తిరగటం లాంటి కృత్యాలు చేయించాలి. సరిగా చేసిన ప్రతిసారి వారిని మెచ్చుకోండి. ఉత్సాహపరచండి.
- ఈ కింది పాటలాంటిది పాడుతూ శిశువు చేత అభినయం చేయించండి.

  'ఛుక్ ఛుక్ రైలు వచ్చింది<br>
  పక్కకి పక్కకి జరగండి<br>
  ఆగినాక ఎక్కండి<br>
  జోజో పాపాయి ఏడవకు<br>
  లడ్డూ మిఠాయి తినిపిస్తా<br>
  చల్లని పాలుతాగిస్తా'

## అంశం 25 శిశువు ఇతర పిల్లలకు దగ్గరగా ఆడుతుంది కానీ వారితో కలిసి ఆడదు. వయస్సు 15-18 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

సాధారణంగా



### ప్రాముఖ్యత

వ్యక్తులతో సంబంధాలు ఏర్పరచటానికి సహాయపడ్తుంది.

### చేయదగిన పని

- శిశువుని ఇతర పిల్లలతో కలవమనండి, ప్రతిస్పందించమనండి. ఇతర పిల్లల దగ్గరకి తీసుకువెళ్లండి. వాళ్లని వాళ్ల ఆటను గమనించమనండి, పరిశీలించమనండి. వాళ్లవైపుకు మీ శిశువు వెళ్తే ప్రోత్సహించండి. వారితో కూర్చోటానికి కూడా ప్రోత్సహించండి.
- జనసమ్మర్ధమైన ప్రదేశాలకు (షాపింగ్ మాల్) తీసుకు వెళ్లి అక్కడకు వచ్చిన ఇతర శిశువుల్ని పరిశీలించి వారిని అనుకరించేటట్లు ప్రోత్సహించండి.
- ఇతర పిల్లల దగ్గరగా ఆడుకోటానికి మీ శిశువుకి ప్రోత్సాహం ఇవ్వండి.

**సూచన :** ఈ వయసులోనె పిల్లలు ఇతరులతో ఆడటంగానీ వారితో తమ ఆట వస్తువులు పంచుకోవటం గానీ చెయ్యరు. క్రమంగా వారితో ఆడుకోవటం చెయ్యటం మొదలుపెడ్తారు.

## చేయదగిన మార్పు

**శిశువుకి శ్రవణలోపం ఉంటే :** ఇతరులకు పరిచయం చేసేటప్పుడు అంగవైకల్యం గురించి వారికి చెప్పండి.

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** ఒక చోట కూర్చోబెట్టి పిల్లలు బడినుండి ఇంటికి వెళ్లటం ఆడుకోవటం మొ॥ పరిశీలించనివ్వండి.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** ఇతర పిల్లలని శబ్దం చేసే ఆట వస్తువులతో ఆడమని చెప్పండి. వారిని మీ శిశువుతో మాట్లాడమని చెప్పండి. మీ శిశువు చూడలేదని వారికి చెప్పండి.

# అంశం 26 శిశువు కొన్నిసార్లు పెద్దల కాళ్లను పట్టేసుకుంటుంది, కొన్నిసార్లు తోసేస్తుంది. వయస్సు 15-18 నెలలు.

రంగం : సన్నిహితత్వం

సాధారణంగా



## చేయదగిన పని

- మీ శిశువుని బయటికి తీసుకు వెళ్లండి. మార్కెట్, పార్క్, షాపింగ్ సెంటర్. అక్కడ భయపడి మీ కాళ్లు పట్టేసుకుంటే శిశువుని సముదాయించి ప్రశాంతంగా ఉండేటట్లు చెయ్యండి. శిశువుకి ఇష్టమైతే ఒంటరిగా వదిలి చూడండి.

**సూచన :**
ఈ సమయంలో శిశువు తన పోషకులు లేకుండా ఉండగలను, పనులు చెయ్యగలను అని తెలుసుకుంటుంది. శిశువు స్వాతంత్ర్యం అనుభవించాలనుకోవటానికి మొదటి మెట్టుగా దీన్ని భావించవచ్చు.


## చేయదగిన మార్పు

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** కదలలేని పరిస్థితి ఉంటే తలను తిప్పటం, కళ్లు మూసుకోవటం లాంటి స్పందనలకు పరిశీలించండి.

# అంశం 27 శిశువు మనం కోరినపుడు ఆటవస్తువుల్ని తీసుకోవటం, తిరిగి పెట్టేయటం చేస్తుంది. వయస్సు 15-18 నెలలు.

## రంగం : సహకారం

### సాధారణంగా



### చేయదగిన పని

- శిశువు చేస్తున్న పనిని మార్చటానికి తయారు చెయ్యండి. "టైము అయిపోయింది. బొమ్మల్ని పెట్టెలో పెట్టెయ్యి" లేక "మనం బయటికి వెళ్లాలి బొమ్మలు పెట్టెలో పెట్టెయ్యి" అనండి. అలాగే బొమ్మలు ఒకొక్కటిగా తీస్తూ శిశువుని సహాయం చెయ్యమనండి. మొదట్లో శిశువు కొన్ని బొమ్మల్ని మాత్రమే తీస్తుండవచ్చు.
- ఇలా ప్రతీసారి ఆడిన తర్వాత బొమ్మల్ని పెట్టెలో పెట్టినపుడు చిరునవ్వుతో గుండెకు హత్తుకొని ప్రోత్సాహం అందించండి.

### చేయదగిన మార్పు

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** శిశువు చేతులు ఉపయోగించగలిగితే, చిన్నచిన్న బొమ్మల్ని తీయటం, తిరిగి పెట్టటం చేయించండి, ప్రోత్సహించండి.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** తక్కువ ఎత్తుగల పెట్టెలో బొమ్మలుంచండి. శిశువు అందులోని బొమ్మలు అందుకోవటానికి, బయటకు తీయటానికి, తిరిగి పెట్టటానికి కావలసిన సహాయం అందించండి. ఆ నైపుణ్యం పొందేకొద్దీ మీ సహాయం తగ్గించండి.

# అంశం 28 శిశువు మరో శిశువును గాని పెద్దవారినిగాని అనుకరిస్తుంది. వయస్సు 15-18 నెలలు.

## రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా



### ప్రాముఖ్యత

సంజ్ఞల్ని 'చదవటం', తర్వాత ఆ సంజ్ఞల్ని అనుకరించటం శిశువు భావాత్మక పెరుగుదలకు, భావమార్పిడి చాలా అవసరం. శిశువు, పోషకుల మధ్య ప్రతిస్పందనలకు ఈ నైపుణ్యం చాలా ముఖ్యం. మరో వ్యక్తి మాటలు, చర్యలు శిశువు గమనించటం వల్ల వాటిని అర్థం చేసుకుని, ప్రతిచర్యకు పూనుకొంటుంది. మాటలరహిత ప్రతిస్పందనలు శిశువు-పోషకుల మధ్య, ఇతరులతో చక్కని బంధాలు ఏర్పడటానికి ఉపయోగపడ్తుంది.


### చేయదగిన పని

- మీ శిశువు వయసుకు సమానమైన మరో శిశువుతో ఆడుకునే ఏర్పాటు చెయ్యండి. ఆ శిశువు చేసే పని మీ శిశువు అనుకరించేటట్లు చెయ్యండి. కారును తోయటం, చెక్క దిమ్మెలు పేర్చటం మొ॥ ఒకే రకమైన వస్తువులు ఎక్కువ సంఖ్యలో ఉండేటట్లు చూడండి. చెక్క దిమ్మెలు పూసలు, కారులు.
- అలాగే మరో శిశువుని కుర్చీ క్రిందనుండి పాకి వెళ్లటం చెయ్యమని, మీ శిశువు అనుకరించేటట్లు చెయ్యండి. మరో శిశువు తలపై ఒక పెట్టె నుంచి నడవమని, మీ శిశువును అనుకరించమనండి.
- ఇద్దరు శిశువుల్ని కూర్చోపెట్టండి. వారికి తెలిసిన కృత్యం (బై...బై... చెప్పటం) అనుకరించనీయండి. తర్వాత కొత్త కదలికలు చేసేటట్లు చెయ్యండి. తలపై భాగాన్ని తాకటం, కాలివేళ్లను తాకటం, పిల్లిమొగ్గ వేయటానికి ముందు తలను నేలపై పెట్టటం, ఆత్మ ప్రదిక్షిణంలా గిరగిర గుండ్రంగా తిరగటం లాంటి కృత్యాలు చేయించాలి. సరిగా చేసిన ప్రతిసారి వారిని మెచ్చుకోండి. ఉత్సాహపరచండి.

## అంశం 29 శిశువు తన పేరు, వయసు చెప్తుంది. వయస్సు 15-18 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

**సాధారణంగా**




**ప్రాముఖ్యత**

శిశువు ఒక గుర్తింపును అభివృద్ధి చేసుకుని తన విలువను ప్రకటించేందుకు సహాయపడుతుంది.

### చేయదగిన పని

- అద్దంలో శిశువును చూపి 'ఇది ఎవరు?' అని అడగండి. జవాబు చెప్పేటట్లు ప్రోత్సహించండి.
- శిశువును 'నీ వయసెంత?' అని అడగండి. జవాబు కూడా మీరే చెప్పి వయస్సెంతో చెప్పటం నేర్పించండి.
- ఇతర పిల్లల్ని మీ శిశువును పేరుతో పిలిచేటట్లు చెయ్యండి.


### చేయదగిన మార్పు

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** అద్దంలో కృత్యం చెయ్యకండి.

## అంశం 30 శిశువు తన కోర్కెల్ని వెంటనే తీర్చాలని కోరుకుంటుంది. వయస్సు 21-24 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

#### సాధారణంగా



**అభివృద్ధి :** శిశువు తనచుట్టూ ఉన్న పెద్దవారు తనకు ఎన్నో వస్తువులు ఇస్తారని నేర్చుకుంటుంది. క్రమంగా తనకు కావల్సినవన్నీ తనకు దొరకకపోవచ్చని తెలుసుకుంటుంది. అలాగే పెద్దలు కూడా శిశువు అనుచితమైన చేష్టలు, కోర్కెలపై కొంత నియంత్రణ చెయ్యాలనుకుంటారు. అయినా శిశువు తనకు కావాల్సింది దక్కించుకోటానికి దారులు వెతుకుతుంటుంది. ఇది తన బలాన్ని, స్వాతంత్ర్యాన్ని అంచనావేయటానికి ప్రారంభం. తన శక్తి ఏమిటో, ఇతరులపై, పరిసరాలపై తన నియంత్రణ ఏమిటో తెలుసుకోటానికి శిశువు ప్రయత్నిస్తుంది. తన స్వాతంత్ర్యాన్ని ధృవీకరించటం నేర్చుకుంటుంది.

#### ప్రాముఖ్యత

శిశువు తన గుర్తింపును ఏర్పరచుకుంటుంది.

#### చేయదగిన పని


- ప్రతిరోజు చేసే కృత్యాల్లో శిశువు తన అభిప్రాయం ఏమిటో చెప్పటానికి అవకాశం కల్పించండి. సరైన మార్గంలో వెళ్తూ ఉంటే అభినందించండి. అలాగే సరైన భాషలో భావాల్ని చెప్పినపుడు అభినందించండి. ఇవి శిశువు యొక్క స్వంత వ్యక్తిత్వం, స్వాతంత్ర్యాలను పటిష్టం చేస్తాము.

# అంశం 31 శిశువు తన వస్తువుని కాపాడుకుంటుంది.

## వయస్సు 21-24 నెలలు.

### రంగం : స్వాతంత్ర్యం

#### సాధారణంగా



#### ప్రాముఖ్యత

శిశువు తన వస్తువుల్ని కాపాడుకుంటూ వాటిని గౌరవించే తత్వం, 'తనది' అనే జ్ఞానం అభివృద్ధి చెయ్యటానికి సహాయపడ్తుంది. వ్యక్తులు, వస్తువుల్ని తనవిగా చూచే తత్వాన్ని పెంచటానికి ఉపయోగపడ్తుంది.


#### చేయదగిన పని

- శిశువుకి ఇష్టమైన తన వస్తువును ఇవ్వమని అడగండి. దాన్ని తెచ్చినపుడు ఆ వస్తువు ఎవరిది అని అడగండి. శిశువు జవాబుకోసం ఆగండి. అది తనదేనని చెప్పండి. వస్తువులు తనవి, తన తోబుట్టువులవి అని తెలిపే స్థలంలో ఆడనివ్వండి.

**అంశం 32** శిశువును ఎవరైనా కోరితే తనపేరు చెప్తుంది.
వయస్సు 24-30 నెలలు.

## రంగం : **వ్యక్తిగా నిరూపణ**

### సాధారణంగా




### ప్రాముఖ్యత

శిశువు వ్యక్తి నిరూపణ చేసుకోవటానికి తన్నుతానే మానసికంగా ప్రకటించుకోవాల్సి ఉంటుంది. తల్లి, ఇతర వస్తువులు, అంతర్గత ప్రకటనలు కూడా ఇందుకు సహాయపడ్తాయి.


### చేయదగిన పని

- శిశువు ఉండే గదిలోకి వెళ్లే ప్రతిసారి దాని పేరును పిలుస్తూ వెళ్లండి. మీ దగ్గరకు రమ్మని చెప్పండి. అనుకరణను ప్రోత్సహించండి.
- అద్దంలో శిశువును చూపి దాని పేరు చెప్పండి. అద్దంలో మిమ్మల్ని చూపిస్తూ 'ఇది నాన్న' 'ఇది అమ్మ' అని చెప్పండి.
- దాగుడుమమూతలు ఆడండి. ఒక కుర్చీవెనకాల దాక్కోండి. శిశువు పేరు పలకండి. దాక్కున్న చోటునుండి బయటికి రండి. శిశువును చూచి 'ఇదిగో రాము' అనండి. శిశువు కూడా అలాగే అనుకరించేటట్లు ప్రోత్సహించండి.
- శిశువును దాక్కోమని చెప్పండి. 'ఎక్కడ ఉన్నావు' అని అడగండి. దాక్కున్న చోటునుండి ఎలా బయటకు రావాలో చూపండి.

## అంశం 33 శిశువుకి తను అమ్మాయా, అబ్బాయా అని తెలుస్తుంది. వయస్సు 24-30 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

#### సాధారణంగా




### చేయదగిన పని

- శిశువుని 'నువ్వు అబ్బాయా, అమ్మాయా?' అని అడగండి. అవును, కాదు అనేటట్లు తలను ఊపటం (నేర్పి) ప్రోత్సహించండి.
- ఇతర శిశువుల్ని పరిశీలించనివ్వండి. అమ్మాయి, అబ్బాయి అని చెప్పటం నేర్పండి. అమ్మాయి, అబ్బాయి అని అమ్మాయి, అబ్బాయిల ఫోటోలు చూపి 'అమ్మాయిని చూపు, అబ్బాయిని చూపు' అని చెప్పండి.


### చేయదగిన మార్పు

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** బాగా పెద్దయ్యేవరకు లింగం తెలుసుకోవటం కష్టమవుతుంది. దాని శరీర భాగాల పేర్లు నేర్పండి. అబ్బాయిలు, అమ్మాయిలు, మగవారు, ఆడవారు గురించి చెప్పండి. వ్యక్తుల గొంతును గమనించి వ్యక్తుల లింగం తెలుసుకోవటానికి సహాయపడండి.

# అంశం 34 శిశువు స్వంతంగా ఆటవస్తువుల్ని ఎంపికచేసుకొని కాలం గడుపుతుంది. వయస్సు 24-30 నెలలు.

## రంగం : స్వాతంత్ర్యం

### సాధారణంగా



శిశువులు నడవటం బాగా నేర్చుకున్న తర్వాత వారి లక్ష్యం 'స్వాతంత్ర్యం' అవుతుంది. పద్దెనిమిది నెలలు నిండగానే తనకు తానుగా ఎక్కడికైనా వెళ్లి అన్వేషిస్తూ కొత్త విషయాల్ని కనిపెడ్తుంది. ఈ సమయంలోనే శిశువు చాలా విషయాలు నేర్చుకుంటుంది. అలాగే పోషకుల దృష్టి నుండి తప్పించుకోటానికి ప్రయత్నిస్తుంది. ఒంటరిగా ఆడుకోటానికి ప్రయత్నించటం వల్ల స్వతంత్రంగా నేర్చుకోవటం, ఆత్మవిశ్వాసం ప్రోత్సహించబడుతుంది. ఆటలు కూడా వారు స్వతసిద్ధంగా ఉన్ముఖీకరణ చెంది ఆడుతారు.

### ప్రాముఖ్యత

శిశువు తన వస్తువుల్ని గుర్తించటానికి సహాయపడుతుంది.

### చేయదగిన పని

- ఒక మూతలేని పెట్టె / గంపలో ఆటవస్తువులు ఉంచి శిశువు దగ్గర పెట్టండి. దానిలోని వస్తువుల్ని చూపించి వాటిలో ఒక దానితో ఆడుకోమని చెప్పండి. శిశువు ఆటలో మునిగి ఉన్నపుడు మీరు కొంత సేపు దూరంగా వెళ్లిపోండి. ఆటను కొనసాగించితే మెచ్చుకుని తాను ఏం చేస్తోందో విమర్శించండి. శిశువు ఆడుకోలేని వస్తువేదైనా ఉంటే దాంతో ఎలా ఆడుకోవాలో తెలుపండి.

సూచన :
ఆట వస్తువుల్ని శిశువుకి అందుబాటులో ఉంచండి. చెప్పకుండానే ఆడుకునేటట్లు ప్రోత్సహించండి.

## చేయదగిన మార్పు


**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** చిన్న చిన్న తేలికైన ఆటవస్తువుల్ని చేతికి కట్టి వాటితో ఆడుకునే వీలు కల్పించండి. మంచిగా ఆడుకుంటే ప్రోత్సాహం ఇవ్వండి.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** ఆట వస్తువుల్ని ఒక నిర్దిష్టమైన స్థలంలో ఉంచండి. (కుర్చీ, దాని చుట్టు టేబులు, క్రింద చాపా). ఆట వస్తువుల్ని ఆ శిశువుకి అందేలా ఉంచండి. శబ్ధంచేసే వస్తువుతో ఆడుకునేందుకు ప్రోత్సహించండి. మెత్తటి బొమ్మతో గిలిగింతలు పెట్టండి.

## అంశం 35 శిశువు సంగీత తాళానికి అనుగుణంగా చప్పట్లు కొడుతుంది.
వయస్సు 24-30 నెలలు.

### రంగం : సాంఘిక క్రీడ

#### సాధారణంగా



పిల్లలు అసాధారణమైన శబ్ధాలు, గొంతులను వినటానికి ఆసక్తి కనబరుస్తారు. ముఖ్యంగా సంగీతం వింటున్నపుడు వారు చాలా ఆనందం పొందుతారు. ముఖకవళికల్లో, చేతులు కాళ్లు ఆడించటంతో వారి ఆనందాన్ని తెలుపుతారు.

#### ప్రాముఖ్యత

లయ, తాళం, ఆనందం, ఈ మూడు కలపటానికి సహాయపడ్తుంది. దాని ద్వారా పిల్లలు సంగీతమంటే ఆసక్తి చూపుతారు. పిల్లల్ని హాయిగా ఉండేటట్లు చేస్తుంది. సంగీతం వినేసమయంలో సరైన భావాలు అభివృద్ధి చెందడం జరుగుతుంది.

#### చేయదగిన పని

- సంగీతం వినిపిస్తూ మీరు చేతులతో చప్పట్లు (తాళం వేసినట్లు) కొట్టండి. సంగీతాన్ని ఆనందిస్తున్నట్లు శిశువుకి చూపండి. మీలాగే శిశువు చేసేటట్లు ప్రోత్సహించండి.
- సంగీత స్వరం పెంచటం, తగ్గించటం చేసి శిశువు ఆనందించేటట్లు చెయ్యండి. మీరు కూడా సంగీతాన్ని ఆస్వాదిస్తున్నట్లు చూపండి.
- సంగీతం గురించి మాట్లాడండి. శిశువు కూడా మెచ్చుకునేందుకు సహాయం చెయ్యండి.

## అంశం 36 శిశువు పెద్దలకు సహాయం చేయటానికి ఇష్టపడ్తుంది.
### వయస్సు 30-36 నెలలు.

రంగం : **సహకారం**

### సాధారణంగా



### ప్రాముఖ్యత

ఇచ్చిన నిర్దేశనాలను పాటించటం శిశువు పెరిగినాక నేర్చుకోవాల్సిన నైపుణ్యాలకు పునాది. ఇతరుల చిన్న కోరికల్ని నెరవేర్చటం, శిశువు దైనందిన పనుల్లో పాల్గొనగలదని తెలుస్తుంది.

## చేయదగిన పని

- శిశువును వంటపాత్రలు, బ్రష్‌లు, తుండుగుడ్డలు స్పంజ్‌లతో ఆడుకోనివ్వండి. వాటితో సరైన కృత్యాలు (బ్రష్‌తో గోడకు రంగు వేయటం లాంటి అనుకరణ) చేస్తే బహుమతి ఇవ్వండి.
- అలాగే రాత్రి పక్క సర్దడంలో సహాయం చేయనివ్వండి. బోజనం దగ్గర టేబుల్ సర్దటంలో కూడా సహాయం చెయ్యనివ్వండి. ఏదైనా వస్తువు ఇచ్చి దానితో తగిన కృత్యం చేస్తే మెచ్చుకొని బహుమతి ఇవ్వండి.
- ఇంట్లో చిన్న పనులు, శుభ్రపరచటం, నేల ఊడ్చటం మొ॥ చెయ్యనివ్వండి.

## చేయదగిన మార్పు

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** నీటితో శుభ్రం చెయ్యటం చేయించవచ్చు.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** మీరు పనులు చేసే సమయంలో మీతో ఉంచుకుని మీరు ఏం చేస్తున్నారో వివరించండి, ఎందుకు చేస్తున్నారో కూడా చెప్పండి.

## అంశం 37 శిశువు అమ్మాయినీ, అబ్బాయిని గుర్తించగలరు.
### వయస్సు 30-36 నెలలు.

రంగం : **గుర్తింపు**

### సాధారణంగా




ప్రారంభంలో పిల్లలు తల్లితండ్రుల్ని, తర్వాత ఇతరుల్ని గుర్తిస్తారు.

### ప్రాముఖ్యత

వ్యక్తులలో లింగ భేదాలు తెలుస్తాయి. స్త్రీలు, పురుషులు ఏయే పనులు సాధారణంగా చేస్తారో తెలుసుకోటానికి సహాయపడ్తుంది.

### చేయదగిన పని

- అమ్మాయిలు, అబ్బాయిల ఫోటోలు / పటాలు శిశువుకి చూపించండి. వారిలో అబ్బాయిల్ని, అమ్మాయిల్ని గుర్తుపట్టమని చెప్పండి.
- శిశువుకి తన లింగ గుర్తింపుపై అవగాహన కలిగించాలి.


### చేయదగిన మార్పు

**శిశువుకి దృష్టిలోపం ఉంటే** : బాగా పెరిగేవరకు ఈ పని చెయ్యలేకపోతుంది. తనతో ఆడే శిశువు యొక్క లింగం గురించి మీరే చెప్పాల్సి ఉంటుంది.

# అంశం 38 శిశువు ఇతర పిల్లలతో ఆటలుఆడుట ప్రారంభిస్తుంది.
## వయస్సు 30-36 నెలలు.

## రంగం : సాంఘిక క్రీడ

### సాధారణంగా



శిశువు ఇతర పిల్లలతో చేరి ఆడుకోవటం ఒక సాంఘిక క్రీడగా భావించవచ్చు. వారంతా ఒకరి ఆట వస్తువులు మరొకరు ఉపయోగించుకుంటారు. అలా పెద్దల పాత్రల్ని నటన ద్వారా చూపిస్తారు. నాన్న, అమ్మ, తాతయ్య మొ॥ వారిని నాటకీకరణ చేస్తారు.

### ప్రాముఖ్యత

బంధుత్వాలను గుర్తించటానికి సహాయపడుతుంది.

### చేయదగిన పని

- మీ శిశువుకి తనకన్న కొంచెం ఎక్కువ వయసున్న వారితో ఆడుకునే అవకాశం కల్పించండి. అది తన ఆటవస్తువుల్ని వారితో పంచుకున్నా, వారిలాగా ప్రవర్తించినా (అనుకరించినా) మెచ్చుకొనండి.
- శిశువు తన తోబుట్టువు / ఇతర శిశువుకి తన ఆట వస్తువు ఇస్తే ప్రోత్సహించండి.
- పార్కులో జారుడు బండ మొ॥ ఆటల్లో ఎలా ఒకరి తర్వాత ఒకరు ఆడుకోవాలో నేర్పించండి. 'ఆగు, తర్వాత, నీవంతు వచ్చింది / రాలేదు' అనే పదాలు ఉపయోగించి అవగాహన కల్పించండి.

### చేయదగిన మార్పు

**శిశువుకి అంగవైకల్యం ఉంటే :** ఒక ఆట వస్తువుతో తను ఆడుకోగలిగిన విధంగా ఆడుకోనిచ్చి, దాన్ని మరొకరికి ఇచ్చి ఆడమనండి.

**శిశువుకి దృష్టిలోపం ఉంటే :** ఇతర పిల్లలు ఎలా ఆడారో వివరించండి (ఏమి ఆడుతున్నారు, ఇప్పుడు ఎవరి వంతు మొ॥). తనవంతు (ఉయ్యాల ఆట) ఎపుడు వస్తుందో చెప్పండి. ఇప్పుడు ఎవరు ఆడుతున్నారో తెల్పండి.

# అనుబంధం

## అనుబంధం - అ

# మాటలు, భాష, భావమార్పిడి


| అంశం | వివరణ | పేజి. నెం. |
|---|---|---|
| 1. | మాట్లాడే వ్యక్తి ముఖం వైపు చూస్తాడు (వయస్సు 0-3 నెలలు). | 23 |
| 2. | శిశువు మనిషి గొంతు వినగానే ఏడ్వడం ఆపుతాడు (వయస్సు 0-3 నెలలు). | 25 |
| 3. | శిశువు వేర్వేరు అవసరాలకు వేర్వేరుగా ఏడ్వటం (వయస్సు 0-3 నెలలు). | 27 |
| 4. | పాలు త్రాగిన తర్వాత గానీ, తడిబట్టను మార్చిన తర్వాతగానీ శిశువు తన సంతోషాన్ని తెలిపే కూనిరాగాలు తీస్తుంది. (వయస్సు 0-3 నెలలు). | 29 |
| 5. | శిశువు కోపం ప్రదర్శించే మాటలు వింటే భయపడటం గాని, అలజడికి లోనైనట్లు గాని ప్రతిస్పందిస్తుంది. ఏడ్వటం లేదా ఏడ్వటానికి సన్నద్ధమవుతుంది. (వయస్సు 4-6 నెలలు). | 31 |
| 6. | శిశువు నోరు, నాలుకలను అన్వేషిస్తూ రకరకాల శబ్దాలు చేస్తుంది. చప్పరించటం, కీచుశబ్దాలు, గుర్రుమనటం, కటుక్కుమనే శబ్దాలు చేస్తుంది. (వయస్సు 4-6 నెలలు). | 33 |
| 7. | శిశువు తను తరుచుగా వినే బాబా, తాత, మామ అనే పదాల్ని వచ్చీరాని రీతిలో పలుకుతుంది. (వయస్సు 4-6 నెలలు). | 35 |
| 8. | శిశువు పేరుపెట్టి పిలిచినపుడు తలను మనవైపు తిప్పి స్పందించును. (వయస్సు 4-6 నెలలు.) | 37 |
| 9. | శిశువు తన ప్రక్కనే ఉన్న పరిసరాల్లోని కొందరు వ్యక్తుల్ని, సాధారణ వస్తువుల్ని గుర్తుపడుతుంది. (వయస్సు 7-9 నెలలు). | 39 |
| 10. | శిశువు కొన్ని శబ్దాలు చేసి ఇతరుల్ని ఆకట్టుకుంటుంది. (వయస్సు 7-9 నెలలు). | 41 |
| 11. | శిశువు మాటల్లాంటి శబ్దాల్ని చేస్తూ వస్తువుల పేర్లను తనదైన భాషలో చెప్తున్నట్లు ఉంటుంది (వయస్సు 10-11 నెలలు). | 43 |
| 12. | శిశువు 'వద్దు' అనే పదాన్ని అర్థం చేసుకుంటుంది. (వయస్సు 10-12 నెలలు). | 45 |

13. శిశువు అప్పుడప్పుడు సైగలతో కూడిన ఆజ్ఞలు (దాన్ని కిందపడెయ్యి, బంతి ఎక్కడ? మొ॥) పాటించుతుంది. (వయస్సు 10-12 నెలలు.) 46

14. శిశువు కొన్ని ప్రశ్నలకు మాటల్లో సరైన జవాబు ఇచ్చి తన అవగాహనను ప్రదర్శిస్తుంది. (వయస్సు 10-12 నెలలు.) 48

15. శబ్దాల్ని అనుకరించటానికి శిశువు ప్రయత్నిస్తుంది. (వయస్సు 10-12 నెలలు.) 50

16. శిశువు అమ్మ, పాప, తాత అనే నిజమైన పదాలు మొట్టమొదటిసారిగా పలుకుతుంది. (వయస్సు 10-12 నెలలు) 52

17. వస్తువు పేరు చెప్తే శిశువు దాన్ని చూపిస్తుంది. (వయస్సు 13-15 నెలలు.) 54

18. శిశువు జంతువుల అరుపుల్ని అనుకరిస్తుంది. (వయస్సు 13-15 నెలలు.) 55

19. శిశువు తన శరీరంలోని 4 లేక 5 అవయవాల్ని, 5 లేక ఎక్కువ బొమ్మల్ని గుర్తుపట్టి వేలితో చూపిస్తుంది. (వయస్సు 14-16 నెలలు.) 56

20. శిశువు .....ఏమి చేస్తునాడు?, .....ఎక్కడ వుంది? లాంటి ప్రశ్నలకు జవాబు ఇవ్వగలదు. (వయస్సు 16-18 నెలలు.) 58

21. శిశువు సుమారుగా 50 పదాలు చెప్పగలదు. (వయస్సు 16-18 నెలలు.) 59

22. శిశువు రెండు చిన్నపదాల్ని కలిపి మాట్లాడుతుంది. (వయస్సు 19-24 నెలలు.) 60

23. శిశువు 3 పదాల వాక్యాలు, సరళమైన వాక్యాలు పలుకుతుంది. (వయస్సు 19-24 నెలలు.) 61

24. శిశువు 4/5 పదాలున్న వాక్యాల్ని ఉపయోగిస్తుంది. (వయస్సు 25-36 నెలలు.) 62

25. శిశువు సంక్లిష్టమైన వాక్యాల్ని వాడటం ప్రారంభిస్తుంది. (వయస్సు 25-36 నెలలు.) 63

## అనుబంధం - ఆ

# సాంఘిక పరమైన అంశాలు


| అంశం | వివరణ | పేజి. నెం. |
|---|---|---|
| 1. | శిశువు ఒక వ్యక్తి ముఖంలోకి కొన్ని క్షణాలు చూస్తుంది. (వయస్సు 0-3 నెలలు.) | 77 |
| 2. | శిశువు తనను ముట్టుకున్నపుడు గానీ తనతో మాట్లాడినపుడు గానీ, గొంతు విన్నపుడు గానీ చిరునవ్వు నవ్వుతుంది. (వయస్సు 0-3 నెలలు.) | 79 |
| 3. | శిశువు కాళ్లు చేతులు కొట్టుకుంటూ ఆట్లాడుకుంటుంది. (వయస్సు 0-3 నెలలు.) | 81 |
| 4. | శిశువు నవ్వుతున్న ముఖాన్ని చూస్తే తానుకూడ నవ్వుతుంది. (వయస్సు 3-6 నెలలు.) | 82 |
| 5. | శిశువు చక్కిలిగింత, మొ॥ వాటితో ఉద్దీపనలిస్తే నవ్వుతుంది. (వయస్సు 3-6 నెలలు.) | 83 |
| 6. | శిశువు తల్లి ముఖంపై ఉన్న బట్టను లాగేసి ఆనందిస్తుంది | 84 |
| 7. | శిశువు మాట్లాడే వ్యక్తి వైపుకి తిరుగుతుంది. (వయస్సు 3-6 నెలలు.) | 85 |
| 8. | శిశువు అద్దంలోని తన ప్రతిబింబాన్ని తడుతుంది.(వయస్సు 3-6 నెలలు.) | 87 |
| 9. | శిశువు తనని ఎత్తుకోమని చెప్పటానికి చేతులు చాచుతుంది. (వయస్సు 3-6 నెలలు.) | 88 |
| 10. | శిశువు తల్లిగొంతు వినిన వెంటనే ఆవైపు తిరుగుతుంది. (వయస్సు 3-7 నెలలు.) | 90 |
| 11. | వేరే పిల్లలు దాగుడుమూతలు ఆట ఆడటం చూసినపుడు శిశువు నవ్వుతుంది. (వయస్సు 6-9 నెలలు.) | 92 |
| 12. | మన చేతిలో ఉన్న ఆట వస్తువును శిశువు చూపిస్తుంది. (వయస్సు 6-9 నెలలు.) | 93 |
| 13. | శిశువు ఆటవస్తువులతో ఆడుకుంటుంది. వాటితో శబ్ధాలు చేస్తుంది. (గ్లాసు, గిలక, చెంచా మొ॥). వాటిని చూస్తుంది. అటు ఇటు తిప్పి చూస్తుంది. వాటి భాగాలను పరిశీలిస్తుంది. (వయస్సు 6-9 నెలలు.) | 95 |
| 14. | శిశువు చప్పట్లు కొడుతుంది, చేతులు ఊపుతూ బై...బై... చెప్తుంది. (వయస్సు 6-9 నెలలు.) | 96 |
| 15. | శిశువు ఏదైనా వస్తువును పెద్దవారికి ఇచ్చినట్లు చేస్తుంది కానీ పూర్తిగా ఇచ్చివేయదు. (వయస్సు 9-12 నెలలు.) | 98 |
| 16. | శిశువు బొమ్మను, జంతువుని హృదయానికి హత్తుకుంటుంది. (వయస్సు 9-12 నెలలు.) | 100 |
| 17. | శిశువు అడిగితే తనదగ్గర ఉన్న వస్తువు ఇచ్చేస్తుంది. (వయస్సు 9-12 నెలలు.) | 101 |
| 18. | శిశువు ఇతర పిల్లలతో మాటల ద్వారా, కృత్యాల ద్వారా స్పందిస్తుంది. (వయస్సు 12-15 నెలలు.) | 102 |

| | | |
|---|---|---|
| 19. | శిశువు దైనందిన కృత్యాల్ని ఇంట్లోని పనుల్ని అనుకరిస్తుంది. (వయస్సు 12-15 నెలలు). | 103 |
| 20. | శిశువు తన బొమ్మల్ని పెద్దవారికి ఇచ్చేస్తుంది. (వయస్సు 12-15 నెలలు). | 104 |
| 21. | శిశువు దైనందిన కృత్యాల్ని చేయటానికి చొరవ తీసుకుంటుంది. (వయస్సు 12-15 నెలలు). | 105 |
| 22. | శిశువులు వేర్వేరు వస్తువులతో ఎవరి ప్రభావం లేకుండానే ఆడుకుంటారు. (వయస్సు 12-15 నెలలు). | 106 |
| 23. | శిశువులు ఒకే ఆటవస్తువుతో వేర్వేరు ఆటలు ఆడుతారు (వయస్సు 12-15 నెలలు). | 108 |
| 24. | శిశువు కొన్ని సందర్భాలో ఇతర పిల్లల దగ్గరగా ఆడుకుంటుంది. (వయస్సు 12-15 నెలలు). | 110 |
| 25. | శిశువు ఇతర పిల్లలకు దగ్గరగా ఆడుతుంది కానీ వారితో కలిసి ఆడదు. (వయస్సు 15-18 నెలలు). | 112 |
| 26. | శిశువు కొన్నిసార్లు పెద్దల కాళ్లను పట్టేసుకుంటుంది, కొన్నిసార్లు తోసేస్తుంది. (వయస్సు 15-18 నెలలు). | 114 |
| 27. | శిశువు మనం కోరినపుడు ఆటవస్తువుల్ని తీసుకోవటం తిరిగి పెట్టేయటం చేస్తుంది. (వయస్సు 15-18). | 115 |
| 28. | శిశువు మరో శిశువును గాని పెద్దవారినిగాని అనుకరిస్తుంది. (వయస్సు 15-18 నెలలు). | 116 |
| 29. | శిశువు తన పేరు, వయసు చెప్తుంది. (వయస్సు 15-18 నెలలు). | 117 |
| 30. | శిశువు తన కోర్కెల్ని వెంటనే తీర్చాలని కోరుకుంటుంది. (వయస్సు 21-24 నెలలు). | 118 |
| 31. | శిశువు తన వస్తువుని కాపాడుకుంటుంది. (వయస్సు 21-24 నెలలు). | 119 |
| 32. | శిశువును ఎవరైనా కోరితే తనపేరు చెప్తుంది. (వయస్సు 24-30 నెలలు). | 120 |
| 33. | శిశువు తను అమ్మాయా, అబ్బాయా అని తెలుస్తుంది. (వయస్సు 24-30 నెలలు). | 121 |
| 34. | శిశువు స్వంతంగా ఆటవస్తువుల్ని ఎంపికచేసుకొని కాలం గడుపుతుంది. (వయస్సు 24-30 నెలలు). | 122 |
| 35. | శిశువు సంగీత తాళానికి అనుగుణంగా చప్పట్లు కొడుతుంది. (వయస్సు 24-30 నెలలు). | 124 |
| 36. | శిశువు పెద్దలకు సహాయం చేయటానికి ఇష్టపడ్తుంది. (వయస్సు 30-36 నెలలు). | 125 |
| 37. | శిశువు అమ్మాయినీ, అబ్బాయిని గుర్తించగలరు. (వయస్సు 30-36 నెలలు). | 127 |
| 38. | శిశువు ఇతర పిల్లలతో ఆటలుఆడుట ప్రారంభిస్తుంది. (వయస్సు 30-36 నెలలు). | 128 |

# పరిశీలన గ్రంథాలు

# పరిశీలన గ్రంథాలు


Coupe.J, Goldbart.J, (1987), Communication before Speech, Beckenhan, Croom Helm Publishers, London.

Ingram.D, (1989) First Language Acquisition, Cambridge University Press, New York.

Robert.E, Owens JR, (1984) Language Development an Introduction, Merrill Publishing Company, Columbus.

KiernanC, Reid B, Goldbart J, (1987) Foundation of Communication and Language, A Course Manual, Manchester University Press, British Library Cataloguing.

Goerge H. Shames (1990) Human Communication Disorders, Merill Publishing Company, Columbus.

Robyn Elewis and Claire penn (1989), Language Therapy a Program to Teach English. Whurr Publishers, London.

Thomas J. Hixon (1980) Introduction to Communication Disorders Prentice - Hall Publishers New Jersey.

Soladier (1980) Interdisciplinary Language Intervention Program for the Moderately to Profound Language Retarded Child, Grune and Stratton Publishers, New York.

Charles Vanriper (1996), (Ix Ed) Speech Correction An Introduction to Speech Pathology and Audiology, Allyn and Bacon Publishers, London.

Diana Williams (1995), Early Listening Skills. Winslow Press Publishers. Tellford Road, Bicester.

Gleason BJ, (1989) Development of Language (II Ed) Merrill Publishing Company, Columbus.

Gilbert Mackay, and William Dunn (1989) Early Communicative Skills,

Routledge publishers, London and New York.

Subba Rao T.A, NIMH, A Manual on Developing Communication Skills in Mentally Retarded.

Lunch, C and Cooper, J (1991) Early Communication Skills, Winslow Publishers, Bicester.

Vickim Johnson, (1975) Step By Step Learning Guide for Regarded Infant and Children. Syracuse University Press, New York.

M.N.Hegde (1996) A Course Book On Language Disorders in Children. Singular Publishing Group, Sandiego - London.

L. Makohon (1980) Teaching Expressive and Receptive Language to Students with Moderate and Severe Handicaps. Pro.Ed, Publishers, Texas.

Michaelis. C.T, (1983) Handicapped Infants and Children, University Park Press Publishers, Baltimore.

Gorge T. Mencher, Ph.d (1981) Early Management of Hearing Loss, Grune and Statton Publishers, New York.

Jerry L. Northern Ph.d (III Ed) (1984) Hearing in Children, Williams and Williams Publishers, Baltimore / London.

Sharon A. Raver, (1991) Strategies for Teaching at risk and Handicapped Infants and Toddlers. A Tran disciplinary Approach, Merrill Publishers, New York.

Ronald S. Illingworth (X Ed) (1987) The Normal child, Churchill Livingstone London.

Ronald S. Illingworth (VIII Ed) (1984) The Development of Infant and Young Child Normal and Abnormal, churchill Livingstone, London.

Charles W. Snow (1989) Infant Development, Prentice Hall, Englewood Cliffs Publishers, New Jersey.

Wesly Brown, S. Kenneth Thurman, Lynda F. Pearl (1993) Family Centered

Early Intervention with Infants and Toddlers, Paul. H Brookes Publishers, Baltimore.

Sharma. P. L, Source book for training teachers of Hearing Impaired (1987), National counsel of educational research and training New Delhi.

Cruttendes, language in infancy and childhood a linguistic introduction to language (1979), Manchester University press publishers.

M.C.Garthy, physically handicapped child (1984), Faber and Faber publishers, London.

Sophia levitte, treatment of cerebral palsy and motor delay (1995), Black well publishers, London.

Ravera. S.A. Strategies and techniques for infants and toddlers with severe disabilities (1991) Merrill Publishers.

Hayes and Newby, Audiology (1979) University of Merry Land, Prentice-hall Publishers, New Jersy.

Holle.B, Motor development in children normal and retarded, (1976) Black well Publishers, London.

Mc. Cormick screening for hearing impaired in young children, (1988) Croom Helm Publishers, London.

Finnie. NR (1974) Handling the young cerebral palsied child at home, (II Ed) New York. Duntton - Sunrise, Inc.

Levitt.S (1995) Treatment of Cerebral Palsy and Motor Delay (III Ed) Oxford, Blackwell Science Ltd.

Hincheliffe.A (2003) children with Cerebral Palsy - A Manual for therapists, parents and community workers, New Delhi Vistaar Publications.

Scherzer.A.L, Tscharnuter.I, (1990) Early Diagnosis and therapy in Cererbal Palsy - A Primer on Infant Developmental Problems New York, Marcel Dekker Inc.

Penso.D.E (1987) Occupational therapy for children with Disabilities. South Wales, Croom Helm Ltd.

Winson.E.B (1998) Occupational therapy for children with special needs, London, Whurr Publishers Ltd.

Short De Graff. A.M., Palisano.J.R. (1988) Human development for occupational and physical therapist, Baltineore, USA, Williams & wilkins.

Shepherd B.R (1995) Physiotherapy in Pediatrics (III edition) Oxford. Butterworth & Heinemann Ltd.

Campbell K.S, Physical therapy for children Saunders Publishers.

Campbell K.S (1984) Pediatric Neurologic Physical therapy USA, Churchill Livingstone Inc.

Thomson A, Skinner A, Piercy J, (1996) Tidy's Physiotherapy (XII Ed) Mumbai, India, Varghese publishing house.

Wilhelm J.I, (1993) Physical therapy Assessment in early Infancy USA, Churchill Livingstone.

Long M.T, Toscano.K, (2002) Pediatric Physical therapy (II Ed) Maryland, Lippincott Williams and wilkins.

Scrutton.D, Gilbertson.M (1975) Physiotherapy in Pediatric Practice. London, Butter worths group.

O Brien.C, Hayes.S (1995). Normal and Impaired motor development, London, Chapman and Hall.

Holle.B (1976) Motor Development in children Normal and Retarded, Oxford, Blackwell scientific Publications.

Werner.D (1987) Disabled village children - A guide for community health workers, Rehabilitation workers and families, USA, The Hesperian foundation.

Bailey.B.D, Wolery M, (1989) Assessing Infants and preschoolers with handicaps, USA, Mancmillan Publishing Company.

Persha. AJ, Sivakumar.T.C., Narayan.J, Madhavilatha.K, (2003) RAPID - Reaching and Programming for Identification of Disabilities - A Package on Prevention and Early detection of childhood disabilities for grass root level workers, Secunderabad, NIMH.

Persha A.J, Rao.S. (2003) Early Intervention to IUGR children at risk for developmental delays, Secunderabad, NIMH.

Snow.W.C, (1989) Infant Development, USA, Prentice Hall International Ltd.

Illingworth S.R, (1991) The normal child some problems of the early years and their treatment (Xed) London, Churchill livingstone.

Illingworth S.R, (1984) The development of Infant and young child (VIII Ed), London, Churchill livingstone.

Martin N.J, Jens G.K, Attermeier M.S, (1986) The Carolina curriculum for Handicapped Infants and Infants at Risk Battimorem, Paul H, Brookers Publishing Co.

Jaeger.L, (1987) Home Program Instruction Sheets for Infants and Young children, USA Arizona, Therapy Skill Builders.

Kohli.T (1987) Portage Basic training Course for Early Stimulation of preschool children in India, New Delhi, United Nations Children's fund.

Batshaw.L.W, Perret.M.Y, (1986) children with Handicaps - A Medical Primer (II Ed) Baltimore, Paul.H, Brookes Publishing Co.

Brown L.S, Donovan.M.C (--) Developmental Programming for Infants and Young Children (II Ed) (Vol 5) USA, The university of Michigan Press.

Zelle S.R, coyner B.A, (1983) Developmentally Disabled Infants and Toddlers, Assessment and Intervention, Philadelphia, F.A. Dawis Company.

Banerjee.A, Hamblin.T, (1995) Physical Management for the Cerebral Palsied child. Calcutta, India, Indian Institute of Cerebral Palsy.

Burns.R.Y, Macdonald.J (1998). Physiotherapy and the growing child, London, W.B. Saunders Company Ltd.

Gallahue.D.L, Ozmun.J.C (1998) Understanding Motor Development - Infants, Children, Adolescents, Adults (II Ed) Singapore, MeGraw - Hill Companies.

Keefe.J (1999) Assessment of low vision in developing countries book 2 - Assessment of functional vision, Geneva, WHO.

Krajicek.M.J, Tomlinso, A.I.T (1983) Detection of Developmental Problems in children -Birth to Adolescence (II Ed) Baltimors, University Park Press.

Calancy.H, Clark.J.M (1990) Occupational therapy with children, Melbourne, Churchil livingstone.

Thopson.J.R, O'Quinn.A (1979) Developmental Disabilities - Etiologies, Manifestations, Diagnosis and Treatment, New York, Oxford University Press.

Handbook of care and training for developmental disabilities (1991). No:4 No:3, Japan League for the mentally retarded.

Shafer.S.D, Moerch.S.M, (1989) Developmental Programming for Infants and young children (III Ed) (Vol 3) USA, University of Michingan Press.

Snow. W.C, (1989) Infant Development, New Jersey, Prentice Hall.

Illingworth.S.R (1991). The Normal Child - Some problems of the early years and their treatment (X Ed) Edinburgh, Churchill Livingstone.

Illingworth.S.R (1983). The development of the Infant and young child - Normal and Abnormal (VIII Ed) Edin burgh, churchill Living stone.

Rosen blith.J.F, Sims-knight J.E, (1985) In the beginning - Development in the first two years of life, New Delhi, Sage Publications.

Gentile.M, (1997) Functional Visual Behavior - A Therapists Guide to Evaluation and treatment Options, USA, AOTA.

Warre.H.D, (1994). Blindness and children - An Individual differences approach New York, Cambridge University press.

Persha. A.J, Nawvi.K.R, (2004) Visual stimulation Activities for Infants and Toddlers - A Guide to parents and Caregivers, Secunderabad, NIMH.

Bee,H, (1999). The growing child! An Applied Approach (IV Ed) New York, Longman.

Cole,M, & Cole.S.P, (2001). The Development of Children (IV Ed). New York! Worth Publishers.

Berk, L.B.(1993). Infants, Children, and Adolescents. Boston: Allyn and Bacon.

Osofsky J.B. (1979). Handbook of infant development. New York: john Wiley & Sons.

Seifert, K. Hoffnug.R.J. (2000). Child and Adolescent Development (V Edition). Boston: Monghton Mufflin Company.

Snow C.W. (1998) Infant Development. New Jersey: Englewood Cliffs.

Mussen H.P. et.al (199--). Child Development & Personality (VII Ed) New York: Marper & Row.

Faber R. & Martin C.L (2003). Exploring Child development. Boston: Allyn and Bacon.

Bee M. & Boyd D.(2002) Lifespan development (III Ed). Boston: Allyn and Bacon.

Hurlock E.B. (1975) Developmental Psychology (IV Ed) New Delhi. Tata McGraw hill Publishing Company Ltd.

Jones F.R. & Margun R.F. (1985). The Psychology of Human Development (II Ed). New York: Marper & Row, Publishers.

Chaube S.P (1987). Developmental Psychology Agra: Lakshmi Narain Agarwal Educational Publishers.

Lefrancois C.R (1990). The Lifespa (III Ed). California: Wadsworth Publishing Company.

Lugo J.O. & Mershey G.L, (1979), Human Development: A Psychological, Biological, and sociological Approach to the Life Span (II Ed). New York: Macmillan Publishing Co., Inc.

Hughes F.P & Lloyd D.N (1985). Human Development Access the Life Span. New York: West Publishing Company.